

ఆంధ్ర
త్రవారపత్రిక
మగువల మనసులు
7-6-61



కాశీవిశ్వేశ్వరుని ఆలయం

ఫొటో : శ్రీ శ్రీపాద వెంకన్న (ఖరగ్‌పూర్)


నేడే చూడండి
శ్రీకృష్ణబాలాజీ ఫిలింస్ వారి
మదనమంజరి
తెలుగు
మాటలు,పాటలు... శ్రీశ్రీ* సంగీతం.. పామర్తి* నిర్వహణ.. డి.వి.రత్నం
దర్శకత్వం: జోసుభాయి త్రివేది * నిర్మాతలు: మంచాల గెరటరాజు & తోట సుబ్బారావు
ఈస్టిండియా రిలీజ్

ఉత్తరాలు

జేబులూ - గుండీలూ

శ్రీ కొవ్విడి లక్ష్మన్నగారు వ్రాసిన జేబులూ – గుండీలూ అన్న వ్యాసం చాల బాగున్నది. ఆ వ్యాసాన్ని చదువుకుంటూ కడుపుబ్బ నవ్వినాము. రచయితకు నా అభినందనలు.

కె. వెంకటరత్నం (హుజురాబాద్)

* * *

కార్టూనులు

వరకట్ననిషేధం బిల్లు పై ఉమెన్‌గారు చిత్రించిన కార్టూను చాల బాగుంది. వరకట్న దురాచారమనే పెద్దపులి కోరలను ఊడబీకటానికి యీ బిల్లు ఉపకరిస్తుందన్నభావం రమణీయంగా ఉంది. కోరలు తీసిన పాము పగబట్టినప్పటికీ ఎలా నిస్సహాయంగా ఉంటుందో అలా కోరలు పీకిన పులి కూడా.

యం. వి. ఆర్. యస్. వి. ప్రసాదరావు, (కొవ్వూరు)

* * *

శ్రీ మిల్నర్ (రాయచోటి) వేసిన కార్టూను అంతగా నమ్మదగినదికాదు. అంత పెద్ద కొమ్మకు ఇంత చిన్న బాణము తగిలితే ఆ కొమ్మ విరిగిపోయిందంటే అందులో ఏదో మహాత్మ్యం ఉండాలి. లేకుంటే విరుగుతుందా ?

జి. పి. రాజా (పలమనేరు)

* * *

కవిత

"విరహిణి, విరజాజి" గేయం చదువ ముచ్చట గొల్పి "కవితాకింకిణి" గేయాలను మరపించింది. రచయిత శ్రీ రంగారావుగారికి అభినందలను అందజేస్తున్నాను.

ఎ. విజయశంకర్ (పాలకొండ)

* * *

"విద్యార్థి మూక్తులు" అను గేయం చాలా బాగున్నది. రచయిత్రి శ్రీమతి కమలాదేవిగారికి నా హృదయపూర్వకాభివందనములు.

భోగిరెడ్డి వీరవెంకట ప్రసాదరావు (దిర్సుమర్రు)

* * *

కథలు

తటవర్తిగారి "రామం—శశి" కథలు "బాపూ బొమ్మ" "కలహాంతరిత", "ఆడపడుచు కట్నం" చాల బాగున్నాయి. మొదటి కథలో వారి ప్రణయాన్నిగురించి, రెండవ దానిలో వారి ప్రణయ కలహాన్నిగురించి కడపటి దానిలో శశి గర్వభంగం గురించి వ్రాశారు. మరి వచ్చే కథలో దేనిని గురించి వ్రాస్తారో? బహుశ 'రామ గర్వభంగం' గురించో లేక 'రామలీలలు' గురించో వ్రాస్తారనుకుంటాను. రచయితకు నా అభినందనలు.

జి. రాజేంద్రప్రసాద్ (కడలూర్)

* * *

"ఆడపడుచు కట్నం"లో వారున్న యింట్లో కాపురమునకు వచ్చిన అరుణను ఒక్క రోజులోనే నమ్మి తన నగలను పెట్టుకొనుటకు యిచ్చిన

ఉత్తరాలు

శశికళవంటివారు యీ అణు యుగంలో ఒక్కరు గూడా ఉండరని నమ్ముతున్నాను.

బమ్మలమడక వెంకట సుబ్బారావు (ఆకులమన్నాడు)

* * *

"ఆడపడుచు కట్నం" అనే కథానిక చాలా రమ్యముగా ఉన్నది. ఈ కథానిక మొదటి నుండియు చివరవరకు నవ్వింతో ఉత్సాహపరచినది. రచయిత తటపర్తి గారికి నా హృదయ పూర్వక అభినందనలు.

ద్రోణంరాజు జగన్నాథరావు (తాడేపల్లిగూడెం)

* * *

మేనరికం కథ అత్యంతాకర్షణీయంగా ఉంది. మేనరికం చేసుకోవడం ఎవ్వరికి ఇష్టంలేదని నిరూపించి వ్రాసిన రచయిత రంగధామ్‌గారికి నా ధన్యవాదాలు.

చందు జయలక్ష్మీదేవి (మచిలీపట్నం.)

* * *

మధురాంతకం రాజారాంగారు రచించిన "ప్రియ బాంధవి" చాలా బాగున్నది. ఇందులో సత్యమూర్తి అమాయకత్వం, పిరికితనం చాలా బాగా వర్ణించారు. కథ మొదలు పెట్టినది అంతమయ్యే వరకు ఒకటే నవ్వెన్ను. రాజారాంగారికి నా అభినందనలు

బి. వి. రాజారావు (నెల్లూరు.

* * *

"క్రికెట్లు – క్రీగంటిచూపులు" కథ చాలా బాగుగా నున్నది. రైలు బండిలో సంభాషణ చదువుటకు ఉత్సాహముగా ఉన్నది. రచయితకు నా అభినందనలు.

టి. చంద్రమూర్తి (విజయవాడ.)

* * *

విడాకులు

"విడాకులు : మన సమాజం" అను వ్యాసములో శ్రీ శాస్త్రిగారు పరాశరస్మృతిలోని "నష్టే మృతే ప్రవ్రజితే ....విధీయతే" శ్లోకం ప్రకారం వివాహ విచ్ఛేద సమస్య ప్రత్యక్షంగా చర్చించక పోయినా పరోక్షంగా అంగీకరిస్తున్నట్లు వ్రాసినారు. కాని ఈ శ్లోకం (4—30) అర్థం "స్మృతికాలపు స్త్రీలు" అను గ్రంథములో (పుట 64—67) లో వివరింప బడినది. ఈ అర్థమును పరికించినవారికి వితంతు వివాహం ఎంతమాత్రమూ సమ్మతము గాదని స్పష్ట మగుచున్నది.

"నతు నామాపి గృహ్ణీయాత్పత్యౌ ప్రేతే పరస్యతు. (5—157).

దీని అర్థము :

భర్త మరణించిన పిమ్మట మరియొకని పేరైనను ఎత్తగూడదని మనువు చెప్పుచున్నాడు.

వివాహము నిశ్చయమైన వారికి మాత్రమే పై శ్లోకము వర్తించును.

పొలపర్తి నరసింహమూర్తి (మోరంపూడి)

★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

★

సంపుటము 55
సంచిక 39

7-6-61
బుధవారం

ప్లవసం॥ అధిక జ్యేష్ఠ బ॥ నవమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

అభినేత్రి గిరిజ


కథలు:

వ్యాసాలు:

శీర్షికలు:

సీరియల్ కథలు:

బాలసాహితి:



అమ్మా! బూచట్టే
జాతి సమైక్యత
హైదరాబాదు పాలిటెక్నిక్‌లో బాలికలకు ఉచిత విద్య-వార్త
జష్! ఇంతేనా చీరలూ, నగలూ కూడా ఇవ్వాల్సింది
కాంగ్రెసు చిరాకులు
1) ఢిల్లీ ఉపఎన్నికఫలితం
2) యు.పి.లో ఉపఎన్నికఫలితం
3) ఉపఎన్నికలలో జనసంఘం విజయాలు
4) మతతత్వం బెడద
మెదడుకు మేత
OOMMEN

శ్రీకృష్ణ

ప్రణాళికా సంఘం ప్రచారశాఖ అంకెల గారడీ: చక్కెర పరిశ్రమ దేశభక్తికి మంత్రి తబ్బిబ్బు

కాంగ్రెసుపార్టీ రాబోయే ఎన్నికలకు సన్నాహాలు చేసుకుంటోంది. 1946 నుంచీ ఈ పార్టీయే అధికారంలో ఉంటున్నది. ఇంకో అయిదేళ్లపాటు కూడా అధికారంలో ఉండటం ఖాయం. దీనికొక కారణముంది. ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పర్చగల ప్రతిపక్ష మేది ప్రస్తుతం లేదు. చైనా అనుసరించిన విధానం, మన దేశంలో ఉవ్వెత్తుగా అభివృద్ధిపొందుతున్న కమ్యూనిజాన్ని నిరోధించటమే కాక ఎదురుదెబ్బ కూడా కొట్టింది. ఇక దేశంలోని కమ్యూనిస్టులు, ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే ప్రయత్నానికి బదులు, కాంగ్రెసుతో చేతులు కలపటంద్వారా ప్రజాస్వామిక శక్తుల సమీకరణానికి ప్రయత్నిస్తున్నారని ఇటీవల వచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో నాయకు లొక్కరిద్దరే ఉండి అనుయాయులు ఎక్కువమంది అయ్యారు. స్వతంత్రపార్టీలో ఉన్నవారంతా నాయకులే గాని అనుయాయీలు లేరు.

కాంగ్రెసు యథాప్రకారముగానే వ్యూహ రచన ప్రారంభించింది. ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను గత సంవత్సరం శీతాకాలంలో ప్రకటించారు. దీన్నే అధికారభాషలో తృతీయ పంచవర్ష ప్రణాళిక అన్నారు. ప్రణాళికా సంఘం, తాలూకు ప్రచారశాఖ పండితులు మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో లభించబోయే ఉద్యోగాలు ప్రపంచం తలక్రిందయ్యే అంకెల్లో పాఠకేయులకు చూపిస్తున్నారు. ఈ అంకె ప్రస్తుతం ఒక కోటి నలభై లక్షల్లో ఉంది. ఈ అంకె ప్రజల అవసరాలకు ఒక కోటి తక్కువగా ఉంది. తృతీయ ప్రణాళికాకాలంలో అదనంగా డెబ్భై లక్షల మందికి పనులు చూపవలసి ఉంటుందని, ఇటీవల తయారైన జనాభాలెక్కలవల్ల తెలుస్తోంది. రెండవ పంచవర్ష ప్రణాళిక సుమారు 70 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించలేక పోయింది. అంటే 1966 నాటికి నిరుద్యోగుల సంఖ్య 2 కోట్ల 40 లక్ష లవుతుంది. ఇంకో రూపంలో సుమారు 1 కోటి మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందన్నమాట. సాగరంలాంటి నిరుద్యోగుల సంఖ్యలో ఒక కోటిఏపాటి ? ఈ ప్రణాళిక మన ప్రధాని ప్రజలతో "మీరు నాకు ఓటిస్తే, 1 కోటి 40 లక్షల ఉద్యోగాలు చూపిస్తాను" అవి చెప్పుకోటానికిమాత్రంఉపయోగిస్తుంది.

ఇది ఇలా ఉండగా కార్మిక—ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రభుత్వోద్యోగుల సమ్మెలు నిషేధించే శాసనప్రవేశాన్ని నిరోధించటంలో ఘన విజయం సాధించారు. అంతర్జాతీయ సంబంధాల అభివృద్ధికి శ్రీ నెహ్రూ 'పంచశీల' సృష్టికర్తయితే, శ్రీ నందా యజమాని పనివారి మధ్య సత్సంబంధాల పెంపుకు పనివారి సామర్థ్యం, క్రమశిక్షణా విధానం లాంటి సూక్తులు వల్లించి శ్రీ నెహ్రూతో సమాన మయ్యారు. ఉద్యోగుల ఈ శక్తి సామర్థ్యాలు ఏపాటిగా అభివృద్ధి చెందాయో ఒక్కసారి కేంద్ర సచివాలయం గదులు గోడలుఇంకా కావాలంటే అద్దాల అవస్థ చూస్తే ప్రతివాడికి అర్థమవుతుంది. ఈ ఒక్కటి చాలునిదర్శనానికి.



అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ లిండన్ బి. జాన్సన్ ఇటీవల మనదేశం వచ్చినప్పుడు ఆగ్రా విమానాశ్రయంలో తమకు స్వాగతం చెప్పడానికి వచ్చిన బాలికను ముద్దాడుతున్న దృశ్యం.

ప్రస్తుతం రష్యాలో విలాసయాత్ర చేస్తున్న మన ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కాంగ్రెస్ పార్టీకి అమోఘమైన సేవ చేశారు. అందులో మొదటి పని : ప్రభుత్వ వాణిజ్యసంస్థ ఆహార ధాన్యాల వ్యాపారాన్ని అంతమొందించటం. ఇప్పుడందరూ మరచిపోయిన నాగపూర్ సమావేశం తీర్మానాల్లో అతి ముఖ్యమైన విషయాలలో ఇది ఒకటి. నాగపూర్ తీర్మానాన్ని నమ్మనివారంతా కాంగ్రెస్‌నుంచి వైదొలగవలసిందిగా శ్రీ నెహ్రూ బాహాటంగానే ప్రకటించారు. శ్రీ పాటిల్‌కు నాగపూర్ తీర్మానం పట్ల విశ్వాసం ఉందనే అనుకోవాలి. అయితే ఒక సిద్ధాంతంలో నమ్మకం ఉండడం అంటే ఆ నమ్మకం దాని అమలులో కూడా ఉండాలని ఎక్కడా లేదుగా.

ఇంకా ఆయన చేసిన రెండవ పనేమిటంటే కాంగ్రెసుకు విరాళాలిచ్చేవారి ధనాలను పెంపొం

(59-వ పేజీ చూడుడు

మల్లెలు * మిథునరాశి

శ్రీ వై.వి.రామారావు





ఆ మల్లియముఖం క్షణం వివర్ణమై, ఉత్తరక్షణంలో రాగరంజిత మైంది. అంత చలాకీ చకోరి కన్నులూ సిగ్గుతో వాలిపోయాయి. వీడిన పొట్లంలోనుండి మల్లెలు పక్కున నవ్వాయి.

ప్రమాద ప్రారంభం:—

స్టేషను [illegible] పెట్టేసరికి జనతా కదిలిపోతోంది ఐదు రూపాయల నోటు కౌంటరులో పడవేసి 'సామర్లకోట' అని అరిచేను. 'మిష్టర్ నెమ్మది !' కింకరునిలా గర్జించేడు రసూ కూడా చూసుకోకుండా జగ్గూచారి ఆదిగణం 'తన వెంటన్ సిరి లచ్చి వెంట' నన్నట్లు పరుగున వచ్చి ప్లాట్‌ఫారంలోనే 'టాటా' చెప్పగా కాలేజి హండ్రడ్ మీటర్స్ డాష్‌ను తలదన్ని రైలు ప్లాట్‌ఫారం దాటబోయే సమయానికి కంపార్ట్‌మెంటులో పడ్డాను. 'డాష్' అదిరిపోయింది. జరిగిపోయిందొక ఘోర ప్రమాదం. నాగసాకిలో ఆటంబాంబు ఉంటుంది నాకు వాతావరణం అర్థం చేసుకునే స్థితి వచ్చేసరికి. అప్పటికే కంపార్ట్‌మెంట్‌వాసుల ఆశీర్వచనాలు చండదిగ్వేదండతుండనిభాఖండాలుగా కురిసిపోతున్నాయి ....

"ఊళ్ళో రాచకార్యాలు పక్కబెట్టడానికి పైమెక్కడిదండీ కుర్రవాళ్లకు రైలు పైముకు కూడా చేరుకోవడం కష్టమైపోతోంది' వచించా

'కాలేజికి వెళ్లడంలో ఇందులో సగం చలాకీ చూపించినా ఈపాటికి ఇన్నిసార్లు క్లైక్కి దిగే ఖర్మ తప్పేఉండేది' కుమారుని సాధకబాధకాలను సంస్మరించుకుంటూ వల్లించే చౌక మోతుబరి.

'వాళ్ల హీరోయిజమ్ అంతా చూపించడానికి క్లాసులు, సినిమాహాల్సు, స్ట్రైక్స్, అనుకుంటూ రండీ ఈ స్టూడెంట్స్' కాలేజాశ్రమంనుండి (తరించలేక) సన్యసించిన నూతన క్లర్కేశ్వరుడు ప్రవచించేడు.

'ఈ కాలపు కుర్రకారే అంత. ఆడపురుగు కనబడితే చాలు, చచ్చీ చెడైనా దాని చెమట తగుల్చుకుంటారు'. రోషకషాయిత నేత్రాలతో వొక్కి వక్కాణించింది విస్తరంటల బస్సుమీద కూర్చుని వింజామరం ధరించిన పూర్వసువాసిని.

'శాంతం పాపం .... హతోస్మి' చెవులు మూసుకున్నాను. ఐనా దీవనలు గగారిన్ అంతరిక్షంలో నుండి పలికిన పలుకుల్లాగ గుర్‌గుర్ మంటున్నాయి.

అసలు సంగతి : స్ట్రైకోత్సాహినై లంఘించిన సమయాన పోలీ, తూలీ, తొట్రువడి ఒక తోయజాక్షిపై తటిల్లున పడ్డాను. చేతనున్న సూట్ కేస్ చక్రాయుధాన్ని పోలి ఒక ప్రయాణికునికి ప్రఘాతం ప్రసాదించింది. రెండవచేత నున్న మల్లెపూల పొట్లం ఆ పీడనానికి తట్టుకోలేక విడి 'అమ్మడి' మీద పుష్పవర్షం కురిపించింది........

—కిమన్నాస్తి—చచ్చినట్లు వింటున్నాను. తప్పంతా నాదే

'క్షమించండి తొందరలో పడిపోయేను' ఇవి ఆ పాపు గంటలో నేను ఆడిన మాటలు.

వచ్చింది. తెలివి వచ్చింది. గిల్లి చూసుకున్నాను. నిస్పందేహంగా ఇంద్రియజ్ఞానం పూర్తిగా వచ్చింది.

'అవును గాని ఏమయ్యా బొత్తిగా ఒళ్లూ గిళ్లూ తెలియకుండా, కన్నూ మిన్నూ కానకుండా ఉంటేంత ఏమొచ్చింది నీకు. అమాంతంగా అమ్మడిని అలా రిమ్మతిరిగిపోయేలాగు ఢీ కొట్టేవు కదా! ఏం పెద్దమనిషితరహా చెప్పు. ఇంత చేటు బుద్ధులు ఎందు కబ్బాయి నీకు ? నీకు అక్కాచెల్లెళ్ళు లేరూ ?' వితండరూపాన్ని దాల్చు తోంది వితంతువు ధోరణి.

భరించలేక పోయేను. సహనం నశించింది. ప్రతిఘటించాలనుకున్నాను.

యుద్ధకాండ:-

కాలరు సర్దుకుని చొక్కా చేతులను పైకి మడిచి స్వయంగా వీపు చరుచుకుని కదన రంగాని కి దిగేను.

'అందరూ ఉన్నారు గాని పెళ్లాం ఒక్కర్తి మాత్రం లోపించిందండి' వ్రధమాస్త్రాన్ని ప్రయోగించేను. 'హోరా!' ముక్కుమీద వేలు వేసేసుకుంది ముసలమ్మగారు. మళ్లీ సంకల్ప అసంకల్ప ప్రతీకారచర్యల నన్నిటిని కూడ గట్టుకుని విజృంభించింది.

'అవునవును. ఇంత తెలివిమీరిపోబట్టే కరువు మండిపోతోంది. డబ్బిచ్చినా కూర్చోడానికి చోటు జాగా దొరకకుండా పోయింది. అదంతా కుర్రవాళ్ల అతి తెలివితేటల ఫలితమే నన్నట్లు.

మల్లెలు - మిధునరాశి

'ఏమిటయ్యా చేసిన తప్పు ఒప్పుకోక తిరిగి సమాధానం చెబుతున్నావు ?' కౌటిల్యుడుగారు కలుగజేసుకున్నారు.

బొత్తిగా నన్ను అంత కుర్రవెధవకింద జమ కట్టడంతో ఒళ్లు మండిపోయింది. వీళ్లందరికి నేను కాలేజి లెక్చరరు నని తెలియచెప్పడమెలాగు ? అసలు చెప్తే మాత్రం నమ్ముతారా ? అసలు చెప్పవలసినంత అగత్య మేముంది ? స్వాభిమానం పొడుచుకు వచ్చింది.

'జవాబు చెప్పు' కౌటిల్యుని కళ్లు గద్దిస్తున్నాయి. అస్త్రాన్ని సంధించేను.

'ఒప్పుకోకపోతే శేషసైనపని చేశావని మీసాలు దువ్వుతున్నా నటండీ. నేను జవాబు చెప్పకపోతే ఆవిడ సంభాషణకి ఫుల్‌స్టాప్ ఉంటుందా ?'

'ఏందయ్యోయ్. ఒచ్చినయిగందా అని బొట్లేరు ముక్క లొగ్గేత్తున్నావ్. ఫుల్‌ఆట టాపు అట' మాటలు తిన్నగా రానియ్. నేకపోతే టాపు లెగిసి పోగల్దు'. మోతుబరి గదాయుధప్రయోగ సంసిద్ధుడైనాడు.

'ఫుల్లుటాపు అంటే ఈయనను అర్థం అడగండి. అదేం బూతుమాట కాదు' కౌటిల్యుని చూపుతూ అన్నాను. మోతుబరి ముఖం ప్రశ్నార్థకంలాగు తయారైంది.

'మిస్టర్ ఏది ఎలాగున్నా మీరు ఏజికి రెస్‌పెక్ట్ ఇవ్వాలి' క్లర్కేశ్వరుడు పాశుపతాన్ని ప్రయోగించినట్లు నలుగురివేపూ సాతిశయంగా చూసేడు. శేషుగ్గా ఉందన్నట్లు కౌటిల్యులవారు తల ఊపేరు.

'అవునండీ కనీసం పెద్దలనైనా గౌరవించక పోతే మన చదువు లెందుకు చెప్పండి' వినయ వినమితగాత్రుడై పలికేడు సదరు క్లర్కు పుంగవుడు.

'లక్షలకు విలువైన మాట చెప్పేవు నాయనా. ఎంత కాకపోయినా పెద్దరికాన్నయినా నిలబెట్టవద్దూ. మా అబ్బాయి ఉన్నాడు తాలూకాఫీసులో హెడ్డుగుమాస్తా — వా డిదే గోల 'అమ్మా మొన్న మొన్న చేరిన గుంటవెధవ గుమాస్తాలు కూడా నన్ను లెక్కచెయ్యరే' అని. వెధవలకేం రోగం చెప్పు పూ." సు. ని ప్రశ్నించింది.

క్లర్కేశ్వరుడు సిరుకారిపోయేడు. తన సగోత్రీకుల్ని ఆవిడ చెండాడుతుండగా వినలేక లేవటరికి దారి తీసేడు.

"చూడండి ఇటువంటివాళ్లే బోడిగుళ్లకీ, బొటనవేళ్లకీ ముడులు వేసి రాజ్యాలను ముంచేస్తారు, తన శాస్త్ర ప్రాముఖ్యత ఎక్కడ తగ్గిపోతుందో అన్నట్లు 'రాజ్యాలను' మాటల్లో దొర్లించేసేరు కౌటిల్యులవారు.

'నిజం బాబూ మన చిన్నతనాల్లో ఈ కరువు లెరుగుదుమా, కాటకా లెరుగుదుమా, ఈ వినాశపు చదువు లెరుగుదుమా. ఈ గవర్న మెంటువా డొచ్చాడు. పెద్దా, పిన్నా అంతరం లేకుండా పీకలు ముడిపెట్టుకు ఛస్తున్నారు.' బావుందన్నట్టు కౌటిల్యులవారి ఏరియల్ (పిలక) కంపించింది.

'ఇదంతా ముసలి వాయకులవల్ల వచ్చినదేనండి. ఆ ముసలివాళ్లే తప్పుకుంటే అంతా చక్కగా ఉంటుంది' చిన్న తూటా పేలిగించేను.

కౌటిల్యులవారు క్రోధానలంతో మ్రగ్గిపోయేరు. వణకిపోతూ 'గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందట' అన్నారు.

'బాలురతో భాషించకు అని ఊరికేనే చెప్పేరుటండి' కర్ణోపరిశ్వేతకవచాన్ని సవరించుకుని వింజామరాన్ని తీసుకుని అస్త్రసన్యాసం చేసినట్లు పక్కకు తిరిగిపోయింది పూ. సు. ని.

'సింహాచలం వచ్చేసింది గాని, లేకుంటే ఆ బొట్లేరు ముక్కల సంగతేటో తేల్చేద్దును' పొన్నుకర్ర నాడిస్తూ మీసాలు దువ్వుకుంటూ లేచేడు మోతుబరి. బలం తగ్గిపోయినట్లు గ్రహించి కౌటిల్యులవారు కూడా తప్పుకున్నారు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పూర్వగాధ:-

విశాఖపట్నపు వీధివీధినీ పలకరించి ఆ వీధిలో ఉన్న ప్రతి అశనవాటిక (భోజన హోటలన్నవారి నాలుక వెయ్యి జన్మలకూ విశాఖపట్నమందే పుట్టుగాక) నూ దర్శించి ఆయురారోగ్య ఐశ్వర్యాలను కోల్పోయి అన్నమో అని అలమటించి పరీక్షానంతరం నిజగృహం చేరుకున్న రోజులవి. అప్పుడూ ఇదే జనతా ఇదే జనం ఇదే తగువులాట. ఐతేనేం. అప్పుడు వోపిక అన్నది ఏడు స్పేగా ఈ అస్థిపంజరంలో. 'ప్రాణంబుల్ 'రావుల్ దప్పె' నన్నట్లు పెట్టెలో ఒకమూల పడి ఏదోవిధంగా శాల్తీని ఇంటికి చేరవేసేను. ప్రయాణం జరుగుతున్నంతసేపూ వచ్చిన నాటి ఊహలకూ నేటి ఊహలకు కొలంబస్ ఇండియాకు బయలుదేరినా మార్గమంత దూరముంది.

'ఇల్లు చేరగానే బామ్మ చేతి కొత్త ఆవకాయ కడుపారా తినెయ్యాలి. వచ్చిపులును పరమాన్నంలా జుర్రివేయాలి. బీరకాయ పచ్చడి చ్‌చ్ .... ' ఇవి, నాటి ఈ అన్నగతప్రాణి కోర్కెలు. అప్పుడప్పుడు వాటికకు వెళ్లాలన్న దీక్షతో బయలుదేరి ఆ డబ్బులే వెచ్చించి పిచ్చి ఆనుపత్రికి వెళ్లి వచ్చేసిన రోజు లున్నాయి. పది గంటల నుండి పన్నెండు గంటల వరకు వచ్చేపోయే అన్నాతురుల విషాదగాధలు వింటే విశాఖపట్నంలో వీధి వీధికీ పిచ్చాసుపత్రు లున్నాయని మీరు అంగీకరించి తీరతారు.

బండి దిగగానే 'అయ్యో నాయనా నీ చదువు చట్టుబండలు కానూ. వెధవ చదువుకోసం ప్రాణాలు తీసేసుకుంటార్రా ? శల్యమైపోయేవు గదరా. నీకు తిండిపెట్టనివాడి జిహ్వా పడిపోనూ' దండకం చదివింది బామ్మ. సగం చచ్చిన నా ఆత్మకు శాంతి లభించింది. అది మొదలు నా యావత్తు శరీరాన్నీ బామ్మ పరం చేసేను. మామిడికాయకు కండ పట్టినట్లు దీటు తేరింది అస్మదీయ విగ్రహం.

అంతలోనే ఆనర్సు పట్టభద్రడ నయ్యేనని విశ్వవిద్యాలయంవారు తెలిపేరు. విద్యకొరకు కోటి కూటి బాధలు పడిన మనసుకు శాంతి లభించింది.

'పీడ వదిలిందిలే ఆ విశాఖపట్నంతో' అక్కసు తీర్చుకుంది బామ్మ.

ఉద్యోగాన్వేషణ ప్రారంభమైంది. దినపత్రి

కను గాలించి పడవేసేను పది దరఖాస్తులను. పిలుపులు వస్తున్నాయి ఇంటర్వ్యూలకు. ఇంతలో చుట్టుపట్ల గ్రహసీమలో 'అడ్వర్టయిజ్' చేసేసింది బామ్మ—'మా మనవ డొకడు పెళ్లికి తయార్' అని. దరఖాస్తులను తన చిరునామాకు పంపుకొమ్మంది. అంతా జరిగిన తరువాత నాన్నగారితో చెప్పింది. 'ఈ సంవత్సరంలో వీడికి మూడు ముళ్ళూ పడవలసిందే' నని.

'భగవదేచ్ఛ' అన్నారు నాన్నగారు.

'ఒరే మన ప్రయత్నం లేనిదే భగవదేచ్ఛ ఏమిట్రా ? నీ కేమీ తెలియదు.' దబాయించింది బామ్మ.

'సరేలేవే' అన్నారు నాన్నగారు.

'సరే కాదు, ఏమీ కాదు .... నేనా ఉంటానో, ఊడతానో తెలీదు. ఆ మూడుముళ్ళూ పడిపోతే ముచ్చటగా మునిమనవణ్ణి ఎత్తుతాను. పరం కూడా దక్కుతుంది' అన్నీ ఆటోమాటిక్‌గా జరిగిపోతా యన్నంత ధీమాతో చెప్పింది బామ్మ.

'బామ్మోయ్ !' కెవ్వుమన్నాను.

'ఏమిట్రా కాకిగోలా, నువ్వూను' చంటి వెధవలా జమకట్టి కసిరింది బామ్మ.

'నన్నిలా బ్రతకనియ్' ప్రొటెస్టు వంటిది పెట్టేను.

'ఏం—రా శ్లేత్తమన్నానా, గుశ్లేత్తమన్నానా' ఉరిమింది బామ్మ.

'అవి ఎత్తమన్నా ఎత్తేస్తాను గాని, పెళ్లి మాత్రం చేసుకోను' ప్రతిఘటించేను.

'ఏడిసేవులే కుర్రనాగమ్మా ! ఆ దెబ్బతో నన్ను 'నాక్ అవుట్' చేసింది బామ్మ.

ఆపత్సమయంలో వచ్చిపడింది విజయనగరం కాలేజివారి పిలుపు. రెక్కలు కట్టుకు వాలేను విజయనగరంలో. బామ్మ నాకు రక్షకురాలిగా వచ్చేసింది. వస్తూనే కళ్లజో డొకటి కొనిపించింది. (మొదటి జీతం !) నాచేత.

'అయినవాళ్లందరూ కథాకార్యం కోసం రాయరుట్రా. సులోచనాల్లేకపోతే ఎలాగు' అని సమర్థించుకుంది.

నెమ్మదిగా ప్రారంభించింది 'ఫలాని వాళ్ళ చూడడానికి రమ్మన్నారు బయలుదేరి వెళ్ళ' అనే తతంగం. సెలవు దొరకదంటూ తోసుకు వచ్చేను. దసరా శలవల్లో లాభం లేదన్నాను. సంక్రాంతికి ఇప్పుడేమి టన్నాను. మార్చి వచ్చేసరికి దండయాత్ర ప్రారంభించింది. 'నే వెన్నాళ్ళ చేస్తాను, అంటూ. అటు అమ్మ కూడా నాన్నగారిచేత వ్రాయించడం ప్రారంభించింది.

'లక్షణమైన సంబంధం. దగ్గరవాళ్ళు. నువ్వు వెళ్లి రావలసిందేరా' అంది ఒక రోజున ఫలానా పెద్దాపురం వారి సంబంధం గురించి చెప్తూ.

'సరేలే బామ్మా' అన్నాను. 'మా బాబే' అర్థ శేరు పిండి కలిపి అప్పాలు చేసి పెట్టేసింది.

'ఒరేయ్! సామర్లకోట తిన్నగా వెళ్లిపో. మామయ్య అన్నీ చూస్తాడులే' సలహా యిచ్చింది. తత్ఫలితం ఈ ప్రయాణం.

* * *

(56 వ పేజీ చూడండి)

చెమటకాయులా?

అలస్యము చేయకండి...

జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సోప్ మరియు పౌడరు

నేడే కొనండి!

పేరుగాంచిన యీ ద్వివిధ చికిత్సతో ఎంతో త్వరితముగా, నిశ్చయముగా చెమటకాయల వలన కలుగు అసౌఖ్యమును పోగొట్టుకోగలరు!

మొదట, ఆరోగ్యరక్షకమైన జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు వాడండి. అది చల్లదనమును, ఉపశమనమును యిచ్చి నవోత్సాహమును కలిగిస్తుంది. అది చెమటకాయల వలన కలుగు అసౌఖ్యమునకు కారణమైన సూక్ష్మ రంధ్రములు మూసుకొనిపోవుటను పోగొట్టుతుంది.

తరువాత, సౌమ్యమైన, గుణముకలిగించే జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు వాడండి. అది తేలికైన సువాసనగలది మరియు మిమ్మల్ని మండే ఎండగల రోజునైనా రోజంతా తాజాగా మరియు హాయిగా ఉండేలా ఉంచుతుంది!

జాన్సన్ & జాన్సన్



JWT-JJ-2027

నూతన కామన్వెల్త్ రాజ్యం సియరాలియోన్

150 ఏళ్ళనుంచి బ్రిటిష్ వలసగా, రక్షిత రాజ్యంగాఉంటున్న సియరాలియోన్‌కు ఈఏడు ఏప్రిల్ 27 న స్వాతంత్ర్యం లభించింది. ఆరోజే అది కామన్వెల్త్‌లో సభ్యత్వంపొందింది.

సియరాలియోన్ ఆఫ్రికా పశ్చిమతీరంలో అట్లాంటిక్‌సముద్రాన్ని ఆనుకొని, గినీ, లైబీరియాదేశాలు సరిహద్దులుగా ఉన్నది. దీని వైశాల్యం 27,925 చదరపుమైళ్ళు. ఇందులో వలసభాగం 256 చదరపుమైళ్ళు మాత్రమే. తక్కిన భాగమంతా బ్రిటిష్ రక్షిత రాజ్యంగా ఉంటూ వచ్చింది. సియరాలియోన్ జనాభా 22,60,000. వీరిలో 130,000 మంది వలస ప్రాంతంలో నివసిస్తున్నారు. రాజధాని ఫ్రీటవున్. పోర్చుగీసు దేశస్థుడు పెడ్రోడాసింట్రా 1460 లో ఈ దేశాన్ని కనిపెట్టి సియరాలియోన్ అని పేరు పెట్టాడు. సియరాలియోన్ అంటే సింహం కొండలు అని అర్థం. ఈ దేశం నదీ తీరాలలో వజ్రాలు లభిస్తాయని 1930 లో బ్రిటిష్‌వారు కనుగొన్నారు. ప్రపంచం మొత్తంమీద దొరికే వజ్రాలలో నాలుగో వంతు ఇప్పు డిక్కడే లభిస్తున్నాయి.

18 వ శతాబ్దంలో లండన్‌లో చాలామంది ఆఫ్రికనులుండేవారు. వీరిలో అధికసంఖ్యాకులు సేవకులు. బానిసత్వంనుంచి తప్పించుకొని పారిపోయి వచ్చినవారు కొంతమంది ఉండేవారు. అమెరికా స్వాతంత్ర్యయుద్ధంలో బ్రిటిష్ సైన్యాలలో పనిచేసిన ఆఫ్రికా బానిసలకు యుద్ధానంతరం స్వాతంత్ర్యం వచ్చింది. ఈ మాజీసైనికులకు స్వాతంత్ర్యమైతే వచ్చిందికాని చేసేందుకు పనిలేక పోయింది. వారి అభ్యున్నతికోసం కృషి చేసినవాడు గ్రాన్‌విల్లీషార్ప్.

షార్ప్ కారణంగా బ్రిటన్‌నుంచి కొంతమంది మొదట సియరాలియోన్‌కు వెళ్ళడం జరిగింది. అమెరికా స్వాతంత్ర్యయుద్ధం ప్రారంభంలో అమెరికన్ల ఆశయాలపట్ల సానుభూతికల షార్ప్, బోర్డ్ ఆఫ్ ఆర్డినెన్స్‌లో తన ఉద్యోగానికి రాజీమా ఇచ్చి, బానిసల వాణిజ్యం నిలుపుదలకు చాలా సంవత్సరాలు కృషిచేశాడు.

జేమ్స్ సోమర్సెట్ అనే బానిస, యజమాని నుంచి తప్పించుకుని పారిపోగా, యజమాని మళ్ళీ అతనిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ యజమానిని ఇంగ్లాండ్ న్యాయస్థానాలకు ఎక్కించినవాడు షార్ప్. విచారణ చాలాకాలం జరిగింది. ఇంగ్లీషు న్యాయశాస్త్రాన్ని అనుసరించి బానిసల వాణిజ్యం సక్రమం కాదని 1772 లో ప్రధాన న్యాయమూర్తి తీర్పు చెప్పాడు. సోమర్సెట్ స్వతంత్ర పౌరుడయ్యాడు.

స్వాతంత్ర్యంపొందిన ఆఫ్రికన్లకు తోడ్పడేందుకు సహాయనిధిని సేకరించే ఉద్దేశంతో ఒక సంఘం ఏర్పడింది. కాని ఈ సంఘంవల్ల జరిగిన సహాయం షార్ప్‌కు సంతృప్తి కలిగించలేదు. ఈ బానిసలూ, వారి పూర్వీకులూ ఆఫ్రికానుంచి వచ్చినవారేకనుక, వీరికి ఆఫ్రికాలోనే స్వదేశం ఏర్పాటు చెయ్యాలని షార్ప్ అభిలాష. అందుచేత బ్రిటిష్ ప్రభుత్వం అనుమతితో వీరిని సియరాలియోన్‌కు పంపే ఏర్పాట్లు చేశాడు. 1787 లో 411 మంది ఒక సైనికనౌకలో సియరాలియోన్‌కు బయలుదేరి వెళ్ళారు. అక్కడ టెమ్నితెగ రాజు టామ్ వీరికి కొంత భూమిని మంజూరుచేశాడు. ఆ స్థలంలోనే ఇప్పటి ప్రభుత్వభవనం ఉన్నది. గ్రాన్‌విల్లీపట్టణమని దానికి పేరుపెట్టారు.

ఈ స్వతంత్రరాష్ట్రం చాలా చిక్కులను ఎదుర్కోవలసి వచ్చింది. వానాకాలం ప్రారంభంలో బ్రిటన్‌నుంచి ఆఫ్రికన్లు అక్కడకు వెళ్ళారు. జ్వరాలు ప్రబలి చాలామంది మరణించారు. భూమి వ్యవసాయానికి లాయకీగాలేదు. వాణిజ్యం చెయ్యడానికి పెట్టుబడిలేదు. టామ్ వారసుడు జిమ్మీతో 1789 లో తగాదావచ్చింది. జిమ్మీ వారి పట్టణాన్ని తగులబెట్టించి, గ్రామాలలోకి తరిమేశాడు.

వారందరికి మళ్ళీ స్థిరనివాసం ఏర్పరచడానికి షార్ప్ ప్రయత్నించాడు. ఈ పనికి భాగ్యవంతులైన మిత్రులను పురికొల్పాడు.

1791 లో సియరాలియోన్ కంపెనీ ఏర్పడింది. ఈ కంపెనీ డైరెక్టర్లందరూ బానిసత్వాన్ని వ్యతిరేకించినవారే; కాని ఆఫ్రికాలో పాశ్చాత్య నాగరికతను ప్రవేశపెట్టాలనీ, వాణిజ్యంచేసి డబ్బు సంపాదించాలనీ వీరు ఆశించారు. కంపెనీకి 2 లక్షల పౌనులు పెట్టుబడి సంతరించారు. అయితే అంత డబ్బును సియరాలియోన్‌కు వలసవెళ్ళినవారి చేతులలో వదలివేయడానికి కంపెనీ డైరెక్టర్లు ఇష్టపడలేదు. దానితో షార్ప్ పథకం మూలపడి, వాణిజ్య సంస్థ పెత్తనం వచ్చింది. షార్ప్‌కు చాలా అసంతృప్తి కలిగింది. కాని తనమిత్రులకు నచ్చచెప్పలేకపోయాడు. సియరాలియోన్ వ్యవహారాలలో షార్ప్ ప్రసక్తి లేకుండా పోయింది. అతని పేరు మరుగునపడింది. గ్రాన్‌విల్లీటౌన్‌కు ఫ్రీటవున్ అని పేరుపెట్టారు.

స్వాతంత్ర్య సాధనలో ప్రధానఘట్టాలు

సియరాలియోన్, 1808 లో బ్రిటిష్‌ప్రభుత్వం వలస అయింది. సలహా మండలి సహాయంతో పరిపాలనానిర్వహణకు గవర్నరు నియమితుడయ్యాడు. 1811 లో ప్రప్రథమంగా సలహా మండలిలో అనధికారసభ్యునకు స్థానం లభించింది. 1863 లో సలహా మండలిని శాసన పరిషత్తుగా (లెజిస్లేటివ్ కౌన్సిల్) పునర్వ్యవస్థీకరించి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటుచేశారు. 1896 లో సియరాలియోన్ బ్రిటిష్ రక్షిత రాజ్యం అయింది. 1923 లో లెజిస్లేటివ్ కౌన్సిల్ అనధికారసభ్యుల సంఖ్యను పెంచారు. 1924 లో లెజిస్లేటివ్ కౌన్సిల్, ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ అధికారాలను విస్తృతంచేసే కొత్త రాజ్యాంగం అమలులోకివచ్చి, మొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. 1943 లో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఇద్దరు ఆఫ్రికన్లు అనధికార సభ్యులుగా నియుక్తులయ్యారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ లోనూ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోనూ అనధికార సభ్యులు అధికసంఖ్యాకులుగా ఉండేట్లు 1951లో నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 1953 లో ఆరుగురు ఆఫ్రికన్లు మంత్రులుగా నియుక్తులయ్యారు. 1956 లో లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ప్రజాప్రతినిధుల సభ అని పేరుపెట్టి, ఎన్నికయ్యే సభ్యుల సంఖ్యను, నియమించే సభ్యుల (నామినేటెడ్) సంఖ్యను పెంచారు. ప్రజా ప్రతినిధుల సభలోనూ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోనూ అధికారసభ్యుల పద్ధతిని రద్దుచేస్తూ, అందరూ ఆఫ్రికన్లే సభ్యులుగాఉండే ఏర్పాటుతో 1959లో రాజ్యాంగ సంస్కరణలను అమలుజరిపారు



సియరాలియోన్‌లో నదీసంపద పుష్కలంగా ఉన్నది. పడవలలో రవాణా అవుతున్న పళ్ళను చిత్రంలో చూడవచ్చు.

సియరాలియోన్

1960 లో రాజ్యాంగ సంస్కరణల సమావేశం లండన్‌లో జరిగింది. ఈ సమావేశం స్వాతంత్ర్యం తేదిని నిర్ణయించింది.

సియరాలియోన్ 1961 ఏప్రిల్ 27 వ తేదీన స్వతంత్రరాజ్యమై, కామన్వెల్త్‌లో సభ్యత్వం పొందింది. ప్రధానమంత్రి డా. మిల్టన్ మార్గాయ్ వయస్సు 65 సంవత్సరాలు. పాశ్చాత్య రాజ్యాలపట్ల అభిమానం కలవాడు. ప్రతి పక్షానికి ఘనా అధ్యక్షుడు డా. న్క్రుమామద్దతు ఉన్నదని ప్రతీతి. స్వాతంత్ర్యోత్సవాలకు విఘాతం కల్పిస్తామని ప్రతిపక్షనాయకులు బెదిరించటంతో వారిలో 31 మందిని సర్ మిల్టన్‌ముందుగానే అరెస్టుచేసి, జైలులో ఉంచారు.

సియరాలియోన్ వజ్రాలకు ప్రసిద్ధికెక్కినా, ప్రజల సగటుఆదాయం సంవత్సరానికి 56 పౌనుల మాత్రమే. నూటికి 85 మంది నిరక్షరాస్యులు. అధికసంఖ్యాకుల (నూటికి 80 మంది) జీవనాధారం వ్యవసాయమే అయినా, ఆహారపదార్థాలను దిగుమతిచేసుకోవలసి వస్తోంది. "మాదేశం సహజ సంపదలను అభివృద్ధిపరుచుకునేందుకు సహాయం అర్థిస్తున్నాం" అని ప్రధాని మార్గాయ్ అన్నారు. ఈ నూతన స్వతంత్రరాజ్యం తన ఖనిజ సంపదను, వ్యవసాయాన్ని అభివృద్ధిపరచుకోగలిగేందుకు బ్రిటన్ 2 కోట్ల 10 లక్షల పౌనులు సహాయం వాగ్దానంచేసింది. ★

మనమూ మనదేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

మాటలు - ఉచ్చారణ

గత వారాల్లో మాటలు శబ్దముల కలయికవల్ల యేర్పడతవనీ, శబ్దములకు దృశ్యములయిన చిహ్నములు అక్షరములనీ, అక్షరములు అచ్చులూ, హల్లులూ అని రెండు రకములనీ తెలుసుకున్నాము. అచ్చులకూ, హల్లులకూ ఉండే భేదం తెలుసుకోవాలంటే కొద్దిగా శబ్ద విజ్ఞానం కావాలి.

శబ్దం ఉత్పత్తి కావాలంటే స్పందించే వస్తువూ, ఆ స్పంధన ఫలితము లను ఒక చోటినుంచి మరొకచోటికి పంపించే ఒక "మీడియము" (Medium)కావాలి. శక్తిని ఒక ప్రదేశంనుంచి మరొక ప్రదేశానికి పంపగల శక్తి వున్న పదార్థమును మీడియం అంటారు. శబ్దవ్యాప్తిచేసే ఆ మీడియము వాయు పదార్థం కావచ్చును. ద్రవ పదార్థము కావచ్చును. లేక ఘన పదార్థము కావచ్చును.

ఏ వస్తువయినా కోటానుకోట్ల సూక్ష్మ కణముల సముదాయము. మనదృష్టికి కనుపించక పోయినా వస్తువులలోవున్న చిన్న కణముల మధ్య ఖాళీ ప్రదేశములు వుంటవి. వీణ తీగెవంటి వస్తువును మీటినప్పుడు అది స్పందిస్తుంది. ఆ స్పందనం వల్ల పరిసరములలోవున్న వాయుకణములు కూడా స్పందనము పొందుతవి. ఒక కణం స్పందనం మరొక కణానికి సోకి వాయువులో ఒక తరంగ చలనం(wave motion) ఆరంభిస్తుంది. ఆచలనం మన చెవిలోఉన్న డోలుకు సోకినప్పుడు మనము, ఆ శబ్దమును వినడం జరుగుతున్నది. శబ్దం చేసేదివీణ తీగ. దానిని ఆరంభించింది వ్రేలితో మీటడం. ఆ శబ్దమును మన చెవులదాకా తెచ్చింది. 'వాయువు' అనే మీడియము. ఆనాదంలో స్వరాను స్వరములనుబట్టి అది వీణావాదమని మనకు వివరించి చెప్పే మెదడులోవున్న శ్రవణేంద్రియ కేంద్రము.

కొన్ని శబ్దములు, మన చెవులకు ఆహ్లాదం కలిగిస్తవి. మరికొన్ని కటువుగా వినిపిస్తవి. మరి ఇందుకు కారణమేమిటి?

వస్తు స్పందనంతో పరిసర మీడియంలోవున్న కణములు సంచలించి తరంగ చలనం యేర్పడుతుంది గదా. ఒక తరంగంలో ఎత్తూ, పల్లమూ వుంటవి.

తరంగం ఒక వేగంతో ఒక దిశలో పోతూ వుంటుంది. సముద్రతరంగములను చూడని వారు అరుదు. జలతరంగము కంటికి కనుపిస్తుంది. శబ్ద జనితమయిన మీడియ తరంగము కంటికి కనిపించదు. ఒక శబ్ద తరంగానికీ, మరొక శబ్ద తరంగానికీ మధ్య విరామం ఒకటిగానే వుంది. ఒకే వేగంతో అది ఏ మార్పులూ చెందకుండా వున్నప్పుడు అది ఒకే రకమయిన నాదమును ఉత్పత్తి చేస్తుంది.

చెరువులో రాయివేస్తే వలయాకారముగల తరంగములు చాలా ఎర్పడతవి. రెండువలయముల మధ్య ఒక ఎత్తు ఒక లోతు వుంటవి. అక్కడ నీటి మీదతేలే రంపపు పొట్టువంటి పదార్థంవేస్తే అది తరంగములతోపాటుగా ఒడ్డుకుపోదు. ఉన్నచోటే పైకీ క్రిందికీ తేలుతూ వుంటుంది. అంటే వస్తువులో తరంగ చలనం ఏర్పడ్డప్పుడు ఆ వస్తు కణములు ఉన్నచోటునుండి దూరంపోవు. స్థానం విడవకుండానే పైకీ క్రిందికీ లేక అటూ యిటూ స్పందిస్తవి. అంటే తరంగంలో ప్రయాణించేది మీడియంలో భాగం కాదు. ఒక కణం స్పందనం ప్రక్కనఉన్న కణానికి సోకి వాటి ద్వారా తరంగానికి కారణమయిన శక్తి సాగిపోతూ వుంటుంది. ఒక్కొక్క మీడియంలో తరంగ ప్రయాణవేగం ఒకే విధంగా వుంటుంది. తరంగచలనం కలిగించే శక్తినిబట్టి, వస్తు కణములు శక్తి ప్రయాణించే మార్గానికి పైకీ, క్రిందికీ ఎడా పెడా స్పందించవచ్చు. లేదా శక్తి మార్గానికి అనుగుణంగానే స్పందించవచ్చు. ఈ విధంగా శబ్ద తరంగములు నిడువు తరంగములనీ అడ్డ తరంగములనీ రెండు విధములుగా యేర్పడతవి. చెరువులో రాయి వేసినప్పుడు ఏర్పడే తరంగము అడ్డ తరంగము. ఒక మేకుకు త్రాడుకట్టి దానిని ఆడించినప్పుడు ఏర్పడే తరంగము నిడువు తరంగము.

తరంగకారకమయిన శక్తి ఘాతము ఏర్పడగానే, వస్తువు స్పందిస్తుంది. అప్పుడో ప్రక్కన వున్న మీడియంలో కణములు గుమిగూడుతవి. స్పందించే వస్తువు పెడ వైపుకుపోయినప్పుడు యీ కణములు యథాస్థితికి వచ్చినప్పుడు, ఆ గుంపు ప్రక్కనవున్న కణములను ఢీకొని అక్కడ కణములు మళ్ళీ గుమిగూడుతవి. ఇల్లా తరంగ కారకమయిన శక్తినిబటి, తరంగ వేగము, తరంగ దూరము ఏర్పడతవి. తరంగములో ఎత్తు పల్లములు చాలా వుంటవి. ఎత్తుకూ ఎత్తుకూ ఉన్న దూరమూ, పల్లానికీ పల్లానికీవున్న దూరమూ సమానంగా వుంటుంది. ఆ దూరమును తరంగ దూరము అంటారు. రేడియో ప్రసారాల్లో యీ దూరమును ఇన్ని మీటర్లుగా మీరు చూస్తు వుంటారు.

స్పందించే ప్రతి వస్తువూ తన నైసర్గిక స్థితి నుండి పైకీ క్రిందికీ లేక ఎడా పెడా కదులుతూ వుంటుంది. పైకీ క్రిందికిగానీ ఎడా పెడాగాని ఒకసాటు జరిగిగే కదలికను ఒక 'స్పందనము' (Vibration) అంటారు.

ఒక మీడియంలో ఒక స్పందనం జరగడానికి కావలసిన కాలమును, స్పందన కాలము అంటారు. ఒక సెకండు కాలములో ఎన్ని స్పందనములు జరుగుతవో ఆ సంఖ్యను స్పందనములుసంఖ్య అంటారు. (Frequency) సహజ స్థితినుండి స్పందిత వస్తువులోకణం ఎంత దూరం మెలుగుతుందో ఆ దూరమును ఆవర్తన (Amplitude) అంటారు. ఒక తరంగంలో నిమ్న ప్రదేశముల మధ్యన ఉండే దూరమునో, ఉన్నత ప్రదేశముల మధ్యవుండే దూరమునో తరంగ దూరము (Wavelength) అంటారు. సెకండుకు తరంగము ఎంత వేగంతో ప్రయాణిస్తుందో ఆ వేగమును తరంగ వేగము అంటారు. (Velocity of Wave)

కాంతి, శబ్దము, ఎక్సురే, ఉష్ణము ఇవన్నీ శక్తులే. ఇవన్నీ తరంగ చలనంవల్లనే వ్యాప్తి ప్రసరణ పొందుతవి. అయితే వీటి తరంగ దూరము వేగము పరిస్థితులనుబట్టి మారుతూ వుంటవి. కాంతి కొన్ని వస్తువులలో దూరిపోలేదు. శబ్దం పోతుంది. కాంతి కిరణం సెకండుకు 186,000 మైళ్ళ వేగంతో పోతుంది. గాలిలో శబ్దతరంగం '0' సెంటిగ్రేడు టెంపరేచరులో సెకండుకు 1088 అడుగుల వేగంతో ప్రయాణిస్తుంది. శబ్దం, ఘన పదార్థములలో ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది. ద్రవపదార్థములలో అంతకంటె తక్కువగానూ, వాయు పదార్థములలో యింకా తక్కువగానూ ప్రయాణిస్తుంది. వస్తు ఉష్ణస్థితి అధికమైనకొద్దీ శబ్దవేగం అధికమవుతుంది.

కాంతి కిరణం, కళాయివున్న వస్తువులను ఢీకొన్నప్పుడు మళ్ళీ వెనుదిరిగి ప్రతిఫలించినట్లే, శబ్ద తరంగమూ ఒక వస్తువును తాకినప్పుడు వెనుదిరుగుతుంది. పెద్ద యింట్లోనో పర్వత శ్రేణి వద్దనో నిలబడి అరిస్తే మన మాట మనకే వినిపిస్తుంది. దానిని ప్రతి ధ్వని అంటారు.

మాటలాడడంలో స్పందించే వస్తువులు శబ్ద రజ్జువులు. అందుకు కారణం శ్వాసవేగం. శబ్ద రజ్జువుల స్పందనం, పరిసర ప్రదేశములలోవున్న వాయువులో తరంగచలనం కలిగిస్తుంది. ఒకే శక్తికి శబ్దరజ్జువులు రెండూ, ఆరోగ్య స్థితిలో

(61-వ పేజీ చూడండి)

సుబ్బారావు సుబ్బులక్ష్మి

ప.గౌతమ

"వచ్చారా! మీకోసమే ఎదురుచూస్తున్నాను. ఆలశ్యం చేశారేం?" అంది సుబ్బులక్ష్మి దిక్కులుచూస్తున్న సుబ్బారావు నుద్దేశించి. ఆ నిశీధిలో వారి రాచకార్యాలేమిటో?

సుబ్బారావు తెగ ఆలోచిస్తున్నాడు. ఈ సమస్య ఎట్లా పరిష్కరించాలో బోధపడలేదు. తన తండ్రికి కట్నం, కానుకల విషయంలో పట్టింపులు జాస్తి. కనుక ఈసంబంధానికి చస్తే ఒప్పుకోడు. ఆ సుబ్బులక్ష్మి వాళ్ల నాన్న తగినంత కట్నం కానుకలిచ్చి తమ కిద్దరికీ పెండ్లి జరిపించలేడు. తనేమో సుబ్బులక్ష్మిని ఘాటుగా, గాఢంగా ప్రేమించాడు. సుబ్బులక్ష్మి తననంత ఇదిగా ప్రేమించింది. పరిస్థితులు అనుకూలంగా లేవు. తన పెండ్లి సుబ్బులక్ష్మితో జరిగి తీరవలసిందే. తను చూస్తూ చూస్తూ సుబ్బులక్ష్మిని వదలలేడు. మరి తమ ఇద్దరి పెండ్లి ఎట్లా జరగటం ?

ఇది యిలా ఉండగా తండ్రి తనకు వేరే సంబంధాలు చూస్తున్నట్లు అమ్మ చెప్పిన తాజా వార్త. తన వివాహం త్వరలోనే జరిపేట్లున్నారు తండ్రిగారు. కనుక సుబ్బులక్ష్మితో తన వివాహ విషయం ఏదో వెంటనే తేల్చుకోవాలి. తండ్రి ఎదుటపడి ఏదో ఒక నిర్ణయానికి రావాలి. తను సుబ్బులక్ష్మిని ప్రేమించాననీ, ఆమెను తప్ప వేరెవ్వరినీ వివాహమాడదలచుకోలేదనీ ఆయనతో చెప్పాలి. ఈ విషయంలో ఆయన తనతో పేచీపెట్టినా భరించాల్సిందే. ఏమన్నా పడివుండాల్సిందే. కాదు కూడదంటే తన బ్రతుకేదో తను చూచుకోగలడు. తండ్రి తన ఉద్దేశాన్ని కాదని, తనను ధిక్కరిస్తే, తను ఆయనను ఎదిరించి, తన సుబ్బులక్ష్మిని దక్కించుకోవాలి. ఇంటినుంచి పొమ్మన్నా తను అందుకు సిద్ధం.

పోలీసుఠాణాలో రెండుగంటలు కొట్టింది. ఇంతరాత్రి అయినా సుబ్బారావుకు నిద్ర రాలేదు. ఆలోచనలు మానలేదు

సుబ్బులక్ష్మి ఇప్పుడేం చేస్తూఉంటుందో ? తనమాదిరి నిద్రలేకుండా ఆలోచిస్తూ ఉంటుందా? అబ్బే ! ఆలోచనెందుకు. ఈపాటికి హాయిగా నిద్రపోతూ, తీయటికలలో తేలిపోతూ ఉంటుంది. తనమాదిరి బుర్ర ఎందుకు పాడుచేసుకుంటుంది? ప్చ్ ! ఈ ఆలోచన అంత సమంజసంగా లేదు తననంత ఇదిగా ప్రేమించిన సుబ్బులక్ష్మికి మాత్రం ఆలోచనలు రాకుండా ఉంటాయా ? తప్పకుండా ఆలోచిస్తూ ఉండాలి. లేదా ఆలోచించి, ఆలోచించి ఈపాటికి నిద్రపోతూఉండాలి. అంతేకానీ, ఆలోచించకుండామాత్రం నిద్రపోదు.

సరే ! తమ పెండ్లివిషయమేదో రేపు నాన్నతో మాట్లాడి తాడో పేడో తేల్చెయ్యాలి. వేరే సంబంధాలు తనకు చూడవద్దు అని చెప్పాలి. సుబ్బులక్ష్మితో తప్ప, తనకు వేరే సంబంధాలతో సంబంధం లేదని చెప్పాలి. ఇంతకూ తండ్రి ఎదుట పడటమెట్లా. ఆయన ఎదుటపడటమే భయం తనకు. పైగా ఆయనముందు తను అతి వినయం, అతి అణకువ ప్రదర్శిస్తూ ఉంటాడు. అటువంటప్పుడు, ఆయనతో తను యీ విషయం కదపడమెలా ? ఆయనకు నచ్చచెప్పి విషయాన్ని సానుకూలపరుచుకొనడమెలా ? ఈ పెద్దలంతా యింతే మరి. వెధవడబ్బుదగ్గర పేచీ పడి, పిల్లల జీవితాలను గురించి యోచించరు. తమ గొడవేదో తమది. ఎప్పుడు బాగుపడతారో వీళ్లు. ఈ కట్నం గొడవే తనతండ్రి లేకుండా ఉంటే, తనకిన్ని తిప్పలుండేవి కాదుగదా ? సుబ్బులక్ష్మిని తను వదులుకోలేడు కనుక, తండ్రి ఎదుట పడకతప్పదు, ఐసా, పైసా తేల్చేయక తప్పదు. ఆలస్యమైతే అమృతంకూడా విషమవుతుంది మరి. అవతల సుబ్బులక్ష్మి వాళ్లనాన్న గూడా సంబంధాలు చూస్తున్నాడట. కనుక ఈ విషయంలో నాన్నతో ఒక నిర్ణయానికి త్వరలో రావటం మంచిది.

ఒక సక్రమమైన పథకాన్ని ఆలోచించి నిద్రకుపక్రమించాడు సుబ్బారావు.

* * *

ఎదురింటి సుబ్బులక్ష్మి ఆలోచనలతో సతమతమవుతూ పక్కమీద పొర్లుతున్నది.

తను సుబ్బారావును హృదయపూర్వకంగా ప్రేమించింది. దీనిని తను కాదనలేదు. కానీ పరిస్థితులు అడ్డంతిరిగాయి. సుబ్బారావు తండ్రిగారు అడిగినంత కట్నం తన నాన్న ఇచ్చే స్థితిలో లేరు. తనతాహతుకు తగిన కట్నం ఇవ్వగలనని నాన్న చెప్పినప్పటికీ, సుబ్బారావు తండ్రిగారు ఒప్పుకోలేదట. ఆ ఉద్రేకంలో నాన్న ఇంతకంటె మంచిసంబంధమే, అదే కట్నానికి తెచ్చి తనకు చేస్తానన్నాడట. ఇంతకూ తనకు సుబ్బారావుతో పెండ్లి రాసిపెట్టి ఉందో లేదో ? నాన్న అప్పుడే తనకు సంబంధాలు వెతుకుతున్నారు. దేవుడి దయవల్ల యిప్పటికి ఏదీ స్థిరపడలేదు. ఈ పెద్దలంతా యింతే ! ఎప్పుడూ డబ్బూ, మాట పట్టింపులూ, పంతాలు. వీటివల్ల పిల్లల జీవితాలు ఏమవుతున్నాయోగూడా యోచించరు. ఏమయినా అంటే అంతా మీమంచికే అంటారు. ఏం మంచో ఏమో మరి. సుబ్బారావంటే తన కిష్టమని నాన్నకుతెలుసు. కానీ పంతానికోసరమైనా తనకు వేరే సంబంధం చేసితీర్తాడు. సుబ్బారావుకుతప్ప తన హృదయంలో వేరెవ్వరికీ స్థానం లేదు. తనను సుబ్బారావుకే ఇచ్చి పెండ్లి చేయమని నాన్నతో ఎలా చెప్పటం ? పోనీ సుబ్బారావుతో చెప్పి ఏదైనా ఉపాయం ఆలోచిస్తే. అవును ఇది మంచి ఆలోచనే. తమ ఇద్దరి పెండ్లి విషయాన్ని సాల్వ్‌చేసికోడం, తమ ఇద్దరివల్లే అవుతుంది.

పోలీసుఠాణాలో రెండుగంటలు కొట్టారు. ఆలోచనలతో సతమతమవుతున్న సుబ్బులక్ష్మికి నిద్దరెల్లా పడుతుంది ?

ఈపాటికి సుబ్బారావు ఏం చేస్తూవుంటాడో? సుబ్బారావుగూడా తనమాదిరి ఆలోచిస్తూ ఉంటాడా ? పాపం ! ఆఫీసులో అలసివచ్చి ఉంటాడు. శ్రమను మరచి హాయిగా నిద్రపోతూ ఉంటారు. ఏమో మరి. తననంత గాఢంగా ప్రేమిస్తున్నాడు, కనుక ఆయనా ఈ సమయంలో ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉంటాడు. తమ పెండ్లిగొడవ, తమ కిద్దరికీ నిద్ర లేకుండా చేస్తున్నది. రేపు సుబ్బారావును కలుసుకొని, పరిస్థితులన్నీ వివరించి ఏదో ఒక నిర్ణయానికి రావాలి. తనను అన్యాయం చేయకుండా, ఒకదరికి చేర్చమనాలి. ఈ విషయంలో ఆలశ్యం చేయకూడదు.

సుబ్బారావు ఒకవేళ తన తండ్రిని ఎదిరించలేక, ఆయనమాట జవదాటలేక, ఆయన నిర్ణయించిన అమ్మాయిని వివాహమాడితే ! తనను మర్చిపోతే ! అప్పుడు తన గతేంకాను ? ఛీ ! ఏమిటీ పాడు ఆలోచనలు ? సుబ్బారావు ప్రేమ తనకు తెలుసు. అతని హృదయం నవనీతానికన్నా మృదువు. తనకుతప్ప ఆ హృదయంపై ఎవ్వరికీ హక్కులేదు. తనను సుబ్బారావు కాదనలేడు. ఒకవేళ సుబ్బారావుతండ్రి తమ పెండ్లికి అంగీకరించకపోతే, తమిద్దరం వేరేవూరికి పారిపోవాలి. సుబ్బారావు దీనికి ఒప్పుకుంటాడో లేదో ? ఎట్లయినా సుబ్బారావును తను ఒప్పించగలదు తనమాట తీసివేయలేడు. తమిద్దరం వేరే వూరికి పోయి, రిజిస్టర్‌మారేజి చేసుకొని, హాయిగా, దర్జాగా కాలం గడపాలి

ఇంకా ఇలా ఆలోచించుకుంటున్న సుబ్బులక్ష్మికి ఎప్పుడు నిద్రపట్టిందో తెలియనే తెలియదు.

* * *



ఆరోజు సాయంకాలం గుడికి మామూలు ప్రకారం పోతున్న సుబ్బులక్ష్మిని కలుసుకొన్నాడు సుబ్బారావు. కలుసుకొని ఎవరూ లేకుండా చూచి చెప్పిన విషయం ఇది. తనామెతో చాలా విషయాలు మాట్లాడాలి కనుక, అర్ధరాత్రి సుబ్బులక్ష్మివాళ్లింటి పెరట్లోకి వస్తాడని, తలుపు తీసి తనకోసం నిరీక్షించవలసినదని ఆదేశించాడు. ఆమోదసూచకంగా తల ఆల్లాడించింది సుబ్బులక్ష్మి.

అర్ధరాత్రి సుబ్బారావు మెల్లగా సుబ్బులక్ష్మి వాళ్ల పెరటివేపు వచ్చాడు. పెరటివాకిలి అనుకున్నట్లుగానే తీసిఉంది. లోపల ప్రవేశించి చుట్టూ చూశాడు. గుడ్డివెన్నెల పెరటి నావరించి ఉంది. నీలాకాశంపై తళుకు తళుకుమంటున్న తారలు, సన్నని చంద్రవంక. చల్లగా గాలి వీస్తున్నది. వాతావరణం నిశ్శబ్దంగా ఉంది.

"వచ్చారా! మీకోసమే ఎదురు చూస్తున్నాను. ఆలశ్యం చేశారేం" అంది సుబ్బులక్ష్మి దిక్కులుచూస్తున్న సుబ్బారావు నుద్దేశించి.

"ఆలస్యమేం లేదే! సరే కానీ, మీ నాన్నా వాళ్ళు బాగా నిద్రపోతున్నారా? అపాయమేమీ లేదుకదా?" అన్నాడు సుబ్బారావు.

"ఆ భయం ఏమీ మీ కక్కరలేదులెండి. ఇంతకూ అసలు విషయం ఏమిటి?"

"నేను నీతో చాలా విషయాలు మాట్లాడాలని వచ్చాను సుబ్బులూ! ఈ విషయాలన్నీ తెగ ఆలోచించి నాకు నిన్న రాత్రి అంతా నిద్రలేదు."

"నిన్న రాత్రి నాకూ నిద్రలేదండీ, మన పెండ్లినిగూర్చి ఆలోచించి. ఇంతకూ మీ ఉద్దేశ్యమేమిటి?"

"మనిద్దరి పెండ్లివిషయం మా నాన్న ఎదుట పడి తేల్చేయాలని నిర్ణయించుకున్నా. కానీ ఈదినం ఎంత యత్నించినా మా నాన్న ఎదుట పడలేకపోయా. ఎదుటపడినా ఆయనతో మాట్లాడడానికి ధైర్యం చాలలేదు. ఇక నేను ఈ విషయమై మా నాన్నగారితో సంప్రదించలేను. కానీ నిన్నూ వదలలేను. నా పెండ్లి అంటూ జరుగుతే నీతోనే జరగాలి. మరేం చేయమంటావు సుబ్బులూ!"

"మీతో మాట్లాడి ఏదో ఒక నిర్ణయానికి రావడం మంచిదని నే ననుకున్నా. నా హృదయాన్ని ఏనాడో మీకు అర్పించాను. మిమ్మల్ని నా భర్తగా ఏనాడో ఎంచుకున్నాను. ఏం చేయదల్చుకున్నా, ఏం చేసినా అంతా మీదే భారం. మన పెండ్లి మనతలిదండ్రులు చేస్తారన్న నమ్మకంలేదు నాకు. మీ నాన్నగారు నీకు సంబంధాలు వెదుకుతున్నారట. మా నాన్నగారూ అదే పనిలో ఉన్నారు. ఇప్పుడు కర్తవ్యం ఏమిటి?"

"మా నాన్నగారి సంగతి తెలియని దేముంది? ఒకసారి పేచీపడ్డారంటే ఇక రాజీకి రారు. మీ నాన్నగారు స్థితిపరులు కారు. ఏమిటో సుబ్బులూ!

పరిస్థితులు మనకు అనుకూలంగా లేవు. ఆలోచించి, ఆలోచించి బుర్ర పాడవుతున్నది. ఈ పరిస్థితిలో ఉండే ఉపాయం ఒక్కటే. ఇద్దరం ఈవూరు విడిచి ఎక్కడికన్నా పారిపోవడమే! ఏమంటావు సుబ్బులూ!" సుబ్బులు ఏమంటుందో అన్న ఆతృతతో ఆమె మొహంలోకి చూచాడు సుబ్బారావు.

"నేనూ అదే అనుకున్నానండీ! ఈ గొడవల్లోనుంచి తప్పుకుని ఏ వూరికైనా వెళ్ళి రిజిస్టర్ మారేజీ చేసుకుంటే ఏ దిగులూ ఉండదు."

"ఇన్నాళ్ళు ఆలోచించి నేను చేసికొన్న నిర్ణయం ఇదే సుబ్బులూ! ఇద్దరమూ ఒకే నిర్ణయాలు కలవారము. ఇద్దరి హృదయాలు ఒక్కటే! ఇక ఆలస్యం దేనికి? ప్రయాణం ఎప్పుడు సుబ్బులూ?"

"ఎప్పుడు అని నన్నడుగుతా రేమండీ! అన్ని ఏర్పాట్లు చేసుకొచ్చి నన్ను ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తా."

"రైటో! ఆ ఏర్పాట్ల గొడవేదో నేను చూచుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అతిజాగ్రత్తగా మనస్సులోనే దాచుకో. బయట పడిందా, ఇద్దరం చెరొకనుయ్యి చూచుకోవలసిన గతి పడుతుంది. మన ప్రయాణం ఎల్లుండే! మా నాన్నగారు నా పెండ్లికి అని దాచివుంచిన డబ్బు పట్టుకొస్తాను. కొన్ని రోజులవరకూ కొత్తవూర్లో ఇబ్బందిపడాల్సిన అవసరం తప్పుతుంది. ఆ డబ్బు అయిపోయేలోపల నాకు ఏదో ఒక ఉద్యోగం దొరక్కమానదు. ముందు వూరికి పోతూనే మనిద్దరం రిజిస్టర్‌మారేజి చేసుకోవాలి. తెలిసిందా?"

"ఇంతకూ ఏవూరు వెళ్తామండి?"

"అదంతా తర్వాత చెప్తా. ముందు నీవు సిద్ధంగా ఉండు. ఏం? అప్పుడే అదోమాదిరి అయిపోతున్నావేం సుబ్బులూ?"

"అబ్బే ఏం లేదండీ! మీతో తప్పక వస్తాను. మిమ్మల్ని విడిచి నేనుండలేను సరేనా!"

"చూడు సుబ్బులూ! ఇటువంటి విషయాలలో ఆలస్యంచేస్తే చాలా ప్రమాదం. మన పెద్దలు ఈ విషయాలలో చాలా త్వరపడుతూంటారు. మన ప్రమేయం లేకుండానే తాంబూలాలు పుచ్చుకోడమూ, మాటలిచ్చుకోడమూ చేస్తూ ఉంటారు. ఇటువంటి గొడవలు జరిగిన తర్వాత మనం ఏం చేసినా చెల్లదు. కనుక అదేదో జరక్కముందే మనము ఈ వూరు విడిచివెళ్ళి, రిజిస్టర్‌మారేజ్ చేసుకుంటే తర్వాత ఏ అవాంతరము వచ్చినా ఫర్వాలేదు. ఇంతకూ మన ప్రయాణం ఎల్లుండి అన్నసంగతి మాత్రం మరువవద్దు. మన ప్రయాణ సన్నాహాలను గురించిన మిగతా విషయాలు రేపు సాయంకాలం తెలియచేస్తాను. సరేనా! ఇక పొద్దు పోయింది. వెళ్ళి పడుకో సుబ్బులూ. ఇంకా ఆలస్యం చేస్తే బాగుండదు. వెళ్ళు సుబ్బులూ. ఇక నే వస్తా! టా! టా!"

సుబ్బారావు వెళ్ళినవేపే చూస్తూ, సందు తలుపు వేసుకొని మెల్లగా సుబ్బులక్ష్మి ఇంట్లోకి వెళ్ళింది.

* * *

మరునాటిరోజు.

సాయంకాలం ఆఫీసునుంచి వచ్చి, తన్ను చూచి చూడనట్లు వెళ్ళుతున్న సుబ్బారావును చూచి పరంధామయ్య పిల్చారు.

"అబ్బాయ్! చూడు! ఈదినమే నీకు ఒక సంబంధాన్ని ఖాయంచేశా. నీతో చెప్పకుండానే తాంబూలాలు పుచ్చుకున్నాము. మాట గూడా ఇచ్చేశా. ఇవన్నీ ఇంత త్వరగా జరవడానికి కారణం, ఈదినం మంచిరోజు కావడమే. ఈ సంబంధానికి నీవు కాదనవనే నమ్మకంతో చేశా ఈ పనిని. నీ కిష్టమవుతే వచ్చేనెలలోనే పెండ్లి. అవతల పిల్ల తల్లిదండ్రులు గూడా త్వరపడుతున్నారు. ఏమంటావు?" అన్నారు సుబ్బారావుతండ్రి, పరంధామయ్యగారు, అబ్బాయి ఏం జవాబు చెప్తాడోనన్న ఆందోళనతో. ఈ మాటలు వింటూనే సుబ్బారావు అదిరిపడ్డాడు. అనుకున్నంతా అయినట్లే. ఏమయినా తను రేపటికి ఈ వూర్లో ఉండడు. ఎన్నిసంబంధాలు వస్తేమాత్రం ఏం అనుకున్నాడు. "నేను ఇప్పట్లో పెండ్లి చేసుకో దలచుకోలేదు నాన్నగారూ" తెగించి ఈమాట అన్నాడు సుబ్బారావు.

"ఏడిశావులేవోయ్! ఇప్పుడు కాకుంటే ఎప్పుడు చేసుకుంటావు? ఏదో చెప్తారే బ్రహ్మచారి ముదిరినా అన్నట్లు, ఇప్పటికే ఆలస్యమైపోతే!"

"నాకు చెప్పి ఈ తాంబూలాలు పుచ్చుకున్నారా? నే నీ పెండ్లి చేసుకొనేదే లేదు."

"ఇంకేపెండ్లి చేసుకుంటావోయ్?" వెటకారంగా అన్నారు పరంధామయ్యగారు.

"అసలు పెండ్లే వద్దంటూవుంటే" రెట్టించాడు సుబ్బారావు.

"ఓ యబ్బో! పెద్ద సన్యాసి బయల్దేరాడ్రా! అరేయ్ చెప్తున్నా విను. నీకు తెలిసో తెలియకో తాంబూలాలు పుచ్చుకున్నాం. అది తప్పే అనుకో. అంతమాత్రంచేత నా పరువు తీస్తావట్రా. నాకు మాటవిలువ లేకుండా చేస్తే నా నలుగురిలో. నా ప్రతిష్ఠ కోసరమైనా నీవు ఈ పెండ్లి చేసుకొని తీరాల్సిందే. కాదు కూడదంటే మాత్రం నే ఒప్పుకొనేది లేదు. తెలిసిందా?"

"నాకు తెలిసే సంబంధాలు వెదికారా? నాకు తెలిసే తాంబూలా లిచ్చుకున్నారా? నన్నడిగే పిల్లను నిర్ణయించారా? అంతా మీ యిష్ట ప్రకారం జరుగుతే నా యిష్టాయిష్టాలతో నిమిత్తంలేదా? నా యిష్టాయిష్టాలతో నిమిత్తం లేని పెండ్లిమాత్రం నాకు ఎందుకు. నే నీ పెండ్లి చేసుకునేదే లేదు. అవతల మీ యిష్టం నాన్నగారూ."

"ఏందిరా నువ్వు అనేది? పెద్దలమైన మాకు తెలియందా నీకు తెలిసేది. తమపిల్లలు సుఖపడాలనేగా తల్లిదండ్రులు కోరేది. ఇందులో మా స్వార్థం ఏముంది? మా యిష్టాయిష్టాలేమున్నాయి? నీకు నచ్చుతుందనే ఉద్దేశ్యంతోనే ఎంచినాము ఈ సంబంధాన్ని. ఇప్పుడు నీవు కాదన్నా లాభంలేదోయ్."

"నాన్నగారూ! ఇన్నాళ్ళు ఏ విషయంలోనూ మీ మాటను తీసివేయలేదు. గౌరవించాను. కాని నా స్వవిషయమైన పెండ్లిలో నన్నడగకుండా సంబంధాన్ని నిశ్చయించి, తాంబూలాలు పుచ్చుకోడం సమంజసంగా లేదు. క్షమించండి. నేనీ పెండ్లిమాత్రము ఖచ్చితంగా చేసుకునేది లేదు

సుబ్బారావు - సుబ్బలక్ష్మి

నాన్నా !"

"ఇన్నాళ్ళ చెప్పినమాట వింటూ, అణుకువగా ఉంటున్నావని ఈ సంబంధాన్ని ఖాయం చేశా నీ కిష్టమవుతుందనే ఉద్దేశంతో ! అంతేకానీ, నాకు మాత్రం ఈ సంబంధం ఇష్టమా ఏమిటి ? వాళ్ళిచ్చే ఆ కట్నం, కానుకలు మన తాహతుకు సరిపోతాయా ? ఇదంతా మీ అమ్మ చేసిందే. నీ కిష్టం లేదంటున్నావే, కారణం ఏమిటి ? కొంప దీసి ఏ పిల్లనయినా ప్రేమించావా ? ఫరవాలేదు లేవోయ్. తండ్రి నయిన నాతో చెప్పు. ఏం అల్లా అయిపోయావేం."

మాటలు రాక మౌనం ధరించాడు సుబ్బారావు.

"మాట్లాడవేరా. ఉన్న సంగతేదో చెప్పివేయ్" రెట్టించారు పరంధామయ్యగారు.

తండ్రి కొడుకులు మాటకుమాట పెంచు కోడం విని సుబ్బారావుతల్లి సరస్వతమ్మ వచ్చింది రంగంలోకి.

"ఏమిటండి మీ అధార్టీ అబ్బాయిమీద ? ప్రతి దానికీ కోపగించుకుంటే అవుతుందా ? చెప్పేదేదో నెమ్మదిగా చెప్పరాదూ ?" అంది సరస్వతమ్మ కొడుకును వెనకేసుకొస్తూ.

"నీవు ముందు నోరు మూసుకోవే! నెమ్మదిగా చెప్తే వినేరకమా నీ కొడుకు ?"

"ఇంతకూ ఏమయిందండీ. అసలు సంగతి చెప్పరూ ?"

"అవవలసినంతా అయింది. నే మొదటి నుంచి చెప్తూనే ఉన్నా మనకీ సంబంధం వద్దని. వాడికి ఇష్టమని ఏరి కోరి నిశ్చయించావు. వాడిప్పుడు ఆ సంబంధాన్ని చేసుకోనంటున్నాడు. ఇక తల్లీ కొడుకులు ఏం అఘోరిస్తారో అఘోరించండి" విసువు, కోపం జనించాయి పరంధామయ్యగారికి.

"ఏరా నాయనా ! నీ కిష్టమయిన సంబంధాన్నే నిశ్చయించారే మీ నాన్నగారు ! ఇప్పుడు కాదంటున్నావా ? నీవు మొదటనే యిష్టం లేదంటే ఈ సంబంధాన్ని నిశ్చయించకపోదుము. పోనీ నీ కిష్టమయిన పిల్లెవరు ?" అంది సరస్వతమ్మ సుబ్బారావును ఉద్దేశించి.

"నాతో చెప్పి ఏ పనయినా చేస్తేనా నా యిష్టాయిష్టాలు చెప్పడానికి" అన్నాడు సుబ్బారావు.

"అదేంటిరా అట్లాగ అంటావు? ఇన్నాళ్ళు సుబ్బలక్ష్మినితప్ప ఎవ్వరినీ చేసుకోనని నాతో అంటూ ఉండేవాడివి. ఇంతలో ఏమొచ్చిందిరా నీకు ?" తనతో సుబ్బలక్ష్మినితప్ప ఎవ్వరినీ చేసుకోనన్న సుబ్బారావు ఎందుకు యిలా మారిపోయాడు ? అర్థంకాలేదు ఆమెకు.

"ఇంతకూ నాకు చేస్తానంటున్న అమ్మాయి సుబ్బలక్ష్మా ?" ఆశ్చర్య సంభ్రమాలతో అడిగాడు సుబ్బారావు.

"అవును ! ఏం ? ఎదురింటి పంతులుగారి కూతురు సుబ్బలక్ష్మే" ఇవి పరంధామయ్యగారి మాటలు.

సుబ్బారావు తనను తానే నమ్మలేకపోయాడు. అంతా కలకాదుగదా అని విస్తుపోయాడు. తన సమస్య ఇంత సులువుగా పరిష్కారమవుతుందని ఊహించనైనా లేదు. పైగా రేపటి ప్రయాణాన్నిగురించి ఆలోచిస్తూ సతమతమయిపో తున్నాడు. ఇంత త్వరగా, అనుకోకుండా విడిన తనసమస్యను గురించిన ఆలోచనలతో మాట పెగలలేదు సుబ్బారావుకు.

"నీవేమయినా అను అబ్బాయ్ ! నీకు తెలిసో తెలియకో తాంబూలాలు పుచ్చుకున్నాము. మాట యిచ్చుకున్నాము. ఇక నీ యిష్టా యిష్టాలతో నాక సంబంధం లేదు. ఈ సంబంధాన్ని మాత్రము ఖచ్చితంగా చేసితీరుతాను. అమ్మతో సుబ్బలక్ష్మిన చేసుకుంటానని చెప్తూవుండేవాడివి. ఇప్పుడిలా అంటే ఎట్లా ? దినానికి ఓ అమ్మాయిని మారుస్తే ఎట్లారా ? ఇంతకూ ఈ సంబంధం మాత్రము రాసిపెట్టివుంది. నా నిర్ణయాని కిక తిరుగులేదు" అంటూ విసురుగా బయటకు వెళ్ళారు పరంధామయ్యగారు. ఆయన వెళ్ళిని తరువాత సరస్వతమ్మ సుబ్బారావువద్దకు వచ్చింది.

"ఏరా నాయనా ! నీకు నిజంగా సుబ్బలక్ష్మిని చేసుకోడం ఇష్టంలేదా ? చెప్పరా ?"

"నాకు ఇష్టమేనమ్మా ! ముమ్మాటికీ ఇష్టమే!"

"అవునా నాయనా ?" అంటూ సంతోషంతో ఆశ్చర్యంతో అడిగింది సరస్వతమ్మ. "మరి మీ నాన్నగారితో ఈ సంబంధం యిష్టంలేదని ఎందుకు పేచీ పెట్టావురా ?"

"ఏం లేదమ్మా ! అంతా అనుకోకుండా జరిగి పోయింది. కట్నందగ్గర నాన్న పేచీపడి సుబ్బలక్ష్మిసంబంధం కాదని, నాకు వేరే సంబంధాలు చూస్తున్నాడని నీవు చెప్పావుగదా అమ్మా ! ఇప్పుడు నాన్న నిశ్చయించిన సంబంధం వేరేదేమో అను కొని నాకు వద్దని చెప్పా. సుబ్బలక్ష్మి సంబంధమే నని తెలిస్తే ఎందుకు వద్దంటానమ్మా ? పోనీ, నాన్న అయినా ముందుగా ఈ సంగతి చెప్ప కూడదూ ? అది సరే కానీ అమ్మా ! నాన్న పేచీ పెట్టారుకదా ! అంతలోకే ఎల్లా మారిపోయారు?"

"మీ నాన్నే వింతమనిషిరా ? ఈ క్షణంలో చెప్పినమాట మరు క్షణంలో కాదంటారు. మొదట కట్నందగ్గర పేచీపడ్డా తర్వాత ఎందుకు పేచీపెట్టానా వెధవ కట్నం గురించి అని వాపోయారు. పైగా నా ద్వారా నీకు సుబ్బలక్ష్మి అంటే యిష్టం అని తెలిసి మరింతగా ఇదై పోయారు. పంతులుగారు వచ్చి, సుబ్బలక్ష్మి సుబ్బారావునే చేసుకుంటుందని చెప్పారు. కావలిస్తే అడిగినంత కట్నం ఎల్లాగో జమచేస్తానన్నారు. దీంతో ఆయనకు కట్నంపిచ్చి వదిలిపోయింది. దమ్మిడీ కూడా కట్నం వద్దని సుబ్బలక్ష్మిని, సుబ్బారావుకే యిచ్చి చేయమని ఆయనతో చెప్పారు. మంచిరోజుకనుక వెంటనే తాంబూలాలు పుచ్చుకొన్నారు. పాపం ! సుబ్బలక్ష్మి ఎంత సంబరపడిపోయిందనుకున్నావురా ?"

సుబ్బారావు ఉషారుగా ఈలవేసుకుంటూ ముందుకు వెళ్ళాడు.

కుమారి వి. పి. రమాదేవి

మగువల మనసులు

ప్రాణికోటిలో మానవునికి ఉన్నతస్థానమిచ్చేది ఉన్నత పరిణామంపొందినమేధస్సే కారణమని అందరికీ తెలుసు. ఇంకో విధంగా చెప్పాలంటే మానవత్వాన్ని పశుత్వాన్నీ విడదీసేది మానవుని అద్భుతమయిన మెదడు. మెదడుకు సరియైన నిర్వచనం చెప్పడం అంత సులభంకాదు. మెదడంటే వూహ, భావ క్రియ సంచలనం కలిగించే యంత్రం మాత్రమేకాదు. ఈ యంత్రం పని చేయడానికి పునాది ఆవ్యక్తియొక్క మనస్తత్వం.

నేను ఒకనాడు నా స్నేహితురాలింటికి వెళ్ళాను. కుశల ప్రశ్నలయ్యాక ఆమె "చూడు రమా! ఈయనగారి మనస్తత్వమేమిటో నా కర్థం కావటం లేదు. ఈయనగారి కోసమేగదా నా తల్లి దండ్రుల్నీ అన్న దమ్ములనీ అందరినీ దూరం చేసుకున్నది. నా త్యాగం ఆయనెప్పుడు గుర్తించరు" అంటూ కంట తడిపెట్టింది. నా స్నేహితురాలు ప్రేమించి పెళ్ళి చేసుకుంది. మొదటి ఈ ప్రేమ పెళ్ళికి పెద్దవాళ్ళు ఇష్టపడలేదు. ఎన్నో విధాల నచ్చచెప్పి చూశారు. ఆఖరుకు బెదిరించారు కూడా. అయినా ఈవిడ తన పట్టు వదల్లేదు. వీళ్ళు వివాహం చేసుకున్నాక ఏమీ అనలేకపోయారు. ప్రస్తుతం వీళ్ళిద్దరు వేరే కాపురం పెట్టారు.

"అయితే నువ్వెప్పుడు ఆయనతో ఇదే ధోరణిలో మాట్లాడతావా" అడిగాను నేను నా మాటలలో కటుత్వం ధ్వనించకుండా.

"ఆయన్ని ఎంతగా ప్రేమించకపోతే ఇలా నా అన్నవాళ్ళందరినీ వదిలి ఈయనను పెళ్ళి చేసుకుంటాను" అన్నది. "నేనొకమాట చెబుతాను వింటావా?" అడిగా నామెని.


"ఏమిటది" అంది. "ఏమీలేదు. నువ్వెప్పుడూ ఇలాగే మాట్లాడుతుంటే ఆయన కెట్లా ఉంటుంది? నీ సంగతే ఆలోచిస్తావుగాని ఆయన మాటేమిటి? ఆయన మాత్రం తన వాళ్ళందరినీ దూరం చేసుకోలేదా? ఆయనవేపు మాట్లాడుతున్నానని నువ్వు కోపం తెచ్చుకోకు నిజం చెబుతున్నాను. ఆయనలా ప్రవర్తించడానికి కారణం ముమ్మాటికీ నువ్వే. నువ్వు మహాత్యాగం చేసినట్టు, ఆయనేమోవచ్చి స్వార్థపరుడిగానూ మాట్లాడతావు. నీ మాటలు ఎలాంటి భావాలు రేకెత్తిస్తాయో ఆలోచించవు. ఆయన మనస్తత్వం అర్థం చేసుకునేముందు నువ్వు ఆత్మ పరిశీలన చేసుకోవడం అవసరం" అన్నాను. ఊరుకుని నా మాటలు శ్రద్ధగా విన్నది. "మ రిప్పుడేమి చేయమంటావు? నాతో వారిప్పుడు అంత సుముఖంగా లేరు. ఏమిటి చేయడం?" అంటూ వాపోయింది.

'మాటలు జారడం చాలా తేలిక. స్త్రీకి ఓర్పు, సానుభూతి ఉండాలి. ఆయన ప్రవర్తనకి కారణం నువ్వూ మీ చుట్టూ ఉన్న పరిస్థితులే. నువ్వు ఇటువంటి మనస్సు వికలంచేసే మాటలు తగ్గించి, ఆయన త్యాగాన్ని గుర్తించి మాట్లాడు. నువ్వు అనుక్షణమూ సంతోషంగా ఉండాలని ఆయనచేసే ప్రతిప్రయత్నమంతా గుర్తుకు తెచ్చుకోరాదూ? ఆయన్నో స్వార్థపరుడిక్రింద కట్టకుండా, మాట్లాడ గలిగితే చాలా మంచిది" అన్నాను. ఆమె ఈ చిట్కా ప్రయోగించింది. ఇది అమోఘంగా పని చేసిందని నేననను కాని వాళ్ళలో మనస్పర్థలు, కోపతాపాలు చాలావరకు తగ్గాయి. మానవుల మనస్తత్వాన్ని మాటలతో పూర్తిగా మార్చలేము. సరిదిద్దగల మంతే.

చీటికీ మాటికీ కోపం తెచ్చుకునే మగవాళ్ళని సమర్థించలేనుగాని, ఎప్పుడో ఒకప్పుడు కోపం వచ్చే పురుషులని అర్థం చేసుకోవటం చాలా తేలిక. ఎవరైనా కోపంగా మాట్లాడితే వాళ్ళను కోపగొండి మనుష్యులని అంటారు. కాని నేను మాత్రం ఆ కోపానికి కారణమైన వ్యక్తినే అం

ఎప్పుడూ ఇంతే — 86

శంకర్



మగువల మనసులు

టాను. అసలు సైకాలజీ మాత్రమేమిటంటే స్టిములస్ అంటే ప్రేరేపణ, రియాక్షన్ లేదా క్రియకు దారి తీస్తుంది. అంటే మనం ఎవరినైనా తిడతామనుకోండి. అది వాళ్ళలోని మెదడును ప్రేరేపిస్తుంది. దానితో వాళ్ళు మనలను తిరిగి తిడతారు. ఈ ప్రేరేపణ చిన్న పిల్లలతో కూడా బాగా వ్యక్తమవుతుంది. ఉదాహరణకు మా చెల్లెలు రాధను తీసుకుందాం. ఆమెకు మా పెంపుడు కుక్కపిల్లలన్నా చిన్న పిల్లలన్నా చాలా ఇష్టం. ఎంతో ప్రేమగా చూసుకుంటుంది. ఒకరోజు అమ్మ చిలిపి పనులుచేసే రాధను కొట్టింది. పెద్దవాళ్ళు కొట్టారు గనక వూరుకుంది. అమ్మ కొట్టిన తరువాత కోపంతో రాధ వోమూల కూర్చుంది. ఇంతలో మా కుక్కపిల్ల 'టామీ' వెళ్ళి దిగులుగా కూర్చున్న రాధ కాళ్ళు నాకింది. మరెప్పుడైనా అయితే దాన్ని ఎత్తుకుని ముద్దు పెట్టుకునేదే. కాని ఆ క్షణాన తనలో దాచుకున్న ప్రతీకార వాంఛలు చెలరేగి, ఆ కుక్కపిల్లను పట్టుకుని కొట్టింది. అది మొత్తుకుంటుంటే ఆమె కోపం తీరింది. అసలు కుక్కపిల్లని కొట్టడానికి కారణం అమ్మవల్లే ప్రేరేపణ జరిగింది. పెద్దవాళ్ళను తిరిగి కొట్టడం వీలుకాదు కనక తన కోపం ఏమీ చేయు లేని కుక్కపిల్లపైన చూపింది. అందుకే చిన్న పిల్లలను హింసించకూడదు. పెరిగి పెద్దవాళ్ళయిన తరువాత ఆ 'హింస' వాళ్ళలో పాతుకుపోయిదౌర్జన్యం పేరుతో ఇవతలకు వస్తూంటుంది.

ఆ రోజు మా ఇంటి ప్రక్కాయన ఆఫీసు నుండి అయిదు గంటలకు అలసిపోయి జిడ్డు కారుతున్న మొఖంతోవచ్చాడు. ఆయన భార్య రాగానే అందుకుంది. "చూశారా! మన బాబిగాడి కొంటెతనం. రుక్మిణమ్మగారి కొడుకును రక్తం వచ్చేట్టు కొట్టాడట. ఆవిడవచ్చి వో అరగంటదాకా చివాట్లు పెట్టింది. మీరేమో పిల్లలమీద చేయి చేసుకోవద్దంటారు. మరి వీడితో ఎలా వేగమంటారు?"

"మనవాడు ఆ అబ్బాయిని కొడుతున్నప్పుడు నువ్వేం చేస్తున్నావ్?" అడిగా డాయన.

"అడిగారూ? చేసుకుంటూనే ఉన్నాను. ప్రొద్దున్న హాయిగా ఆఫీసుకు పోతారు. మీకేం? ఇంట్లోఉన్న నాకు తెలుస్తాయి ఆ తిప్పలు. ఈ పిల్లలు వెధవ సంసారంతో వేగేకంటే, కళ్ళు మూస్తేనే నయమనిపిస్తుంది. ఎందుకొచ్చిన బాదరబందీ ఇదీ! పోనీ ఒక రోజు మీరు పిల్లల్ని కనిపెట్టుకుని ఉండకూడదూ? అప్పుడైనా మీకా చిక్కు తెలుస్తుందేమో. మాటలు చెప్పడంతో సరి కాదు. "ఇలా ఓ పావుగంట గుక్క తిప్పుకోకుండా ఉపన్యాసం దంచేస్తుందావిడ. అసలే ఆఫీసు పనితో కలిగిన చిరాకుతో ఆకలిగావున్న భర్తతో మాటా మాటా పెరిగి పెద్ద పోట్లాట అవుతుంది. రోజూ ఏదో ఒక గొడవే వాళ్ళింట్లో. ఆ కలహానికి కారణం భార్య అని చెప్పొచ్చు. భర్త భోంచేసి కులాసాగా వున్నప్పుడు చెప్పాల్సిన మాటలు చిరాకులో ఉన్నప్పుడు చెప్పడం మనస్సును బాధించడమేగాని మరొకటి కాదు. ఆ భార్యాభర్తలు తమ చిరాకు, కోపం ఒకరి మీద ఒకరు వెళ్ళబోసుకోవడమేగాని సున్నితమైన మనస్తత్వం కలిగిన తమ పిల్లలగురించి ఆలోచించరు. గృహకల్లోలాల్లో! కలహాలు విచ్ఛిన్నాల్లో పెరిగి పెద్దవుతున్న పిల్లలు, మానసిక దుర్బలత్వానికి గురవుతుంటారు. తల్లిదండ్రుల విరుద్ధ భావాలు, పోట్లాటలు పిల్లలలో నాటంతట అవే నాటుకుపోతాయి. ఎందుకంటే పిల్లలు ప్రతీ విషయాన్ని గమనిస్తారు. పిల్లలకు కొంత జ్ఞానం కలగగానే తల్లి దండ్రులు ఎప్పుడైనా ప్రేమగా సంభాషించుకోవడం విన్నా అది వారికి అసహజంగానూ, వికృతంగానూ కనిపిస్తుంది. అది వాళ్ళలో అసహ్యాన్ని కలగజేస్తుంది. కారణమేమిటంటే పోట్లాటలకే అలవాటుపడ్డ పిల్లలు, తల్లిదండ్రులు ప్రేమగా మాట్లాడడంతప్పు అనే అభిప్రాయం కలిగి ఉంటారు. ఆ వాతావరణంలో పెరిగిన వాళ్ళకు వివాహమంటే నరకకూపంగా కనిపిస్తుంది.


పిల్లలను తిట్టడమే పనిగా పెట్టుకుంటారు కొందరు తల్లులు. అంటే వాళ్ళు తమ పిల్లలని ద్వేషిస్తారనికాదు. పిల్లలకు కావాల్సింది తిండి, బట్టాఆటలు మాత్రమేకావు. పిల్లలు శారీరకంగానే కాక మానసికంగా ఎదుగుతారని ప్రతి తల్లి గుర్తించాలి. జ్ఞానం రానప్పుడు తిట్టినా ఫరవా లేదు. కాని పిల్లవాడు పెరిగి పెద్దవుతున్నప్పుడు మాత్రం ఈ తిట్లు అనేవి విషంకంటె చురుగ్గా పని చేస్తాయి. పిల్లల సున్నితమైన మనస్సును కాపాడడం తమ ముఖ్య బాధ్యతలలో ఒకటి అని ప్రతి స్త్రీ జ్ఞాపకం పెట్టుకోవాలి. సాయంకాలం ఇంటికి రాగానే పిల్లలను తిట్టడం ప్రారంభిస్తుంది. మాకు తెలిసిన ఒకావిడ "మొద్దు గాడిద! స్కూల్లో ఇంతసేపేం చేస్తున్నావురా? వెధవా నీకు బుద్ధుందా? అడ్డ గాడిదలా తిని తిరగడం నేర్చుకున్నావు. నిన్న నీకేమని చెప్పాను ఇంట్లో వనుంది పెందరాళే రారా అని చెప్పానా లేదా?" తలూపుతాడు కుర్రాడు. అప్పటికీ తన తప్పిదాన్ని గురించి విచారించడు. ఇక అంతటితో ఆగదు. తిట్లతో ఆ అబ్బాయి లేత మనస్సును ఛిద్రం చేసేదాకా వదలదు. ఇటువంటి వాతావరణంలో పెరిగిన అబ్బాయి ఆత్మగౌరవం దెబ్బ తింటుంది. ఆత్మన్యూనతాశంక ప్రబలంగా నాటుకుంటుంది. ఈ మానసిక హత్య, శారీరక హత్యకంటెతక్కువదేంకాదు.

కోపాన్ని క్షమరూపంలో వెలువరిస్తే అదెంతో ఉదాత్తంగా ఉంటుంది. తెలిసో తెలియకో చేసిన పొరపాటును భార్య క్షమించలేకపోతే అది మానవత్వపు దృష్టిలో నేరమే అవుతుంది. స్త్రీకి క్షమయే భూషణం. వోర్పును ఉపయోగించే నేర్పు ప్రతి మాటలోనూ వ్యక్తపరచాలి. భార్యగా ఇంట్లో శాంతి పెంపొందిస్తే అప్పుడు గృహమే స్వర్గసీమవుతుంది. ఇల్లాలే దేవత.

అసలు ఆడవాళ్ళు ఆగ్రహమైనా, అనుగ్రహమైనా తిన్నగా చెప్పరు. అందులోనూ మాటి పోటీగా మాట్లాడడం ఆడవాళ్ళకే చెల్లింది. అది వాళ్ళ దోషంకాదు. తర తరాలుగా అణగి మణగి ఉన్న ఉక్రోషానికి ప్రతిబింబమది కాని ఈ నాటి పోటీ మాటలు నేటి విద్యావంతులైన యువతులు కూడా మాట్లాడడం నాకు వెగటు కలిగిస్తుంది.

ఈ వ్యాసమంతా చదివిన ఒక అబ్బాయి "ఈ వ్యాసమే గనక మగవాళ్ళు వ్రాసిఉంటే మీ వనితా లోకమంతా మామీద విరుచుకు పడేది" అన్నాడు నవ్వుతూ.

శిరోజాలంకరణ



1

1. మొగలిరేకుల జడ చూడ్డాని కెంత అందంగా ఉంటుందో కుట్టుకోటం కూడా అంత తేలికే. మొదట మొగలిరేకుల్ని జడ ఆకృతిని బట్టి పెద్దా చిన్నా సైజులో 'వి' ఆకారంలో కత్తిరించాలి. తర్వాత వాటిని జడమీద పెట్టి ఒక్కొక్కదానికి టాకా పోస్తూ రావాలి. జడ మొదట్లో వెడల్పుగా ఉంటుంది కాబట్టి, అక్కడ పెద్ద ముక్క వెయ్యాలి. రాను రాను జడ ఆకృతిని బట్టి తగ్గించుకురావాలి. తల్లో నక్షత్రం ఆకారంలో మొగిలిరేకులు మడచి కుట్టుకుని మధ్యలో మరొక పెద్ద ముక్కను అలా వేసుకుంటే అందంగా ఉంటుంది.

2. మామూలుగా జడ వేసుకుని, దాన్ని ఒక అంచుమీద నిలబెట్టి గుండ్రంగా చుట్టాలి. పిన్నులు దూరిస్తే, పడిపోకుండా నిలబడుతుంది. జడ చివరికొన కనపడకుండా జాగ్రత్తగా లోపలి దూర్చాలి. జడంతా ఇంచుమించు ఒకే వెడల్పున ఉంటే బాగుంటుంది కాబట్టి పవరాలు వాడి అందమైన షేప్ తీసుకురావాలి. ఈ సిగ చుట్టూరా పువ్వులు పెట్టుకుంటే కను విందుగా ఉంటుంది.

3. జారు ముడి వేసుకునే విధంగా జుట్టును చేతికి గుండ్రంగా మెలి త్రిప్పి చివరి కొనను ఆ గుండ్రంలో నుంచి గట్టిగా ఇవతలకు లాగాలి. దాంతో బొమ్మ మధ్యలో కన్పిస్తున్న ముడి వస్తుంది. ఇవతలకు లాగిన జుట్టును ముడి చుట్టూ చుట్టి పిన్నులు దూర్చుకోవాలి. కేశ సంపద అధికంగా ఉన్నవారికే ఈ శిరోజాలంకరణ.



2

బొమ్మలు: దేవిక



3

జడ్జిగారికళ్లు అశ్రువులతో నిండిపోయాయి. "మంజులతా నన్ను క్షమించు. నావల్లనే నీకీదశపట్టింది" అని ఆయన గద్గద స్వరంతో అన్నారు. మంజులత ఎవరు? ఆమెతో ఆయనకున్న అనుబంధం............

జడ్జిగారి తీర్పు

"సాగరశ్రీ"



ఆ రోజు సాయంత్రం నేను వర్కుంతాపనిపూర్తి చేసుకొని త్వరగా ఇంటికి వెళ్లదలుచుకొన్నాను శ్రీమతి సినిమాకు వెళ్దామన్న కారణంగా. అందుకే క్లయింటుల నందరిని పంపించేసి నా రూముకు తాళము వేశాను. జడ్జిగారు ఇంటిలో లేరు. ఇల్లు వరసన్నను చూడమని నేను పోతున్నాను. 'ఏమండీ జడ్జిగారు ఉన్నారా' అని ఒక స్త్రీ గేటు తెరుచుకొని కాంపౌండ్‌లోనికి వచ్చింది.

ఆ స్త్రీ వయస్సు సుమారు నలభై అయిదు సంవత్సరాలు ఉండవచ్చు. ముఖ కవళికలు చూస్తుంటే పెద్ద కుటుంబములోని దానివలె కన్పిస్తున్నది. సాదరంగా లోనికి ఆహ్వానించాను.

"లేరండి .... అలా బయటికి పనిమీద వెళ్లారు" అన్నాను నేను.

"ఎప్పుడు వస్తారు"

"ఇంకో గంటలో రావచ్చు. మీరు వారి క్లయింటా" ఈ ప్రశ్న నాకు తెలిసే అడిగాను. కారణము లేడీ క్లయింట్సెవరూ లేరు మాకు.

"కాదు."

"అయితే జడ్జిగారు మీకు .... "అని ఆగిపోయాను.

ఆమె ఒకనిమిషం తటపటాయించిందిచెప్పటానికి. చివరకు 'బంధువులం' అంది.

నేను ఆశ్చర్యపోయాను. ఐదు సంవత్సరాల నుండి నేనుజడ్జిగారి దగ్గర పని చేస్తున్నాను. వారు తనకు బంధువులే లేరన్నారు. దానికి నిదర్శనంగా ఇంతకాలము నుండి ఒక్కరుకూడ జడ్జిగారింటికి వచ్చినట్లు లేదు. నా కాయనను చూస్తేఎంతో జాలివేసింది. నా అన్నవారు లేరుగదా యని! వారెంతో మనోవ్యాధితో బాధపడుతున్నారని తెలునుకోవటానికి నా కెంతోకాలము పట్టలేదు. అయినా ఆయన నిండుకుండలాంటి మనిషి ఎప్పుడూ లేని ధైర్యము తెచ్చుకుని తిరుగుతూ ఉండేవారు. నే నెన్నోసార్లు అడిగాను. 'మీరెందు కిట్లా మీలో బాధపడతారు. నాతో చెప్పరా' అని. ఆయన గంభీరంగా 'ఆ విషయం తప్పించి ఇంకేదైనా అడుగు చెబుతాను' అనేవారు. అటువంటివారి కీమె బంధువులం అంటుంది.

"వారొచ్చేవరకూ కూర్చుంటారా" అన్నాను.

"ఆలాగే" అంది.

"క్షమించండి. నాకు ఇంటిదగ్గర పనుంది. నేను వెళ్తున్నాను. జడ్జీగారు ఒక గంటలో రావచ్చును" అని నరసన్నను పిలిచి "నరసన్నా! జడ్జీగారి బంధువులు వచ్చారు చూడరా" అని వాడితో చెప్పి నేను వెళ్లిపోయాను.

ఆ మరునటిరోజు నేను జడ్జీగారింటికి వెళ్లాను. నాకు ఎన్నడూ కలుగనంత ఆశ్చర్యము కలిగింది. నా రూము తీసిఉంది. జడ్జీగారు నా రూములో దేనికొరకో వెదుకుతున్నారు .... ఇంత వరకు జడ్జీగారు నా రూములోనికి ఒక్కసారి కూడ రాలేదు. వారే కాగితం కావలసినను నన్నే అడిగే వారు అటువంటిది ఈరోజు నేను లేనప్పుడు నా రూములోకొచ్చి .... అంత అర్జంటు కాగితాలేమున్నాయి. అందులో ఈరోజు ఆదివారం. నేను అలాగే నిలబడిపొయ్యాను. జడ్జీగారు చిరునవ్వు నవ్వుతూ నావైపు చూసి "ఏం ఆశ్చర్యంగా ఉంది కదూ .... ఎన్నడూ లేనిది నీ రూములోకి వచ్చి నందున ,.... నిన్నటి మర్డర్ కేసుకు సంబంధిం చిన కాగితాలేవి" అన్నాడు.

నేను ఆ కాగితాలు తీసి యిచ్చాను.



ఆయన గబగబా రెండు మూడుసార్లు ఆ కేసంతా చదివారు.

ఆదుర్దాగా అటూ యిటూ తిరుగుతున్నారు. ఏమిటో భయం వారి ముఖంలో కన్పిస్తూ ఉంది. నాకేమి చెయ్యాలో తోచలేదు. ఆయన హాలులోకి నడిచాడు. నే ననుసరించాను. ఒక్కసారిగా 'రామం .... ఈ కేసు గురించి నీ అభిప్రాయం ఏమిటి' అన్నారు.

"ఏముంది సార్ ! మర్డర్. సాక్ష్యమంతా చూస్తే ముద్దాయికి మరణశిక్షే" అన్నాను నేను.

"అంతేనా !" అని నీరసంగా కుర్చీలో కూలబడి పొయ్యారు.

నాకేమీ పాలుపోవటంలేదు.

ఇంతలో నిన్నటి సాయంత్రం వచ్చిన స్త్రీ వచ్చింది.

"రండి ! రండి!" అని లోనికి ఆహ్వానించాను.

ఆమె వచ్చి కుర్చీలో కూర్చున్నది.

జడ్జీగారు ఆమె వంక ఒకసారి చూచి మళ్లీ తల దించేశారు.

"రామం ! ఎన్ని రోజులనుండో నా కథ చెప్పమంటున్నావుకదూ ! ఇప్పటి కా సమయం వచ్చింది. సావధానంగా విను" అని గద్గదస్వరంతో చెప్పసాగారు. ఆ స్త్రీ కూడా ఆలకిస్తున్నట్లు తోచింది.

అతను చెప్పినకథ:—

నేను ఆ సంవత్సరమే బి. ఎస్. సి. పాస్య్ అయ్యాను. మా అన్నయ్య విశాఖపట్నము కలక్టరు ఆఫీసులో పనిచేస్తున్నాడు. నాకు బి. ఎల్. చదవాలనిపించింది. ఎలాగూ మా అన్నయ్య విశాఖపట్నములో ఉన్నాడు గదా అని ఒకనెలరోజులు ముందుగానే విశాఖపట్నము బయలుదేరాను. మా చెల్లాయి కూడ ఇంటర్మీడియట్ విశాఖలోనే చదువుతానని గోల. ఇహ లాభము లేదనుకుని మా అమ్మను తీసుకొచ్చి విశాఖలోనే కాపురం పెట్టదలిచాము. నేను అనుకున్న ప్రకారం విశాఖపట్నము వెళ్లాను. నా కది కొత్త ప్రదేశము. వారు మాట్లాడేది తెలుగయినా నా కర్థము గావటములేదు. మా అన్నయ్యకు కలక్టరు ఆఫీసులో పని అని చెప్పాను గదూ. నాతో మాట్లాడటానికే తీరిక ఉండేదికాదు. విశాఖపట్టణంలో నాకు ఒక్కటే నచ్చింది. అదే ప్రకృతి సౌందర్యము. విశాఖపట్టణ ప్రకృతిసౌందర్యం ఎంత ఆహ్లాదకరంగా, మనోహరంగా ఉంటుందో వర్ణింపవలవిగానిది. ఆ రోజుల్లో నాకు కాస్త కవిత్వపు పిచ్చి ఉండేది. అందుచేత రోజూ లైట్‌హౌస్ కొండమీదికి వెళ్లి కాలము గడుపుతూ ఉండేవాడిని.

యధాప్రకారంగా నేను ఒకనాడు ఒక పుస్తకం కాగితాలు తీసుకుని కొండమీదికి వెళ్తున్నాను. పైనుండి నలుగురు అమ్మాయిలు దిగి వస్తున్నారు. నాకు అమ్మాయి లంటేనే మహా భయము. అందుకని నేనే ప్రక్కకు తప్పుకుని త్రోవ యిచ్చాను.

"లైట్‌హౌస్ ఎత్తు ఎంతండి" తకీమని ఒకమ్మాయి అడిగింది.

నేను తెల్లముఖము వేసుకు చూశాను. 'నన్నేనా అడిగింది' అనుకొన్నాను.

'మిమ్ములనేనండి' మరో అమ్మాయి.

"మాటలు రావేమో."

అందరూ ఒక్కసారి గొల్లుమన్నారు.

నాకు తలతీసేసినట్లయింది.

ఒక్కసారిగా 'యాభై అడుగులు' అన్నాను.

"కొండ ఎత్తు ఎంతండి" ఇంకో అమ్మాయి.

"సుమారు రెండువందల యాభై గజాలు ఉండవచ్చు."

"మెట్లు ఎన్నండి."

నాకు భలే కోప మొచ్చింది. అయినా తమాయించుకొని "ఇదుగో చూడండి. నేనేమన్నా ఫారెస్ట్స్ అండ్ హిల్స్ సూపర్‌వైజర్ ననుకొన్నారా ?" అన్నాను.

"సారి ! మీరు కాగితాలు పుస్తకాలు తీసుకొని కొండమీదికి వస్తుంటే లైట్‌హౌస్ ఆఫీసులో క్లర్కు అనుకున్నాం" అందొక అమ్మాయి.

ఉపాధ్యాయుడు:-ఒరే రామూ, సూర్యవంశం వారెవరో, మరి చంద్రవంశం వారెవరో చెప్పగలవా?

రామూ:-ఈగలను సూర్యవంశం వారని, దోమలను చంద్రవంశం వారని మా తాతయ్య చెప్పాడుసార్.

రొండ్ల వెంకటరెడ్డి (ధర్మాపురం.)

మిగతావాళ్లంతా ఒక్కసారి కిలకిల మన్నారు.

నాకు అరికాలి మంట నెత్తి కెక్కింది. వెంటనే "మీబోటి అమ్మాయిలు రోజుకు ఎంద రొస్తున్నారో లెక్క వ్రాసుకుందామని" అన్నాను. వాళ్ళు మాట్బాడకుండా దిగిపొయ్యారు.

తరువాత పది పదిహేను రోజులకు నేను యూనివర్శిటీలో ఎఫ్. ఎల్. లో జేరాను. విశాఖపట్నంలో మా అమ్మను తీసుకువచ్చి ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నాము. మా చెల్లాయి ఇంటర్మీడియేట్‌లో జేరింది.

యూనివర్శిటీ వాతావరణమంతా కొత్తగా ఉంది. అందరూ కొత్త. తెలిసినవాళ్లెవరూ లేరు. అలాగే ఒక నెలరోజులు గడిచిపోయింది. కొంతమంది స్నేహము సంపాదించాను నేను. ఒకనాడు మా స్నేహితులందరూ హార్బరు ఏరియాలో ఉన్న వెంకటేశ్వరాలయమునకు వెళ్దామన్నారు. సరే నని ఒకనాటి సాయంకాలం ఆరు గంటలకు అక్కడి కెళ్లాము.

అంతకుముందే గుడిలో ఎవరో ఉన్నారు. మేమూ లోనికి వెళ్లాము. గుడిలో...ఎవరో ముగ్గురమ్మాయిలు ఉన్నారు. వీరి నెక్కడో చూచినట్లు జ్ఞాపకం .... ఆ ! ఆరోజు కొండమీద చూచినవాళ్ళు. వారిలో ఒకమ్మాయి కళ్ళు మూసుకుని ధ్యానంతో దేవునికి నమస్కరిస్తున్నది. పూజారి హారతికొరకు లోనికి వెళ్లాడు.

వెంటనే నేనా అమ్మాయిని చూస్తూ 'శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు" అన్నాను. మా స్నేహితులంతా ఒక్కసారి గుడి ఎగిరిపోయేటట్లు నవ్వారు. అమ్మాయిల ముఖాలు ఆముదం త్రాగినట్లుగా అయిపోయాయి. అందరం బయటికి వచ్చాము.

ఇంతలో ఆ అమ్మాయి నా దగ్గరకు వచ్చి "ఏయ్ మిస్టర్ నీచెల్లెల్నెవరయినా ఈమాట లంటే నీ కెలా ఉంటుంది ?" అని కోపంగా అడిగింది.

నేను నవ్వుతూ "ఏమి ? నా చెల్లెలికి నేను పెళ్లి చెయ్యనా ?" అన్నాను.

ఈసారి మా ఫ్రెండ్స్ అంతా మరీ పెద్దగా నవ్వసాగారు.

పాపం ! ఆ అమ్మాయిలు చేసేదిలేక వెళ్లిపోయారు. మావాళ్ళు 'ఎంత ధైర్యవంతుడివిరా' అని అభినందించారు.

ఒకసారి నేను జ్వరం వచ్చి ఒక వారం రోజులు కాలేజీకి వెళ్లలేదు. వెళ్లిన రోజున ప్రొఫెసరుగారు తనను కలుసుకోమన్నారు. నాకు గుండె దడదడలాడింది. 'ఏమంటారో .... ఏమో'. సాయంత్రము అయిదు గంటలకు రూము కెళ్లాను. ప్రొఫెసరుగారు లేరు. ఇక చేసేదిలేక ప్రొఫెసరుగారింటికి వెళ్లాను.

వరండాలో ఒక యువతి కూర్చుని ఏదో చదువుకొంటూంది.

"ఏమండీ ప్రొఫెసరుగా రున్నారా."

"........"

"ఏమండి .... మిమ్మల్నే."

"లేరు" అంది నావైపు చూసి.

నేను ఒక్కసారి తత్తరపడి పొయ్యాను. ఈమె నేను వెంకటేశ్వరదేవాలయములో ఆశీర్వదించినామే.

నేను గబగబా తిరిగి రాబోతున్నాను.

"ఏయ్....మిస్టర్" ఆమె పిలిచింది. మౌనంగా నేను వెళ్లాను.

"ఆ కుర్చీమీద కూర్చోండి" యాంత్రికంగా కూర్చున్నాను.

"ఇంకెంత మందికి పెళ్లిళ్లు చేసారు ?"

మెత్తటి చెప్పుతో కొట్టినట్లయింది. నేనేమీ మాట్లాడలేదు.

"నాన్నగారితో పనేమిటి .... నా పెళ్లి సంప్రదిద్దామనా."

నేనిక వినలేకపొయ్యాను. ఈమె మా ప్రొఫెసరుగారి కూతురా. చచ్చాను. ఇహ లాభంలేదు. ఇక నేను బి. ఎల్. చదవటము అనవసరము. ఈమె ఈ విషయం తండ్రితో చెబుతుంది. నాకిక బి. ఎల్. ప్యాసయే సూచనలేమీ కనుపించటము లేదు.

నా శరీరమంతా ఒణికిపోతోంది. చెమటతో బనీను చొక్కా అన్నీ తడిసిపోతున్నాయి. నేను కుర్చీమీద కూర్చోలేక పోతున్నాను.

'ఇక్కడి కెందుకు వచ్చావ్రా దేవుడా' అంటూ

తుమిలిపోతున్నాను.

'అదేమిటి .... గాలి లేదా' అంటూ ఫాన్ వేసి వచ్చింది ఆమె

"ప్రొఫెసరుగారు ఎప్పుడు వస్తారు ?" మూతిలోనుండి వెలువడినట్లుంది నా మాట.

"అర్జంటుగా మధ్యాహ్నం ఊరికి వెళ్లారు. ఒక వారము వరకు రారు" అంది. నేను మరీ నీరసించిపోయాను.

"మేడమ్ ... ఆరో జేదో తెలియక అన్నాను. క్షమించండి. నా జీవితం మీ చేతుల్లో ఉంది"

"అరె ! అదేమిటి అట్లా మాట్లాడుతున్నారు. ఆ విషయం నే నెప్పుడో మర్చిపొయ్యాను."

"ఇదివరకు నే నెవరో తెలియక మర్చి పొయ్యారు. ఇప్పు డది కాదుగా. నా జీవితం మీ చేతుల్లో .... ఈ విషయం ప్రొఫెసరుగారి చెవిన బడితే ...."

"మీ రెవరో నాకు తెలుసు. నళిని బ్రదర్ కదూ!"

అంత నీరసంలోను ఆశ్చర్యం కలిగింది.

"నళిని మీ కెలా తెలుసు."

"మే మిద్దరం ఒకే క్లాసు. ఒకసారి మీ యింటికి వచ్చాను. అక్కడ మీ ఫోటో చూశాను."

"ఆ ! అయితే ఇదివరకే మీ తండ్రిగారితో చెప్పారన్నమాట. అందుకే కలుసుకోమన్నారు. ఇక నేను ఖాళీ" అని కుర్చీలో జారగిలపడ్డాను.

"అరె ! అలా భయపడతారేంటి ? నే నసలా విషయం ఆయనతో చెప్పలేదండీ ! కూర్చోండి. కాఫీ తీసుకు వస్తాను. మా బ్రదర్ వస్తే కాఫీ అయినా యివ్వలేదని నళిని నామీద విరుచుకు పడుతుంది" అంటూ లోనికి వెళ్ళింది.

నాకు కొంచెము ప్రాణం లేచి వచ్చినట్లయింది. ఈమె తరహా చూస్తుంటె ఈ వ్యవహారమేమీ ప్రొఫెసరు గారికి చెప్పినట్లు లేదు.

'కాఫీ ఎలాగుంది' ఆమె ప్రశ్నించింది.

'బ్రహ్మాండంగా ఉంది. మీ తృప్తి కోసము కాదుసుమా.'

'ఇంకెంతమందికి పెళ్లి చేశారు" చిరునవ్వు నవ్వుతూ అంది.

నేనేమీ సమాధానం చెప్పలేదు. కాస్సేపు కూర్చుని 'మీ పేరు' అన్నాను.

"మంజులత."

"ఏం. అలా అన్నారు."

"ఏమీ లేదండీ. రోజూ మా చెల్లి చెబు తుంది 'మా క్లాసులో మంజులత అనే అమ్మాయి ఉంది అన్నయ్యా. ఉత్తి అల్లరిపిల్ల. లెక్చరర్ని బలేగా ఏడిపిస్తుంది. ఏ క్వొశ్చన్ అడిగితే లెక్చరర్ చెప్పలేడో ఆలోచించి ఆ క్వొశ్చనే అడుగుతుంది. క్లాసులో ఎంత గోల చేస్తుందో అంతకన్న ఎది రెట్లు చదువుతుంది. క్లాసులో ఎప్పుడూ ఆమెదే ఫస్టు. అసలు ఎంతగోల ఎక్కడ నేర్చుకుందో. కాన రాకుండా బలే గోల చేస్తుందని." అయితే ఆ మంజులత మీరేనన్నమాట."

ఆమె చిరునవ్వు నవ్వుతూ "అయితే నళిని నామీద చాల చాడీలు చెప్పిందన్నమాట. రేపు దాని పని పడతా నుండండి. ఇంకేమి చెప్పిందండి.'

"ఇంకేమీ చెప్పలేదండీ" అన్నాను.

"అన్నకు తగ్గ చెల్లెలే లే. అవసరమొస్తే కాళ్ళు పట్టుకుంటారు. అవుసరం తీరిం తర్వాత జుత్తు పట్టుకుంటారు" అంది.

"నే వెడతానండి" అని లేచాను.

'సరే' నని ఆమె గేటుదాకా వచ్చి చిరునవ్వుతో సాగనంపింది.

ఆ మరుసటిరోజు ఆదివారం. కాలేజీకి సెలవు. నాకు లోపల బితుకు బితుకు మంటూనే ఉంది. మంజులత వాళ్ల నాన్నగారితో ఈ విషయం చెబుతుందేమోనని. ఆడవాళ్లను నమ్మిం దెవరు ? "క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్" నాకేమి చెయ్యాలో తోచలేదు. మనశ్శాంతికొరకు మా చెల్లాయితో క్యారమ్సు ఆడుతున్నాను.

'నళినీ' అంటూ మంజులత హఠాత్తుగా వచ్చింది.

"ఓ ! మీరా" అన్నాను నేను అప్రయత్నంగానే.

"మంజులత నీకు తెలుసేమిటి అన్నయ్యా" మా చెల్లాయి అడిగింది.

మంజులత జరిగిన కథంతా చెప్పింది. మా చెల్లాయి ఒకటే నవ్వు.

'అయితే మంజులత నాకంటె నీకే బాగా తెలుసన్నమాట' అంది.

మేమేమీ మాట్లాడలేదు.

కాస్సేపు ముగ్గురం క్యారమ్సు ఆడాము.

ఇంతలో మా చెల్లి 'మీ రాడుతుండండి. నే నిప్పుడే వస్తా' అని లోపలికి వెళ్లింది.

మంజులతను నిన్నటి విషయమే మరల అడిగాను.

'మంజులతా నా కేదో భయంగా ఉంది. మీ ఆడవాళ్లను నమ్మిం దెవరు ? మీ నాన్నతో యీ విషయం చెబుతావేమోనని భయంగా ఉంది.

"అబ్బ ! మీకింకా ఎట్లా చెప్పాలో నాకు తెలీటంలేదు. నేను చెప్పనని మీకు హామీ యిస్తు న్నానుగా."

"ఏదీ ఒట్టు వెయ్యి" అని చేయి చాచాను.

ఆమె ఠకీమని చేతిలో చెయ్యి వేసింది.

ఆ సమయంలో నాకంత ధైర్యము ఎక్కడి నుండి వచ్చిందో తెలీదు. ముందు—వెనుకా ఆలో చించలేదు. తరువాత ఏమవుతుంది అని కూడ లేదు

నేను మంజులత చేతిని విడువకుండా 'మంజూ' అంటూ ఆమె చేతిని హృదయానికి హత్తు కున్నాను.

"ఛ ! ఇదేమిటి. వదలండి. మీ చెల్లెలు చూస్తే ఏమనుకుంటుంది" అని అంది.

ఈమాట లామె మందలించినట్లుగా ఉన్నవి గాని కోపంగా అన్నట్లు లేదు.

"మా చెల్లి అప్పుడే రాదులే" అని రెండో చేతిని కూడా తీసుకున్నాను.

"మరీ అంత చొరవ పనికిరాదు... చూడవే నళినీ మీ అన్నయ్య ఏమి చేస్తున్నాడో"

"ఏమి చేస్తున్నా డేంటి" మా చెల్లి వచ్చింది. "రఫ్ నోట్సు దానిని చేసి చూడు ఎలా తప్పు అడు తున్నాడో, రెడ్‌ను కొట్టకుండా బ్లాక్‌ను కొడు తున్నాడు" అంది.

"హమ్మయ్య" అనుకొన్నాను నేను.

(జడ్జిగారు కాస్సేపు ఆగారు. మరలా మొదలు పెడుతూ) 'రామం! జాగ్రత్తగా విను. ఇప్పటికి ఒక అధ్యాయం అయింది. మరో అధ్యాయం మొదలు. ఆరోజునుండి పూర్తిగా నా దినచర్య మారిపోయింది.

ఆరోజునుండి మంజులత ప్రతిరోజూ మా యింటికి వచ్చేది. నాకు ఫిజిక్సు అర్థం గావటం లేదు చెప్పమని కూర్చునేది. నే నలాగే చెబుతుండే వాడిని. మంజులతకు ఫిజిక్సు పాఠము మా ఇంటికి రావటానికిగాను సాకు దొరికిందని తెలుసుకోటానికి నా కెన్నో రోజులు పట్టలేదు. ఎక్కువగా మా యింటిదగ్గర మంజులత నాతోనే కాలం గడిపేది. ఒకరోజు మా చెల్లి అడిగింది.

"మంజూ .... మా ఇంటికి నువ్వు నాకోసం వస్తున్నావా ? మా అన్న కోసమా" అని.

"అవును పాపం. మీ అన్నయ్యంత అందగాడు ప్రపంచంలో లేడని. ఇట్లా మాట్లాడితే రేపటి నుండి నే నసలే రాను" అంది లత.

"అదేంటి నళినీ ! అవేం మాటలు ?" అన్నాను నేను.

"అయితే ఇద్దరగా ఒకటయ్యారన్నమాట అయితే నే నెందు కిక్కడ" అంటూ లోనికి వెళ్ళింది.

మంజులత నావైపు చూసి నవ్వింది. నే నామెను అడిగాను. "ఏం! మంజూ నీ వెవరికోసము వస్తు న్నావు"

"ఏం ! మీకోసము రాకూడదా" అంది.

అంతే ! ఒక్కసారి 'మంజూ' అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నాను.

ఆ సంవత్సరమంతా ఎలా గడిచిందో నాకే తెలీ లేదు. మంజులత సాంగత్యంతో మధురంగా గడిచి పోయినవి. ఎఫ్. ఎల్. పరీక్షలు అయిపోయినవి. మా చెల్లాయి సెలవులకు మావూ రెళ్లిపోయింది. కాని నేను వెళ్లలేదు. సెలవులెంతో సరదాగా గడిచి పోయినవి.

ఆ శలవుల్లోనే మంజులత నన్ను ప్రొఫెసరు గారికి పరిచయం చేసింది తన స్నేహితురాలి బ్రదర్ నంటూ. అలా నేను ప్రొఫెసర్‌గారి కుటుంబంలో వారందరికీ ఆప్తుడ నయ్యాను.

సెలవు అనంతరము కాలేజీలు తెరిచారు. మా చెల్లి వచ్చింది. రోజులు మామూలుగానే గడు స్తున్నవి. మా చెల్లి మాత్రము మంజులతతో నా సంబంధము కొద్దిగా పసికట్ట సాగింది. కాని అడుగ లేదు. ఒకనాడు మా చెల్లి కాలేజీనుండి వచ్చి 'ఏరా అన్నయ్యా .... వదినను ఏమైనా అన్నావా! కోపంగా ఉంది' అంది

'వది నెవరు ?'

'ఎవరేమిటి ? మంజులత' అని పకాలున నవ్వింది.

నేనేమీ సమాధానం చెప్పలేదు.

మా ప్రణయం పెళ్లివరకు దారితీసింది. 'ఎట్టి పరిస్థితులలోనైనా సరే మా పెళ్లి జరిగి తీరవల్సిందే' అని నిశ్చయించుకొన్నాము. ఈ సంగతి చూచాయగా మా ప్రొఫెసరుగారి వరకూ పోయింది. ఆయన మవునంగానే ఉన్నాడు. ఆయనకు కూడ మా పెళ్లి యిష్టమేనని విశ్వయించుకొన్నాము.

జడ్జీగారి తీర్పు

ఇక మాకు పట్ట పగ్గాలు లేవు.

పరీక్షలు బాగానే వ్రాశాము. ఇక మాకు మా ఆనందానికి అవధులు లేవు. ఆ ఆనందంలో మంజూలత సర్వం నాకర్పించివేసింది. మా రిజల్ట్సు వచ్చాయి. అంతా ఫస్టు క్లాసులో ప్యాసయ్యాము. ఇంక మాకు కావలసిం దేముంది .....

పేపరులో ఎదో 'ఫారిన్ స్కాలర్‌షిప్' ప్రకటిస్తే దానికి అప్లయి చేశాను. వెంటనే వచ్చింది. నా ఆనందానికి మేరలేదు. మంజూలత నాకన్నా ఉత్సాహంగా ఉంది. ప్రొఫెసరుగారు 'అదృష్టవంతుడు' అన్నారు.

'ఫారిన్ స్కాలర్‌షిప్' వచ్చిందని ఒకవైపు ఉత్సాహంగా ఉన్నా మరొకవైపు ఎంతో దిగులుగా ఉంది మంజూలతను వదిలిపోవాలంటే. ఈ విషయంలో నాకంటే ఏంతో దిగులుగా ఉంది మంజూలత. ఏమి చెయ్యలేక ప్రతిదానికీ మౌనం వహించేది.

"ఏం, మంజూ....వెళ్లమంటావా ? నీ కిష్టం లేకపోతే వెళ్లను" అన్నాను.

సమాధానంగా రెండు కన్నీటి చుక్కలు రాల్చింది.

"మంజూ ! రెండు సంవత్సరాలేగా ఎంతసేపట్లో తిరిగి వస్తాయి ?"

"నీట ముంచినా, పాల ముంచినా మీదే భారము. పూర్తిగా మిమ్మలనే నమ్ముకున్నాను" అంటూ హృదయంపై వాలి ఎక్కి ఎక్కి ఏడువ సాగింది.

"మంజూ... ఏమిటిది ...ఎ చిన్న పిల్లకు మాదిరిగా. చిరునవ్వుతో సాగనంపాలి గాని .... నిన్ను వదిలి వెళ్లటము నాకూ ఎంతో కష్టంగా ఉంది. ఏదీ ఒక్క చిరునవ్వు. ఊ "

మంజూ లేని చిరునవ్వు తెచ్చుకుని కన్నీళ్లతో సాగనంపింది.

ఆ సంవత్సరం మంజూ, మా చెల్లి బి. ఎస్‌సి. లో చేరారు

నేను విదేశాలకు వెళ్ళిపోయాను.

తరచూ ఉత్తరం వ్రాస్తుండేవాడిని నేను మంజూలతకు. ఆమె కూడా వాటికి సమాధానం వ్రాస్తుండేది. ఒక్కసారిగా మంజూలత దగ్గర నుండి ఉత్తరాలు 'బంద్' అయిపోయినవి. ఈ హఠాత్ పరిణామానికి తట్టుకోలేక పోయాను. మా చెల్లికి వ్రాశాను. 'మంజూలత పది రోజుల నుండి కాలేజీకి రావటంలేదని' వివరాలు త్వరలో వ్రాస్తానని' వ్రాసింది.

ఆ తరువాత ఒకవారము రోజులకు మా చెల్లి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరమే నా జీవితాన్నంతా మార్చివేసింది. ఆ ఉత్తరములోని ముఖ్య విషయ మేమంటే 'మంజూలతకు పెళ్లి కాయిమ్మైందనీ, ఇంకో నాలుగు రోజుల్లో పెళ్ళనీ అంటే ఆ ఉత్తరము నాకు చేరే సమయానికి మంజూలతకు పెళ్లి అయిపోయి ఉంటుంది. నేను విశ్చేష్టుడనై కుర్చీలో కూలబడిపొయ్యాను. నోట మాటకూడ రావటంలేదు. మంజూలత...ఎందు కిట్లా చేసింది ? నేనేమి అన్యాయం చేశాను ? నాకు మాట మాత్రమైనా తెలుపలేదే ! ఇంక నేను చదివి లాభం ఏమిటి ? ఎవరికోసము. ఆరోజు నుండి పిచ్చివాణ్ణిగా తయారయ్యాను. ఎవరితో మాట్లాడేవాడిని గాదు. అలాగే కళ్లప్పగించి చూసేవాడిని. నామిత్రులు నాకు పిచ్చి పట్టిందనుకున్నారు. ఎక్కువ అయిందే కాని తగ్గలేదు. "మంజూ ! ఎందుకిలా చేశావు ? నేనేమి చేశాను ? నా కీ ఘోర శిక్ష ఎందుకు విధించావు" అంటూ ఉత్తరము వ్రాశాను. కాని సమాధానం లేదు.

ఎక్కడలేని మొండి ధైర్యము నాలో ప్రవేశించింది. కాని మంజూలతను మాత్రము మర్చిపోలేక పోతున్నాను. ఆనాటినుండి స్త్రీజాతిమీద ఒక ద్వేషం జన్మించింది. ప్రతి స్త్రీ....ఇంతేనా.... ప్రేమించినవారిని మోసం చెయ్యటము... మొదట ప్రేమించటమే బుద్ధి తక్కువ..... నేను పదు సంవత్సరాల వరకూ ఫారిన్‌నుండి రాలేదు. వచ్చి ఏంచేయను ? తర్వాత స్వదేశంపై మమకారంచేత తిరిగి వచ్చాను. పది సంవత్సరాలు ప్లీడరుగా పని చేశాను. తర్వాత జడ్జి అయ్యాను. నాకు స్త్రీ జాతిమీద కల ద్వేషం చేతనే నేను వివాహం చేసుకో లేదు. నాటికీ, నేటికీ నన్ను పీడించేది ఒక్కటే.... అది....నన్ను మంజూలత ఎందుకు నిరాకరించింది..... నాలోగల తప్పేమిటి. తప్పుంటే చెప్పవచ్చుగా.

రామం ! నాటినుండి మంజూలత నాకు కనుపించలేదు. వెదికినా ఫలితము శూన్యమే అయింది. ఆమె నా కెప్పుడు కనిపించినా నేను అడిగేది ఒకే ఒక ప్రశ్న అదే. "ఆమెకు నేనేం అన్యాయం చేశాను. నా కీ శిక్ష ఎందుకు ?" అని మాత్రమే. ఈ ప్రశ్నకు సమాధానం లభించనంతకాలం నాకు మనశ్శాంతి ఉండదు. నాలో నేను ఎంత కుమిలి పోతున్నానో ఆ భగవంతుడికే తెలియాలి. నేను విదేశాలనుండి వచ్చిన కొత్తలో ఎన్నో సంబంధాలు వచ్చినవి. కాని నాకు మనశ్శాంతి లేదు. అటువంటప్పుడు ఇంక పెళ్ళెందుకు. మా చెల్లాయి ఎన్నోవిధాల చెప్పింది. మంజూలత కాకపోతే ఆమెను మించినామె ఇంకొకతె అని. కాని నా హృదయమెలా ఒప్పుతుంది. ఆ గోలనుండి తప్పుకోవటానికే ఒకనాడు ఇంటినుండి వచ్చేశాను. కాని ఆ ఒంటరితనము మరీ బాధపెట్ట సాగింది. కాని నేనేం చెయ్యను అలా మంజూలతను గూర్చి బాధ పడటము తప్ప నే నింకేమీ చెయ్యలేకపొయ్యాను. అలాగే రోజులు గడుస్తున్నవి. కాని రామం హఠాత్తుగా .... మంజూలత, నా మంజూ నిన్ననే కన్పించింది. ఇంతటి దీనస్థితిలో ఆమెను చూస్తానని నేను కలలోకూడ అనుకోలేదు. రామం, చూడు ఆ మంజూలతే ఈమె. ఇప్పుడు నీ ఎదురుగా కూర్చున్న స్త్రీయే .... " (అని ముగించారు జడ్జిగారు).

"ఆ !" అన్నాను ఒక్కసారి నోరు తెరుచుకుని. అప్రయత్నంగా ఆమెవైపు చూశాను.

ఆమె కళ్లు అశ్రువులతో నిండిపోయాయి. చెంగుతో తుడుచుకుంటోంది.

ఇంతలో ఆమె హీనస్వరంతో "జడ్జిగారూ! ఇహ మిమ్ములను పేరుతో పిల్చే హక్కు లేదు. అది నే నెప్పుడో కోల్పోయాను. నా అంత దురదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో ఉండదు. మీ ప్రశ్నకు సమాధానం చెబుతా వినండి. ఆ పరిస్థితులలో ఎవరైనా అలాగే చేయవలసి వచ్చేదేమో. పరిస్థితుల ప్రాబల్యం అట్టిది" అని చెప్ప సాగింది.

ఆమె చెప్పినకథ

నాకు ప్రసాద్‌తో అంటే జడ్జిగారితో మొట్ట మొదటసారిగా కొండమీద పరిచయమైంది. అసలు అది పరిచయ మనటానికే వీలులేదు. ఏదో మేము నలుగురము ఉన్నాం కదా యని ఒంటరిగా ఉన్న అబ్బాయిని ఏడిపించటానికి మేము చేసుకొన్న పరిచయమే. ఆ తరువాత వారిని కోవెలలో చూచాను. ఎందుకో వారిని చూడగానే ఒక సద్భావం నాలో కలిగింది. అది ఎందుకు కలిగిందో చెప్పలేము. కాని వారు అన్న మాటలు వినగానే వారిమీద కలిగిన భావం హారతి కర్పూరంలా హరించుకుపోయింది. నాకు ఎక్కడలేని కోపము వచ్చింది. ఒంటరిగా ఒకరిద్దరమ్మాయిలు కనిపిస్తే అంత హేళనా .... తగిన ఏ శాస్తి చెయ్యా లనుకున్నాము. కాని నేనేం చెయ్యగలము.

ఆ తరువాత నేను కాలేజీలో ఇంటర్మీడియేట్‌లో చేరాను. చేరిన వారం రోజులకే నళినితో పరిచయమైంది. ఒకనాడు నేను నళిని ఇంటికి వెళ్ళాను. నే నక్కడ నళిని అన్న ఫోటోను చూచాను అత నెవరో కాదు. కోవెలలో నన్ను హేళన చేసినతనే. అతనిని గూర్చిన వివరాలన్నీ తెలుసుకున్నాను. పేరు, ఏమి చేస్తున్నది వగైరా. పాపం! నళిని కేమి తెలుసు. అన్నీ చెప్పింది.

నేను ఇంటికివచ్చి ఎంతోసేపు ఆలోచించాను. అతను ఎఫ్. ఎల్. చదువుతున్నాడు. మా ఫాదర్‌లా ప్రొఫెసరు ఈ విషయము మా ఫాదర్‌తో చెబితే అతన్ని డిస్‌మిస్ చేసెయ్యగలడు. మొట్టమొదట అలాగే చేద్దామనుకొన్నాను. కాని పాపం ! నళిని. ఆమె కింత ద్రోహమా. అమె కీ విషయం తెలిస్తే అన్నగారిని గూర్చిన వివరాలన్నీ చెప్పేదా. అప్పుడతనిని నేనేం చెయ్యగలిగేదానిని. అయినా అతన్న దానిలో అంత తప్పుకనిపించటంలేదే. ఏదోతనను హేళనచేసి నందుకు ప్రతిఫలంగా ఆ పగ తీర్చుకోడానికి అన్నాడు గాని లేకపోతే చాలా మంచివాడుగా కన్పిస్తున్నాడు. అయినా ఈ రోజుల్లో ఇదొకఫ్యాషనయిపోయింది. ఒంటరిగా పోతున్న అబ్బాయిలను అమ్మాయిలు ఏడిపించటము, అమ్మాయిలను అబ్బాయిలు ఏడిపించటము. అంతా లోక సహజము. ఇప్పు డీ విషయము నాన్నతో చెబితే అతని జీవితం వృధా అయిపోతుంది.

నేను రెండురోజుల కొకసారైనా నళిని ఇంటికి వెళ్లేదానిని. నేను ఇదివరకే చెప్పి అతనిని చూస్తే ఒక సద్భావం కలిగిందని. అది రోజురోజుకు అభిమానంగా మారజొచ్చింది. కాని ఇంతవరకు ఒకసారి కూడా అతనిని ఇంటిదగ్గర కలుసుకోలేదు.

మా ఇంటి ప్రక్కన ఫిజిక్సు లెక్చరర్ ఒకడుండేవాడు. ఆయన తమ్ము డొకడు మా కాలేజిలో బి. ఎ. చదువుతుండేవాడు. వాడు రోజూ నేను

కాలేజీకి బయలుదేరితే నా వెంబడే తయారు. నేను బయటికి వెళ్ళితే చాలు నా వెనకాలే రెడీ. నాకు మహా చిరాకేసేది. నేను మా నాన్నతో చెబుదా మనుకున్నాను ఈ విషయం. కాని పరిస్థితులు ఎలా విషమిస్తాయోనని కొన్ని రోజులు ఆగాను. తరువాత ఒక వారం రోజులకు నాకు వాడి దగ్గర నుండి ఒక ఉత్తరం వచ్చింది. "నీవే నా స్వప్న సుందరివి. నా ఊహా సుందరివి మంజా ! నీ తోడిదే లోకము. నీవు లేనిదే ఒక్క నిముషం బ్రతుక లేను. నన్ను కరుణించవా. నీ మృదుమధుర మంజుల దరహాసము నాపై ప్రసరింపజేయవా" అని ఇంకెన్నో అసభ్యపు మాటలతో నిండివుంది.

నా కోపము కట్టలు తెంచుకుని ప్రవహిస్తున్న నదిలా పొంగిపోయింది. వెంటనే ఆ ఉత్తరం మా నాన్నకు చూపించాను. ఆయన ఆ ఉత్తరం తీసుకుని ఆ లెక్చరర్‌ను అడిగాడు. ఆ లెక్చరర్ "మావాడామాత్రము ధైర్యము చేసేవాడు కాదే. ముందేదో మీ అమ్మాయే వ్రాసి ఉంటుంది. అందుకనే వాడు సమాధానం వ్రాశాడు" అన్నాడు.

మా నాన్న అవమానంతో తిరిగి వచ్చాడు నాకేమి చెయ్యాలో తోచలేదు. ఒకనాడు కాలేజీలో 'ఫంక్షన్' జరుగుతూండటమువల్ల నేను ఇంటికి ఆలస్యంగా వస్తున్నాను. టైము సుమారు తొమ్మిదయింది వీధంతా నిర్మానుష్యంగా ఉంది. వెనుక నుండి 'మంజా' అంటూ ఎవరో పట్టుకున్నారు. వెనుతిరిగి చూచాను. వాడు లెక్చరర్ తమ్ముడు. అంతే ! అప్పుడు నాకా బలము ఎలా వచ్చిందో చెప్పలేను.

'చెళ్లు' మని రెండు చెంపలూ వాయించాను కోపంతో.

బహుశ వాడీ సంఘటనను ఊహించిఉండడు. బిత్తరపోయి నిలబడ్డాడు. నేను గబగబా ఒక్క క్షణం నిలబడకుండా వెళ్లిపోయాను.

"హు ! ఉండు. నీ సంగతేదో తేలుస్తా" అన్న మాటలు వినబడ్డాయి వెనుక నుండి. నాకు చాల భయం వేసింది. ఈసారి ఒంటరిగా చూసి ఏమి చేస్తాడోనని.

కాని ఈ సంగతి మాత్రం ఇంట్లో చెప్పలేదు.

ఒకనాడు నళిని అన్నయ్య ప్రసాద్ మా ఇంటికి వచ్చాడు. నన్ను చూసి మూర్ఛపోయినంత పని చేశాడు. నేను ప్రొఫెసర్ కూతురినని తెలిసిన తరువాత అతని బాధ వర్ణనాతీతము. అతను మా యింటికి ఎందుకు వచ్చిందీ అర్థంకాలేదు. అతని బాధ చూస్తుంటే నా కెంతో నవ్వు వస్తోంది....ఒకవైపు జాలి కూడా వేసేది...కాని నే నప్పటికే నిశ్చయించుకొన్నాను ఆ విషయం ఫాదర్‌తో చెప్పవద్దని. ఆ విషయం ఆయనతో చెబితే నమ్మితేగా...

ఆ మరుసటిరోజు నళిని ఇంటికెళ్లినా మళ్లీ ప్రసాద్ ఇదే గొడవ. నమ్మకానికిగాను చేతిలో చెయ్యి వేశాను. ప్రసాద్ నా చేయి హృదయానికి హత్తుకున్నాడు....నా కది ఎలాగో అన్పించింది. పురుషస్పర్శ ఎరుగని నేను నన్ను నేను మర్చిపోయాను. ఒక విధమయిన ఆనందంలో మునిగిపోయాను.

ఇంటికి వెళ్లి ఆలోచించాను నేనేమైనా తప్పుడుపని చేస్తున్నానా అని. కాని నాకేమీ తప్పుగా కన్పించలేదే. నాకు నచ్చినవానిని నేను ఆదరిస్తాను.... గౌరవిస్తాను .. కావాలంటే ఇంకేదైనా యిస్తాను ...ప్రసాద్‌కేమి తక్కువ....అందంలోనా... చదువులోనా.

ఆరోజునుండి రోజూ నళిని ఇంటికి వెళ్ళేదానిని. ఇప్పుడు నళిని ప్రసాద్ ఇంటికి వెళ్ళటానికి సాకు మాత్రమే. ఫిజిక్సు చెప్పమని చెప్పించుకునే దానిని ప్రసాద్‌చేత. ప్రసాద్ దగ్గర కూర్చోవచ్చుననే నెపంతో....రానురాను ప్రసాద్‌ను చూడకుండా ఒక్క క్షణము కూడా ఉండలేకపోయే దానిని. ప్రసాద్ పరిస్థితి కూడా అలాగే తయారయింది....నళిని కొద్ది కొద్దిగా మా పరిస్థితి గ్రహించింది....కాని ఏమీ అనలేదు. అప్పుడప్పుడు ఆమె హాస్యంగా "వదినా" అని పిలిచేది. కాని ఆ మాటంటే నళినిమీద విరుచుకుపడేదానిని పైకి మాత్రమే....కాని మనసులో ఎంత సంతోషపడేదానినో చెప్పలేను. ఆ మాటే మరల నళిని ఎప్పుడు అంటుందా అని ఎదురుచూచే దానిని.

ప్రసాద్, నేనూ రెండు సంవత్సరాలు ఎంతో ఆనందంగా గడిపాము. మా ఆనందానికి అవధులు లేవు....వచ్చే వేసవిలోనే పెళ్లి చేసుకోవా లనుకున్నాము. పరీక్షలు అయిపోయాయి. బాగా వ్రాశాము. ఇంక కావలసిం దేముంది. కావలసినంత స్వేచ్ఛ. మా వివాహ విషయము కొద్దికొద్దిగా మా నాన్నగారికి కూడా తెలిసింది. ఆయనేమీ మాట్లాడలేదు. ఇక మా సంతోషానికి పట్టపగ్గాలు లేవు. కాలం ఎలా గడుస్తుందో కూడ మాకు తెలీటంలేదు. ఆ సంతోషంలో నా సర్వస్వం ప్రసాద్‌కు అర్పించివేశాను.

ప్రసాద్‌కు ఫారిన్ స్కాలర్‌షిప్ వచ్చినప్పుడు మేమెంత ఆనందించామో అంత విచారము కూడ తోడైంది. ఒకరిని ఒకరు విడిచి ఉండాలి గదా ! యని. ఈ విషయము తలుచుకున్నప్పుడల్లా నే నెంత ఏడ్చేదానినో చెప్పలేను. కాని ప్రసాద్‌ను "ఫారిన్" ప్రయాణం మానుకోమని అనలేను.

" 'ఫారిన్' ప్రయాణం అంటే మాటలా. ఈసారి ఛాన్సు పోతే మరలా రాదుమంజా. రెండు సంవత్సరాలు. ఇట్టే తిరిగి వస్తాయి....నీవుకూడా యిలా భయపడిపోతే ఎలా. ధైర్యంగా పంపాలి గాని" అంటూ బుజ్జగించాడు ప్రసాద్.

నేను కన్నీళ్లతోనే ప్రసాద్‌కు వీడ్కోలు యిచ్చాను.

'రామం ! జాగ్రత్తగా విను. ప్రసాద్‌గారూ! మీరు కూడా. మీ ప్రశ్నలకు సమాధానం కూడ ఇందులోనే ఉంటుంది. ఆరోజే పూర్తిగా నా అదృష్టమో. :.దురదృష్టమో కాని చెప్పలేను..,.మార్చివేసింది. కాస్త జ్వరంగా ఉంటే డాక్టరు దగ్గర కెళ్లాను. డాక్టరు పరీక్షించి చెప్పాడు.

"అమ్మా! మీరు కాలు జారారమ్మా."

నాకు అర్థం కాలేదు. "అంటే ?"

"ప్రస్తుతము మీరు గర్భవతులు."

నే నిక వినలేకపొయ్యాను. మూర్ఛ వచ్చినంత పనయింది. ఇంటికి ఎలా వచ్చానో నాకే తెలీదు. అలాగే మంచంమీద పడిపొయ్యాను.

"అయ్యో ! నా తల్లీ ! ఎంతపని చేశావే. పరువూ ప్రతిష్టా గంగలో కలిపావే" అని లబో దిబోమంటూ మా తల్లి వచ్చింది.

ఇంక ఇప్పుడెన్ని అనుకొని ఏం లాభము. చేయ గలిగిందేముంది.

నా తండ్రి నామీది (ప్రేమచేత తనలో తనే కుమిలిపోవటమే గాని నన్నేమీ అనలేదు.

నాకు తెలుసు.. ఈ గర్భము నాకు ప్రసాద్‌వల్ల వచ్చిందే నే నెంత తొందరపడ్డానో ఇప్పుడు తెలిసింది. ఎంత అవినీతి పనికి తలవంచానో ఇప్పు డర్థమయింది. ప్రసాద్ రావటానికి ఇంకా రెండు సంవత్సరాలు పడుతుంది. ఈ సంగతి అతనికి తెలియపరుస్తే .... నేను అలాగే చేద్దా మను కున్నాను. ఎప్పటికైనా ప్రసాద్ నా వాడేనని ధైర్యము నాకుంది.

మా అమ్మా—నాన్న తర్వాత విషయము ఏమిటని ఆలోచిస్తున్నారు. మా హోం డాక్టరు ఎన్నో సలహాలు యిచ్చాడు.

'ససేమిరా' నేను వాటికి ఒప్పుకోలేదు. నన్ను నమ్మి ప్రేమించిన ప్రసాద్ సంతతికి ఇంత ఘోర శిక్షా. నేను ఒప్పుకోలేదు. రెండు సంవత్సరా లాగితే ప్రసాద్ వస్తాడు. అప్పుడు మే మిద్దరం మ్యారేజి చేసుకుంటాము అని చెప్పాను.

మా అమ్మా— నాన్న నామీద ఎగిరి పడ్డారు "చేసిన నిర్వాకం చాలక ఇంకా రెండు సంవత్సరాలు ఆగుతుందట. రెండు సంవత్సరాలు. అప్పటిదాక మా తలలు ఎత్తుకు తిరుగ నవసరంలా పరువు ప్రతిష్ట ఆలోచించ నవసరంలా. వెంటనే డాక్టరు చెప్పింది చేయవలసిందే" అన్నారు.

నా ప్రాణం పోయినా సరే నేనా పనికి ఒప్పుకోనన్నాను.

మా తల్లిదండ్రులు ఈ అపనింద మాపుకోవటానికి నాకు పెళ్లి చేయటానికి సంబంధాలు వెతుకసాగారు.

నా పరిస్థితి ముందు నుయ్యి—వెనుక గొయ్యిగా తయారయింది.

నా యిల్లే నాకు ఖైదీ అయిపోయింది.

ఆ తరువాత కొన్నా రోజులకు నా పెళ్లి సుధాకరుతో జరిగిపోయింది నా యిష్టం లేకుండానే.

నేను నా ప్రసాద్‌కు ఎంతో అన్యాయం చేశాను. నన్నే సర్వస్వమని నమ్మిన వాడికి ఎంతో ద్రోహం చేశాను. కాని అది నేను చేసిందా. ఇంకెవరైనా ఆ పరిస్థితులలో ఏమి చెయ్యగలిగేవారు ? నేను రోజా ఎంత ఏడ్చేదానినో లెక్కలేదు. కాని నా గోడు వినేవారే లేకపొయ్యారు. నాలో జీవం నశించింది. ఎవరు పిల్చినా పలికేదానినే కాదు. మౌనమే అందరికీ సమాధానం. చివరికి ఏడ్చేందుకు కూడా నాలో సత్తువ లేదు.

సుధాకర్ నన్ను తీసుకువెళ్లి మద్రాసులో కాపురం పెట్టాడు. ఇదివరకూ ప్రసాద్, నేనూ అనుకొనేవాళ్లము. మద్రాస్ ఎంతో అందంగా వుంటుందని. మెరీనాబీచ్ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా వుంటుందని. ..కాని ప్రస్తుతం నేను మద్రాసులోనే వున్నాను .నాటిని చూస్తుంటేనే

(44-వ పేజీ చూడుడు)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

7-6-1961 బుధవారము మొదలు
13-6-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

క్రమక్రమంగా దైవబలం కలిసివచ్చే సమయం. పదిమందితో కలసి మెలసి పని చేయగలుగుతారు. అనేక సందర్భాలలో ఇతరులు ఆక్షేపణ స్తారేమోననే సంకోచం తొలగిపోతుంది. మనశ్శాంతి లభిస్తుంది. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. రాజకీయాలలో ఇతరులతో పోటీ ఎక్కువ అవుతుంది. మీయందు ఆదరాభిమానాలు కనపరచినా క్రియలో వెనుకకు తప్పుకొనటానికి చూస్తారు. మీ వృత్తి వ్యాపారాలలో శ్రమ ఉన్నా, గౌరవము ధన లాభము బాగుంటవి. బంధువులవల్ల ఖర్చులు పెరగగలవు. విలువగల వస్తువులు కొనకముందు కనుపించిన ఉత్సాహం తరువాత ఉండదు. ముందు ముందు మీరు చేయవలసిన పనుల గురించి ఇతరులతో ఆలోచించవలసి వస్తుంది. 9, 10 తేదులలో శుభకార్య ప్రసంగాలు, మిత్రలాభం, కార్యసిద్ధి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ అభిప్రాయాలు బాగానే ఉంటవి. కాని, ఈ సమయంలో ఎదటివారికి నచ్చచెప్పటం కష్టం. ధనవంతులసహాయంతో సమయంలో మాట దక్కించుకోగలుగుతారు. కుటుంబంలో సౌఖ్యం లభిస్తుంది. ఏ పని తలపెట్టినా తోటివారి సలహా, సహాయము లభిస్తవి. వారం రెండవ భాగంలో తలవని తలంపుగా ధనం చేతికి వస్తుంది. ఇతరుల చేతికి పోయిన వస్తువులుకాని, డబ్బుకాని తిరిగి వచ్చే అవకాశాలు తక్కువ. వ్యవహార పరిష్కారాల విషయంలో నిష్కర్షగా మాట్లాడగలుగుతారు. వృత్తి,వ్యాపారాలలో ఉద్రేకాన్ని తగ్గించుకుని కార్య సాధనకు పూనుకొనటం అవసరం. 11, 12 తేదులలో అధికారులతో ప్రసంగం, బంధువుల రాక.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మనశ్శాంతి లభిస్తుంది. స్నేహవర్గం అధికమవుతుంది. సాహసకార్యములయందు ఆసక్తి కలుగుతుంది. కాని, ప్రవేశించలేకపోతారు. ఇతరుల వద్దనుంచి రావలసిన డబ్బు సక్రమంగా చేరుతుంది. ముందువెనుకలు చూచుకోకుండా మాట్లాడటంవల్ల ఇతరుల భారం పైన వేసుకుని అవస్థ పడవలసి వస్తుంది. పిల్లలమూలంగా సుఖ సంతోషాలు లభిస్తవి. ధన సంబంధమైన ఆందోళన, చిక్కులు చాలావరకు తొలగుతవి. తరుచుగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఒకసారి అనుకున్న విషయం మరొక సమయంలో మరచిపోతూ ఉండటంవల్ల క్రొత్త కార్యక్రమాలు ఏవీ ముందుకు సాగవు. 7, 8 తేదులలో పండితులతో స్నేహం, అకస్మాద్ధనలాభం.

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు, వృషభంలో సూర్యుడు, మిథునంలో బుధుడు, కర్కాటకంలో అంగారకుడు, సింహంలో రాహువు, మకరంలో గురు, శనులు, కుంభంలో కేతువు, మీన మేష వృషభ మిథునాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

మీ మనోధైర్యమే మిమ్ములను కాపాడుతుంది. వృత్తిఉద్యోగాలలో పోటీవారు మీకు చేదామనుకున్న అపకారం దైవబలంవల్ల లాభకరంగా మారుతుంది. ధన లాభం బాగుంటుంది. దూరపు ప్రయాణం చేయవలసి వస్తుంది. దక్షిణ దిక్కునుంచి లాభ వార్తలు వింటారు. పుణ్య కార్యాలకు ఆటంకాలు వచ్చినా చివరకు చక్కగా జరుగుతవి. బంధువులవల్ల మీరు అనుకున్నంత ఉపయోగం పొందలేకపోతారు. ప్రయాణాలలో మీ ఆరోగ్యం దెబ్బ తినకుండా చూచుకొనండి. కుటుంబంలో శుభప్రదమైన సమయం. కీర్తి ప్రతిష్టలు పొందగలుగుతారు. ఉద్రేకాన్ని అణచుకొనటానికి ప్రయత్నించటం అవసరం. 9, 10 తేదులలో సంఘ కార్యాలు, మిత్రలాభం, వస్తునష్టం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

కుటుంబంలో ఖర్చులుమాత్రం అధికంగానే ఉంటవి. అందువల్ల సుఖము, సంతోషము లభిస్తవి. వ్యవహార కార్యాలలో క్రొత్త పద్ధతులను అనుసరించి పనులు పూర్తి చేసుకోవలసి వస్తుంది. విలాస వస్తువులు కొనటం నిమిత్తం మితిమీరిన ధనవ్యయం చేస్తారు. ఇతరులతో ప్రసంగించే సమయాలలో ధైర్యము, పట్టుదల చూపగలుగుతారు ముందుముందు వృత్తిలో బాగా కలిసి రాగల సూచనలు కనుపిస్తవి. ఒక పని తప్పించుకొంటే మరొక పని పైన పడుతూ ఉంటుంది. అధికారులతో ప్రసంగించటంగానీ, వ్యవహారపరిష్కారాలకు పూనుకొనటంకాని మంచిదికాదు. వ్యాపారాలవంటి పనులలో అధికంగా పెట్టుబడులు పెట్టవలసి వస్తుంది. 12, 13 తేదులలో శత్రుజయం, తూర్పు దిక్కునుంచిలాభవార్తలు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.

బంధుమిత్రులవల్ల కలిగిన చిక్కులనుంచి విముక్తి పొందగలుగుతారు. క్రొత్తవారితో స్నేహం కలుస్తుంది. అధికారులవల్ల అనుకూలత పొందగలుగుతారు. ఈ సమయంలో ఇతరులనుచూచి జాలిపడటంవల్ల అనవసరంగా అపవాదులకు గురి కావలసి వస్తుంది. పుణ్యకార్యాలయందు ఆసక్తి కలుగుతుంది. సాధారణ అభ్యంతరాలను ఎదుర్కొంటున్నా, మనోధైర్యం తగ్గదు. ఆడంబరంతో అవతలి వారిని మీ మార్గానికి త్రిప్పుకోగలుగుతారు. మీ దినసరి కార్యక్రమాలు మందంగా సాగుతవి. సంఘంలో పదిమందితోను మంచితనంతో మెలగ గలుగుతారు. ఆత్మీయులు మిమ్ములను చిన్న చూపు చూస్తారు. కాని మీ ఫలితం తగ్గదు. 7, 8 తేదులలో శుభ సంతోషాలు, ప్రయాణ సూచనలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఒకప్పుడు కాదనుకున్న వారితోనే తిరిగి కలవవలసి వస్తుంది. మీరు ప్రయత్నించిన పనులకన్నా, అప్రయత్నంగా కలసివచ్చిన పనులు బాగా లాభిస్తవి. శీఘ్రకోపాన్ని తగ్గించుకొని మిమ్ములను అనుసరించే మనుష్యులను ఆదరించడం అవసరం. దుబారాఖర్చులు చాలావరకు తగ్గుతవి. వృత్తిలో అధికారము, ఆదాయము బాగుంటవి. మీ మాట వ్యతిరేకించిన మనుష్యులు ఈ సమయంలో అనుకూలిస్తారు. గుండె, వెనుక భాగ

౨ళ సుందు బాధ కనుపించగల అవకాశాలున్నవి వసంబంధమైన ఇబ్బందులు వస్తవనే భావం తోస్తుంది కాని, దైవానుగ్రహంవల్ల చల్లగా సర్దు బాటు అవుతవి ఎల్లల మూలంగా సుఖ సంతోషాలు లభిస్తవి 9, 10 తేదులలో లాభ వార్తలు, విలువగల వస్తువులు కొంటారు

*   *   *

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీ నిర్ణయాలను మీరే కాదనవలసిన అవసరం ఏర్పడుతుంది మీ చుట్టు మిమ్ములను చికాకు కలిగించే మనుష్యులు అధికమవుతారు ఆదాయం బాగుంటుంది కాని కుటుంబంలో వచ్చే రచ్చలు మనశ్శాంతి లేకుండా చేస్తవి వృత్తి వ్యాపారాలలో ఇంతకుముందుకన్నా మేలుగా ఉంటుంది కలహాలు వస్తున్నా, పనులు ఆగవు హోదా తగ్గదు పిల్లల ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండండి బంధువులవల్ల ఖర్చులు పెరుగుతవి దూరపు ప్రయాణం చేయవలసి వస్తుంది వారాంతంలో నరముల బలహీనత, రక్తసంబంధమైన దోషాలు కనుపించవచ్చు పట్టుదలగల ఇద్దరు మనుష్యుల మధ్య మీరు నలగవలసి వస్తుంది వాహనాలు ఉపయోగించటంలో జాగ్రత్త 12, 13 తేదులలో ఆందోళన, ఉత్తర దిక్కునుంచి కష్టవార్తలు

*   *   *

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఏ విషయంలోనూ ధైర్యంతో ప్రవేశించలేరు మానుకొనటానికి బుద్ధి పుట్టదు బంధు మిత్రులు పూనుకుని సహాయం చేయటంవల్ల కొంతవరకు ఫలితం పొందగలుగుతారు ముఖ్యంగా సంప్రదించదలచుకొన్న పెద్దమనుష్యులతో కలవటానికి అవకాశం లభించదు ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సకాలంలో అందుకొనగలుగుతారు ఆందోళనపడి ఏ పనీ సాధించలేము అనే విషయాన్ని అనుభవంలో తెలుసుకోగలుగుతారు గ్రంథ విమర్శనము, సాహిత్యము మొదలయిన వాటియందు శ్రద్ధ చూపగలుగుతారు కుటుంబవిషయాలలో అప్పుడప్పుడు అసంతృప్తి కనుపిస్తూ ఉంటుంది విలాససంబంధమైన కార్యక్రమాలకు ఆటంకాలు రాగల సమయం 7, 8 తేదులలో స్థిరాస్తులవల్ల ఫలితము, బంధువులవద్దనుంచి శుభవార్త

*   *   *

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ట 1, 2 పా)

ఈ సమయంలో మీయందు ఇతరులకు సందేహం కలగకుండా ఉండాలంటే మీరు కొంతవరకు విష్కర్షగానూ, ఆడంబరంతోను ఉండటం అవసరం ఆహారవిహారాలలో జాగ్రత్తగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకొనండి మీరు ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో అందుతవి కాని, ధనసంబంధమైన ఫలితం సక్రమంగా అందదు పిల్లల ఆరోగ్యాన్నిగురించిన సమస్యలు ఆరంభం అవుతవి వ్యవహార రంగంలో మీ మాట నెగ్గుతుంది మిమ్ములను ఉత్సాహపరుస్తూ లోతుకుదింపి వెనుకనుంచి తమాషాచూచే మనుష్యులు ఉంటారు జాగ్రత్త ఏవిషయంలోను వ్రాత మూలకమైన పొరపాట్లు జరుగకుండా చూచుకొనండి "అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు" జాగ్రత్తగా ఉండండి 9, 10, 11 తేదులలో శుభకార్యాలు బంధుమిత్రుల రాక

*   *   *

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ భాద్ర 1, 2, 3 పా)

సమక్షంలో అంతా బాగానే మాట్లాడుతారు మనిషి చాటుకాగానే తప్పులు వెతకటానికి ప్రయత్నిస్తూ ఉంటారు పై అధికారులతో విరోధాలు రాకుండా చూచుకొనండి లోగడ మీరు ప్రారంభించిన ప్రయత్నాలు ఈ సమయంలో చురుకుగా జరిగి చక్కగా ఫలిస్తవి నౌకర్లమీద ఆధారపడి ఏ పనీ విడువదగిన సమయంకాదు మీ మృదుత్వాన్ని ఆధారం చేసుకుని మీమీద పెత్తనం చెలాయించటం, వీలునిబట్టి మోసం చేయటం మొదలయినవాటికి ప్రయత్నించేవారుంటారు నిబ్బరంతో కాచుకుని ఉండటం అవసరం కుటుంబంలో మీ మాట చలామణి అవుతుంది 12, 13 తేదులలో వృత్తిలో అభివృద్ధి, బంధువిరోధం, శ్రమ అధికం

*   *   *

మీనం

(పూ భాద్ర 4 పా, ఉ భాద్ర, రేవతి)

గౌరవం పెరగగల సమయం మీ శక్తి సామర్థ్యాలకు దైవబలం కలసి వస్తుంది అధికారుల వద్ద మీ మాటకు విలువ లభిస్తుంది డబ్బు మాత్రం ముందువెనుకలు చూడకుండా ఖర్చుచేయవలసి వస్తుంది ప్రయాణ కార్యక్రమాలు కొనసాగుతవి కొన్ని కారణాలవల్ల ఏవీ జరిగేటంతవరకు నమ్మలేకపోతారు ఇంతకుముందుకన్న ఆదాయం బాగుంటుంది మీవల్ల ఉపకారం పొందినవారు మీతో విరోధించగల అవకాశాలున్నవి చాలా విశేషంగా లాభించగలదనుకుని ఆశ పెట్టుకున్న సందర్భంలో ఇతరుల మోసంవల్ల భంగం ఏర్పడగల సమయం అధికారం నిమిత్తం ప్రాకులాడ తగిన సమయంకాదు. కుటుంబగౌరవం పెరుగుతుంది సంతోషం లభిస్తుంది 7, 8 తేదులలో వ్యవహార విజయం తీరుబాటులేని పనులు

ఈవారము ధరలు-

బంగారం ధర రెండవ భాగంలో బాగా పెరిగే అవక శాలున్నవి కాని, నిలవకపోవచ్చు వెండి ధర వారం మొత్తంమీద కొద్దిగా పెరుగుతుంది

పసుపు ధరలో గిరాకీ ఆరంభం అవుతుంది ప్రత్తిధర నిలకడగా ఉంటుంది నూలు ధరలో ప్రత్యేకంగా గిరాకీ కనుపించదు కాని వ్యాపారంలో చలామణీ పెరుగుతుంది

వేరుసెనగపప్పు ధర నిలకడగా ఉంటుంది మానె ధర కొద్దిగా తగ్గుతుంది నువ్వుల మానె ధరలో కొద్ది తేజీవచ్చి వారం రెండవ భాగంలో యధాస్థితికి వస్తుంది

కందుల ధరలో వచ్చిన గిరాకీ తగ్గుముఖం పడుతుంది మినుముల ధరలో గిరాకీ వస్తుంది

(బహుకొద్ది)



చిత్రకారుడు—కె. ఎస్. నటరాజన్ (పాకాల)

వాస్యావ్యవధం

రంగధామ్



స్త్రీ

బందీ
వాలు?
మేద
నైవ
అప్పి
బ
లేరా?'
లేకుడు
ఎక్కో
పిల్ల తీ రోజు
అనిపిస్తుంది
కిని
ఎప్పుడొ
అని రో
నాకతి
తరచూ
రాను ర
దా దుర
రేమా
పిల్ల


,రవైరుధ్యాలతో సృష్టిచేస్తేనేకాని, జీవితం సుఖదుఃఖాల
ఏ ...తం కాదని విధాతతలంపులయి ఉంటుంది. జానకినంసారమే
...దుకు నిదర్శనం.

...ఖరం గారియింటిముందు సాయంకాలం ...గు గంటలప్పుడు జట్కాబండి ఆగింది. ...ంచి పాతికేళ్ళ స్త్రీ, ఆరేళ్ళ పిల్లవాడూ, అమ్మాయీ దిగారు. ఆయనిది పెద్ద ...ందరగేటూ, లోపల త్రోవకి రెండు పూలచెట్లూ, మెట్లూ వరండాహాలూ ...ంచి ఖాళీగా కన్పిస్తున్నాయి.

...సించి దిగిన జానకికి "ఇంట్లో ఎవరూ ...ంచింది. జట్కావాణ్ణి పెట్టె,బెడ్డింగూ ...ని ఆడపిల్ల నెత్తుకుని గేటు తెరచుకొని ,కన్పిస్తారేమోనన్న ఆశతో చూస్తూ ... మెట్లెక్కి హాలులోకివెళ్ళి 'అమ్మా!' లోపల్నించి ఆయింటి నౌకరువచ్చి జాన ...శాడు. "అమ్మగారూ! మీరా! ...రు? పెద్దమ్మగార్ని పిలుస్తానుండండి" వెళ్ళాడు. జానకి పిల్లను దింపింది. ...ండెలు కొంతస్థాయిని వచ్చాయి. అంత ...మెకు ప్రపంచమంతా శూన్యంగానూ, ...ముకానటానికిచోటు లేనట్లుగా కన్పించి ...కు ఎవరూ సానుభూతి చూపించ ...పించింది.

...యా అప్పుడే ఇంట్లోకి పరిగెత్తి వెళ్ళి, 'అమ్మమ్మా' అంటూ ఒక పడి వయస్సు దాటి నామెను చెరోక రెక్కా పట్టుకుని తీసుకు వస్తున్నారు. జానకి కూడా లోపలికి వెళ్ళిపోయేదే— కాని జట్కావాడు పెట్టె బెడ్డింగూ హాలులో పెట్టేసి "అమ్మా! నన్ను తొందరగా పంపివెయ్యండి" అని హెచ్చరిస్తున్నాడు. జానకికి ఒక చెంప దుఃఖం వస్తోంది. వేరొక వంక పుట్టింటికి వచ్చేశానుకదా మరి పిల్లల గురించి బెంగ పడవక్కరలేదన్న సంతృప్తి వుంది.

చంటిదాన్ని చంకలో ఎత్తుకుని మనవడిని నడిపించుకుంటూ శేషమ్మగారు లోపల్నించి "ఏమే జానకీ! ఒక ఉత్తరం ముక్కైనా రాస్తే, పాలిగాడిని స్టేషనుకు పంపిద్దునుకదా. ఏంపనే ఇది?" అంటూ లోపల్నించి వచ్చింది. జానకికి తల్లిని చూడగానే ఏడుపు





వచ్చిందికాని ఆవుకొని "అమ్మా ఒక రూపాయుంటే ఇవ్వవే. జట్కావాడికి డబ్బు లివ్వాలి" అంది. శేషమ్మగారు పక్కగదిలోకివెళ్ళి పెట్టెలోంచి రూపాయి తీసుకొచ్చి జట్కావాడికిచ్చి వాణ్ణి పంపింది.

"ఎప్పుడు బండీ ఎక్కారే? తిళ్ళూ తిప్పలూ ఏమన్నావున్నాయా? లేవా? ఉండు ముందర కాఫీ పెడతాను" అని శేషమ్మగారు మనవరాల్ని దింపుతూ అంది. ఇంతలో ఆరేళ్ళ రఘు "అమ్మమ్మా, నాన్నగారే అమ్మను గట్టిగా కొట్టేసి—మీ పుట్టింటికి ఫో అని—ఇలా తోశేశారు" అని, అంటూ ఎలా తోశారో చూపించబోతుంటే జానకి "ఛీ! వెధవ నోర్మూయ్" అని కేక వేసింది. శేషమ్మగారు విభ్రాంతపోయింది. కూతురు దగ్గరగావెళ్ళి "నిజమేనా? జానకీ!" అని—తలవంచేసుకుని పెట్టెలో వలపెట్టబోతున్న జానకి చెయ్యి పట్టుకుని రెండో చేత్తో జానకి గడ్డం పట్టుకొని ఆమె ముఖం పైకెత్తింది.

జానకి మరి దుఃఖం ఆపుకోలేక పెట్టెక్రింద పెట్టేసి "అమ్మా!" అంటూ ఉవ్వెత్తున వచ్చిన దుఃఖంతో ఏడుస్తూ తల్లి గుండెల్లో ముఖం దాచేసింది. శేషమ్మగారూ కంట నీరు పెట్టింది. తల్లి ఏడుస్తోందికదా అని పిల్లలిద్దరూ కూడా ఏడవటం మొదలెట్టారు. లోపల్నించి నౌకరు పోలిగాడు పరిగెత్తుకువచ్చి వీళ్ళనిచూసి తెల్లబోతూ నిల్చున్నాడు.

శేషమ్మగారు కూతురు తల నిమురుతూ "వూరుకోమ్మా జానకీ. ముందు కాఫీ త్రాగుదువుగాని పద. పొడన్నం వుంది. పిల్లలకింత పెరుగూ అన్నం పెడ్తాను. తరువాత తొందరగా వంట చేసేస్తాను. ఒరేయ్! పోలీ. అమ్మాయి పెట్టె బెడ్డింగూ మేడ మీద పెట్టు" అని జానకినీ పిల్లల్నీ తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది

శేషమ్మగారు స్టౌ వెలిగించి కాఫీనీళ్ళు పడేసింది. పిల్లలకు కాళ్ళూ చేతులూ కడిగి వాళ్ళకు కంచాలూ పీటలూ వేసి అన్నంపెట్టి పెరుగు వేసింది. నంచుకోడానికి మాగాయి ముక్కలూ, బెల్లపు ముక్కలూ వడేసింది. ఈ లోపల మొహం కడుక్కొని, మంచి నీళ్ళు త్రాగి జానకి వంటింట్లోకి వచ్చి స్టౌదగ్గర పీట వేసుక్కూచుంది.

జానకి పరధ్యానంగా ఏదో ఆలోచిస్తున్నట్లు వుండడంచూసి శేషమ్మగారు "తల నొప్పిగా వుందేమిటే?" అని అడుగుతూ కాఫీ కలిపి ఇచ్చింది.

"అవునమ్మా. నిన్న సాయంకాలంనుంచి ఇవాళ సాయంకాలంవరకూ రైల్లో వుండడం విసుగనిపించింది. దారిలో ఎక్కడా కాఫీ దొరకదు. ఈ పిల్లలు రైల్లో చూసినదల్లా కొనమని ఒకటే గోల. రాత్రంతా నిద్రలేదు" అని తల్లీ ఇచ్చిన కాఫీ తాగడం పూర్తి చేసింది జానకి.

"మడిగట్టుకొని తొందరగా వంట చేసేస్తాను. ఈలోపల మీనాన్న వచ్చే వేళవుతుంది. సుభద్రా రాముడూ, కాలేజీలో ఏవో నాటకాలున్నాయుట. వాళ్ళు వచ్చేసరికి పదవుతుందన్నారు" అని శేషమ్మగారు పని మనిషిని కుంపట్లో బొగ్గులు వేసి ఇమ్మంది.

పిల్లలిద్దరూ అన్నం తినడం అవగానే జానకి వాళ్ళకి పెట్లోంచి మడత బట్టలుతీసిచ్చి ఆడుకోవడానికి వెళ్ళమని పంపింది. పోలిగాడు వాళ్ళిద్దర్నీ పార్కుకు తీసికెళ్ళాడు.

తల్లి మడిగట్టుకొని వంట చేస్తూ కూతుర్ని మెల్లిగా విషయాలన్నీ అడగసాగింది. జానకి వంటింట్లో పీటమీద కూర్చొని చెప్తూ, "అసలు ఈ పిల్లలిద్దరికోసం కాకపోతే ఏనుయ్యో గొయ్యో చూసుకుని చద్దును" అంది. శేషమ్మగారు కూతురు వైపు చూసి "ఏమిటే ఆ మాటలు? మేమంతా ఏమయ్యామనుకున్నావు? మీ నాన్న మొహం, నా మొహం అయినా చూడద్దా?" అని, "కొంచెం ఓర్పు పట్టు అతనే దార్లోకి వస్తాడు. ఎందుకంత నిస్పృహ?" అంది. జానకి మాట్లాడలేదు.

జానకి పరిస్థితి అయోమయంగా వుంది. జానకిని పదిహేడోఏట మేనత్త కొడుకు రామానికిచ్చి పెళ్ళి చేసారు. రామానికప్పుడు ఇరవై రెండేళ్ళు. పెళ్ళయిన సంవత్సరమే రైల్వేలో టికెట్ కలెక్టరు వుద్యోగం అయింది. ఖరగ్‌పూర్‌లో వేశారు. రామం పెద్ద చదువేమీ చదవలేదు. ఇంటర్ తప్పాడు. సోమశేఖరంగారి చెల్లెలు విమలమ్మ అతన్ని పెంచుకొంది. ఆవిడకు విజయనగరంలో రెండిళ్ళూ, ముప్ఫయి ఎకరాలభూమీ వున్నాయి. రామాన్ని అతి గారాబంగా పెంచిందిది పెద్ద చదువు చెప్పిద్దామని ప్రయత్నించింది గాని రామానికి అబ్బలేదు. రామం సినిమాలకీ, సిగరెట్లకీ, స్నేహితులకీ విపరీతంగా డబ్బు ఖర్చు పెట్టేవాడు చెడు సావాసాలుబట్టి చెడిపోతున్నాడనీ, ఉద్యోగంలో చేరితే కొంత బాధ్యత తెలుస్తుందనీ, సోమశేఖరంగారే తెలిసిన వాళ్ళద్వారా రామానికి ఉద్యోగం వేయించారు. రామం తండ్రి అతని చిన్నతనంలోనే గతించాడు.

చెల్లెలిమీద అభిమానంవల్ల రామానికి తన పెద్ద కూతురు జానకినిచ్చి పెళ్ళి చేసారు ఆయన. రామానికి ఈ పెళ్ళి ఇష్టంలేదు. జానకి అంత అందమైనదికాదు. ముందు అసలు పెళ్ళి చేసుకోనని భీష్మించుకు కూచున్నాడు. కాని తల్లి కంటనీరు పెట్టుకొని మేనరికం చేసుకోమని బ్రతిమాలింది. రెండు రోజులు అన్నమైనా ముట్టకుండా ఏడుస్తూ కూచుంది. పెద్దలంతా కూడా రామాన్ని మరీ మరీ బలవంతపెట్టారు. పైగా మామయ్యంటే రామానికి కొంత గౌరవం భయం కూడా వున్నాయి. సోమశేఖరంగారికి, రామానికి ఈ పెళ్ళి ఇష్టం లేదని తెలుసు. అయినా చెల్లెలు బలవంతం చెయ్యడం వల్లా, పెళ్ళయాక వాడే ఇష్టపడతాడులే అనీ, తను వాడిని సరిదిద్దుకోగలననే ధైర్యంచేతా అతనికి పిల్లనిచ్చారు.

పెళ్ళయిన దగ్గరనుంచీ రామం జానకిని నిరసనగానే చూశాడు. బావను పెళ్ళి చేసుకున్నాను కదా అని జానకి ఎంతో ముచ్చట పడింది. తన తెలివి తేటలన్నీ ఉపయోగించి అతన్ని సుఖపెడదామని చూసింది. కొన్నాళ్ళు రామం బాగానే వుండేవాడు. కాని అతనిది విపరీతమైన కోప స్వభావం, ఇంట్లో తన అలవాట్లకీ అభిరుచులకీ ఏమాత్రం తేడా వచ్చినా నానాహంగామా చేసేవాడు. పెళ్ళి చేసుకున్నానుకదా అని జానకితో కాపురం చెయ్యడం తప్ప, ఏనాడూ అతనికి ఆమెయందు ప్రేమగాని అప్యాయతగాని లేవు. జానకి అతనితో నానా చిక్కులూ పడుతూ ఈ ఏడేళ్ళు గడిపింది. ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. రఘు, శ్యామలా.

కాలం గడచినకొద్దీ జానకీ, రామంల మధ్య నున్న దూరం పెద్దదవసాగింది. ఉద్యోగం చేస్తూండడం వల్లా, పెద్దవాళ్ళెవరూ దగ్గరలేకపోవడంవల్లా రామం అలవాట్లన్నీ బాగా విజృంభించాయి. పేకాటంటే అతనికి విపరీతమైన పిచ్చి. జీతమంతా పేకాటకే సరిపోయేది. ఇంటికి దమ్మిడీ ఇచ్చేవాడు కాదు. విమలమ్మగారు కొంత డబ్బు పంపేది. ఆమె విజయనగరం దగ్గర చిన్న పల్లెటూరులో భూములు చూసుకుంటూ కాపురముండేది. సోమశేఖరంగారు కూతుర్ని కాపరానికి పంపేటప్పుడు సంసారానికి కావలసినవన్నీ ఇచ్చి పంపేవాడు. జానకి వీటితో కాలక్షేపం చేయవలసిందేకాని, రామం ఏమీ ఇవ్వక పోవడమేకాక, ఎప్పుడైనా జానకి అతన్ని డబ్బడిగితే జానకిని చావగొట్టేవాడు. జానకి సంసార జీవితం దుఃఖమయపూరితంగా పరిణమించింది.

రామానికి తన జీతం ఎంతమాత్రం సరిపోయేది కాదు. తల్లి తనకు చేయించిన వుంగరాలు అమ్మేశాడు. మామగారిచ్చిన రాలీ సైకిలూ, బంగారపు చెయిన్‌తోవున్న రిష్టువాచీ అమ్మేశాడు. పేకాటలో ఒక్కొక్కసారి జీతమంతా ఓడిపోయేవాడు. రెండుసార్లు రైల్వే డబ్బు కూడా ఓడిపోవడం వెంటనే తల్లికి వైరిచ్చి తెప్పించి ఉద్యోగం నిలబెట్టుకోవడం జరిగింది. జానకివంటిమీదనున్న సుమారు ఏభై తులాల బంగారం కర్పూరంలా వెలిగించి ఆర్పేశాడు. ఇంకా తండ్రికి రాసి తెప్పించమనేవాడు జానకిని. తండ్రి కేవలం కలెక్టరాఫీసులో హెడ్‌క్లార్కు మాత్రమేననీ, ఆయన పరిస్థితి ఏమంత ఎక్కువది కాదనీ, పైగా ఎంత తెప్పించినా పేకాటకి తగలెయ్యడమేకాని సవ్యమైన ఖర్చుకాదుగదా అని జానకి తండ్రికి రాయడానికిష్టపడేదికాదు.

అయినా చంటిపిల్లల పాల డబ్బాల కోసమనీ, తన చీరల కోసమనీ, సంసారం కోసమనీ తలితండ్రుల దగ్గర్నుంచి తెప్పిస్తూనే వుండేది. జానకి ఎన్ని చేసినా రామానికి తృప్తి వుండేదికాదు. అసలు జానకి అంటేనే తనకి ఇష్టంలేదు. తనని తల్లీ మేనమామా బలవంతంపెట్టి జానకిని ముడిపెట్టారు కాబట్టే వాళ్ళమీద క్రోధమంతా జానకి మీద చూపించాడు. రోజుల తరబడి ఇంటికి వచ్చేవాడుకాదు. ఇరుగు పొరుగు వాళ్ళని మంచి చేసుకొని జానకి కాలం గడిపేది. వాళ్ళ ద్వారా భర్త పేకాటలో డబ్బు తగలేస్తున్నాడని విని విచారించేది.

ఒక్కొక్కప్పుడు ఎందులోనన్నా దూకి చద్దామనుకొనేది జానకి. కాని కాపురానికి వచ్చిన ఏడే ఒక మగబిడ్డని కనడం మళ్ళీ రెండేళ్ళకి ఒక ఆడబిడ్డ కలగడంవల్ల, పిల్లల్ని చూస్తూ దేనికీ తెగించలేక పోయేది.

ఇన్నాళ్ళూ రామానికి పేకాటా, సిగరెట్లూ మాత్రమే వుండేవి. ఇప్పుడు వేశ్యా సాంగత్యం కూడా అలవాటయింది. ఒక పతితకు పూర్తిగా పోషణ భారం వహించి ఆమెకు నెలకూ వందకు

ష్టగా ఇచ్చేవాడు. ఆమె సాంగత్యం లభించిన దగ్గర్నుంచీ భార్యను మరీ హింసించ నారంభించాడు. నాలుగైదు రోజుల కొకసారి ఇంటికి రా నారంభించాడు.

ఒకనాడు జానకికి ఈ సంగతి పొరుగువారి ద్వారా తెలిసింది. గుండెల్లో రంపపుకోతలాంటి ఈ వార్త విని జానకి ఎంతో బాధ పడింది. రెండు రోజుల తరువాత రామం ఇంటికి వచ్చాడు. జానకిని డబ్బేమన్నావుంటే ఇమ్మన్నాడు. అప్పటికి మూడు పూటల్నించి జానకి పస్తుంది. తన దగ్గర ఏమీ లేదని చెప్పింది. అమ్మటానికి గూడా ఆమెవద్ద నగలేమీలేవు. కూతురు శ్యామలకు వాళ్ళ నాయనమ్మ చేయించిన వస్తువులు తీసిమ్మన్నాడు జానకి వప్పుకోలేదు. రామానికి కోపంవచ్చి జానకిని చావగొట్టి పుట్టింటికి పొమ్మన్నాడు. దగ్గరుండి రైలెక్కించేశాడు. ఇంట్లో జానకి కూడా లేకపోతే తన విహారానికి అడ్డుండదని సంతోషించాడు.

జానకి సగం చచ్చి పుట్టింటికి వచ్చింది. ఆమెకు ఎంతో పౌరుషంవుంది. ఏమైనాసరే రామం దగ్గరే వుందామనుకొంది. ఆమె భర్త ఎన్ని హింసలు పెట్టినా అతన్నే ఆరాధించే వ్యక్తులలో ఒకతి. లోకంలో దుష్ప్రవర్తనతో తిరిగే పురుషునికి సుగుణవంతురాలైన భార్య లభించడం భార్యను అధికంగా ప్రేమించేవారికి గయ్యాళి భార్య దొరకడం, భగవంతుడిలీల. పరస్పర వైరుధ్యాలతో సృష్టి చేస్తేనేకాని, జీవితం సుఖ దుఃఖాల సమ్మిశ్రితం కాదని, విధాత తలంపు అయివుంటుంది. జానకి పిల్లల్ని వస్తువులు పడుకోబెట్టడం ఇష్టంలేక పుట్టింటికి వచ్చింది.

సోమశేఖరంగారు రాత్రి భోజనం చేస్తూ, రామం సంగతంతా విన్నారు. కూతురు పడుతున్న బాధ చూసి ఆయన హృదయం విలవిల కొట్టుకు పోయింది. రామం దుష్ప్రవర్తన గురించి ఆయన ఇదివరకే విన్నారు. కూతుర్ని హింస పెడుతున్నాడని కూడా తెలుసు. జానకిమీద ఆయనకు చాలా మక్కువ. రామం వివాహమయ్యాక దారి కొస్తాడన్న ఆశ నిరాశ అయింది.

కర్తవ్యం ఆలోచిస్తున్నారు శ్రీసోమశేఖరంగారు.

"మీరు ఇలా నాన్చబట్టే అతను ఆటలు అలా సాగిస్తున్నాడు. వెళ్ళి గట్టిగా బుద్ధిచెప్పి రాకూడదూ. మేనల్లుడు ఫరవాలేదు. బాగుపడతాడు, అని పిల్ల గొంతుక కోశారు. పరాయి సంబంధమైతే లక్షణంగా కాపురం చేసుకుంటూ వుండేది" అంది శేషమ్మగారు తన కడుపులో మంట భర్త ముందర వెలిబుచ్చుతూ.

సోమశేఖరంగారు "వీడిలా తయారవుతాడని నేను కలగన్నానా? సరేలే. నువ్వన్నదే చేస్తాను. సెలవుపెట్టి వెళ్ళి వీడి సంగతేదో కనుక్కొస్తాను. అమ్మాయిని దిగులు పెట్టుకోవద్దను. చెప్పినట్లు వింటాడా సరేసరి. లేకపోతే వాడు నాకు అల్లుడూ కాడు, వాడికి నేను మామనూకాను" అన్నారు.

సాధారణంగా పరుషంగా మాట్లాడే స్వభావం కాదు సోమశేఖరంగారిది. ఆయన కార్యవాది. రామం సంగతి ఆయనకు తెలుసు. పెద్దవాళ్ళు కేకలేస్తే వినే రోజులు ఏనాడో రామానికి గడిచిపోయాయి. ఇప్పుడు అతను తనకి ఎదురు తిరగవచ్చు కూడాను. అయినా తన కర్తవ్యం నెరవేర్చుకోవాలి. నయాన్నా భయాన్నా చెప్పి చూద్దామనీ, వినకపోతే కూతుర్ని తన దగ్గరే వుంచుకుందామనీ ఆయన నిశ్చయించుకున్నాడు

భార్య వెళ్ళిపోయిన దగ్గర్నుంచీ రామం పేకాట జోరుగా సాగించాడు. రోజూ తను ఇంటికి వెళ్ళేటప్పటికి జానకి మొహం కనిపిస్తే అతనికి చిరాకూ అసహ్యమూ వేస్తూండేది. పైగా పిల్లలగోల ఒకటి. తను పెళ్ళి చేసుకున్నప్పుడు పెళ్ళివల్ల ఇన్ని ఇబ్బందులు వస్తాయని తెలిసివుంటే పెళ్ళే చేసుకునేవాడుకాదు.

వారం పదిరోజులు ఏ చీకూ చింతా లేకుండా గడిపాడు. రామం. ఒకనాడు మామూలుగా చెకింగ్ చేస్తూ, మెయిలులో ఫస్టుక్లాసులో ఎక్కాడు. ఒక పెద్ద వుద్యోగస్థుడూ అతని భార్యా పిల్లలిద్దరూ—రఘూ, శ్యామలా ఈడువాళ్ళు—అందులో ప్రయాణం చేస్తున్నారు.

తండ్రి పిల్లలిద్దర్నీ చెరోప్రక్కా కూచోబెట్టుకొని, ఏదో బొమ్మల పుస్తకం చూపిస్తూ, మంచి మంచి కథలు చెప్తున్నాడు. పిల్లలు ఆయన్ని ఏవేవో ప్రశ్నలు వేస్తున్నారు. మధ్య మధ్య భార్య కూడా కలుగజేసుకొని వాళ్ళకు బోధపరుస్తోంది. తరువాత స్టేషను రావడానికి చాలా ఆలస్యం వుండడంవల్ల రామం కూడా కూర్చొని వాళ్ళ మాటలు వింటున్నాడు.

పిల్లలకు అర్థమయ్యేట్టు తండ్రి ప్రేమతో, అభిమానంతో బోధిస్తున్నాడు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా అన్నీ అడిగి తెలుసుకుంటున్నారు. తల్లి మొహంలో తృప్తీ ఆనందం తొణికిసలాడుతున్నాయి. మొత్తంమీద ఆ సంసారం, ప్రేమా, సౌఖ్యం, సంతోషాలతో నిండివుంది.

రామం వాళ్ళను చూస్తూ ఏదో తప్పుచేసినవాడిలా బాధపడ్డాడు. తనకీ భార్యాపిల్లలూవున్నారు. తను ఏనాడూ వాళ్ళతో ఆప్యాయంగా మాట్లాడలేదు. వాళ్ళకు ఏనాడూ ఏమీచెప్పలేదు. ఎదురుగుండావున్న పిల్లలు వేసే ప్రశ్నలూ, వాళ్ళవూహలూ ముద్దుగావున్నాయి. వాళ్ళవయస్సు చిన్నదైనా ఎంతో విజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు. తను కూడా శ్రద్ధ తీసుకుంటే తన పిల్లలు కూడా అంత చురుకైనవాళ్ళెందుకు కాలేరు అనిపించింది రామానికి.

ప్రక్క స్టేషనులో దిగి రామం ఇంకొక పెట్టెలోకి వెళ్ళిపోయాడు.

మరునాడు రామం ఇంటికివెళ్ళి ఇల్లంతా నానా చికాకుగా, చిందర వందరగా వుందని అన్నీ తుడిపించి సర్దుతున్నాడు జానకి అన్నీ శుభ్రంగా, పద్ధతిగా వుంచేది. కాని జానకి వెళ్ళిన దగ్గర్నుంచి తగిన శ్రద్ధలేక ఇంటినిండా సిగరెట్టు పీకలూ, చెత్తా చెదారం పడివుంది. జానకి అంటే రామానికి చిరాకు. అందుకని ఆమె ఏంచేసినా అతనికి నచ్చేది కాదు. తను తన్ని పంపేసిన తరువాత జానకి మరి రాదనుకున్నాడు. హాయిగా వంటరిగా వుందామని అనుకున్నాడు.

వీధిలో బండి ఆగిన చప్పుడైంది. బండిలోంచి సోమశేఖరంగారూ, జానకీ పిల్లలూ దిగారు. రామానికి వాళ్ళను చూడగానే ఒళ్ళు మండిపోయింది. మామయ్యే స్వయంగా వచ్చాడన్న మాట! సామానులోపల పెట్టిస్తూ, ఆయన రామాన్ని "కులాసాగా వున్నావా?" అని పలకరించారు. రామం వున్నానని జవాబిచ్చాడు. రామానికి మామయ్యంటే వున్న గౌరవం వల్ల, మనస్సులో ఇష్టం లేకపోయినా, కొంతవరకైనా ఇంట్లో అందరితో కలిసి మెలిసి తిరగవలసి వచ్చింది.

వెంటనే విషయాన్ని కదపడం మంచిదికాదని సోమశేఖరంగారు రెండు రోజులు అల్లుడితో మామూలు విషయాలు మాత్రమే మాట్లాడారు. రామం కూడా డ్యూటికి వెళ్తూ వస్తూండడంవల్ల ఆయనతో ఎక్కువ కాలం గడపడానికి అవకాశం లేకపోయింది.

నాలుగో రోజున రాత్రి భోం చేస్తూ సోమశేఖరంగారు మెల్లిగా ప్రస్తావించారు. "ఒరేయ్ నీకు వస్తున్న జీతం నీకు చాలనట్లుగా కనిపిస్తోంది. నీకింత ఖర్చు ఎందుకురా?" అని అడిగారు. రామం కళ్ళల్లో నిప్పులు కురుసాయి. పెళ్ళాం వేపు చూశాడు. జానకి తలవంచుకొని వడ్డిస్తోంది.

"నాకు తగిన ఖర్చు నాకుందిలే మామయ్యా"

"ఉన్నట్టు తెలుస్తూనేవుంది. ఒరేయ్ మనం మధ్యతరగతి సంసారులంరా! ఇలా ఖర్చుచేస్తే ఎంతెంత ఆస్తులైనా ఎన్నాళ్ళొస్తాయి? మీ అమ్మ దగ్గరేమైనా పెద్ద మూట వుందనుకుంటున్నావేమో? నిన్ను పెంచి పెద్దవాణ్ణి చేసేటప్పటికి ఆస్తంతా అప్పుకు సరిపోయేట్టుంది. నువ్వు నీ జీతాన్ని, ఇంట్లోవున్న బంగారాన్నంతా తగలేస్తున్నావు. దీనివల్ల ప్రయోజనమేమిటో ఏనాడైనా ఆలోచించావా? నలుగురిలో నీ కుటుంబం ఎంత అప్రతిష్ఠపాలయిందో తెలుసుకున్నావా? ధర్మరాజంతటివాడు జూదమాడి అష్ట కష్టాలపాలయ్యాడు. నైతిక బలం వుండబట్టి మళ్ళీ పైకి రాగలిగాడు. అతను చేసిన పొరపాటుకి ఎంత మంది బాధపడవలసివచ్చిందో చూడు! నువ్వు ఏదైనా పొరపాటుచేస్తే నీతోబాటు నీ భార్యా బిడ్డలు కూడా బాధ పడాలి."

రామానికి ఈ మాటలు వింటుంటే విపరీతమైన కోపం వచ్చింది. తనను ఇంతవరకు ఏవరూ ఈ విధంగా అనలేదు. తన వ్యవహారమంతా మామయ్యకు తెలిసినట్లుంది. తను ఇంక జడవ నవసరం లేదు. నిర్మొహమాటంగా తనకీ పెళ్ళాం బిడ్డలు అక్కర లేదనీ, తీసుకుపొమ్మనీ చెప్దామనివుంది. కాని అంత గట్టిగా చెప్పడం అనవసరం అనుకున్నాడు. సోమశేఖరంగారి మాటలకు జవాబివ్వడం ఇష్టంలేక వూరుకొన్నాడు.

సోమశేఖరంగారు జీవితంలోని ఒడుదుడుకుల గురించి చెప్పారు. వ్యసనాలవల్ల వ్యక్తులు ఎలా పాడైపోతారో వుదాహరణలతో సహా బోధ పరచారు. రామం ఏమీ జవాబివ్వలేదు. తను చెప్పే మాటలు అతనిమీద పని చేస్తున్నాయో లేదో సోమశేఖరంగారు తెలుసుకోలేకపోయారు. అందుకని "ఏమీ మాట్లాడవేంరా? నీ వుద్దేశమేమిటో చెప్పు" అన్నారు.

రామం "నే నెలా నడుచుకోవాలో నాకు తెలుసు. నా నడత నచ్చనివాళ్ళు నా దగ్గర వుండక్కరలేదు.

(45 వ పేజి చూడండి)



జూల్స్ వెర్న్ నవల

80 రోజులలో భూప్రదక్షిణం

ఆ సాయంకాలమే రైలు హుటాహుటిన ముందుకుసాగి నోర్ట్ శాండర్స్‌దాటి, చెయెన్‌కనుమ గుండాపోయి ఇవాన్స్ కనుమ చేరుకుంది. ఇక్కడకు వచ్చేసరికి రైలు సముద్ర మట్టంమీద 8091 అడుగుల ఎత్తుకు ఎక్కింది. ఈ రైలు దారిలో అగ్రస్థానం ఇదే. ఇక్కడనుండి ఇక అట్లాంటిక్ కోస్తాకుదిగి పోవడమే.

శాన్‌ఫ్రాన్సిస్కోనుండి ఇప్పటికి 1382 మైళ్ళ దూరం వచ్చినది రైలు. మూడు పగళ్ళు మూడు రాత్రులు పట్టింది. మిగిలినది నాలుగు పగళ్ళూ నాలుగు రాత్రులూను. అవాంతరాలేవీ లేకపోతే ఈ లెక్కని న్యూయార్కు సకాలంలో చేరడం సాధ్యమే. ఇంతవరకూ ఫిలియాస్‌ఫాగ్ ప్రయాణ కాలమానంలో తగులూ లేదు మిగులూ లేదు.

మర్నాడు ఉదయం 9 గంటలకు నార్త్ ప్లాట్ స్టేషన్‌కు చేరుకున్నారు. రైలు బాట ఒకటవ అక్షాంశం దాటింది.

ఫిలియాస్‌ఫాగ్ అతని 'సహచరుడు' ఫిక్స్ ఆట కొనసాగించారు. ప్రయాణం తెగ సాగుతోందని గాని, ఇంతదూరం ఏమిటనిగాని అతనుగాని, ఇతను గాని ఆఖరుకు "గుడ్డివాడు"గాని విసుక్కోలేదు మాట వరసకి కూడా ఆరంభంలో ఫిక్స్ నాలుగైదు గినీలు గెలుచుకున్నాడు. ఇంకో నాలుగైదాటలలో అవి ఫాగ్ చేతికి ఫిరాయింపైపోతాయి

ఈపూట ఆట మరీ వాటంగా ఉంది ఫాగ్‌కు. తురుఫు ముక్కలుమంచిరోజుల్లా కలిసి వస్తున్నాయి. ఒక ఆటలో ఫాగ్ సాహసంతో ఒక ఎత్తు వేసి, ఇస్పేటు ముక్క ఆడబోయాడు

"నన్నడిగితే డైమను ఆడమంటాను"

ఆడుతున్న ముగ్గురూ తలలు పైకెత్తి చూశారు. వాళ్ళ పక్కగా ఒక కొత్త ఆసామి నిలబడి ఉన్నాడు. ఎరిగున్న ముఖమే—కర్నల్ స్టాంప్ ప్రాక్టర్ తాలూకుది. క్షణంలో ఫాగ్ అతన్నీ, అతను ఇతన్నీ గుర్తుపట్టడం జరిగిపోయింది.

నువ్వా! మొన్న తగిలిన ఇంగ్లీషువాడివికదూ. ఇస్పేటు ఆడబోయావుకదూ?" అన్నాడు కర్నల్ ప్రాక్టర్.

"అదే ఆడుతున్నాను కూడా" అంటూ ఫాగ్ ఇస్పేట్ పది ముక్క వేశాడు.

"డైమనాడమని చెప్పడంలేదూ. నాకేం నచ్చలేదు నీ వరస" అన్నాడు కర్నల్ చిరాగ్గా. ఆ పూపు

ఎస్. పార్థసారథి

లోనే ముందుకు వంగి "నీ కసలు ఈ ఆట సంగతి బొత్తిగా కొరకుడు పళ్ళేదు" అంటూ ఆ ముక్క తీసివేయబోయాడు.

"ఇంకో ఆట అయితే ఇంకా బాగా ఆడగలనేమో? అంటూ లేచి నిలబడ్డాడు ఫాగ్.

"చావ గలవాడివైతే ఆడవోయ్—జాన్ బుల్ బిడ్డడా" అన్నాడు అమెరికన్ మొరటుగా—కయ్యానికి కాలు దువ్వి కవ్విస్తూ.

అయూదా పై ప్రాణాలు పైకి ఎగిరిపోయాయి. భయపడ్డంతా అయింది. జరగబోయేది తలుచుకునేసరికి ఆమెకు భయంతో ఒళ్ళు జలదరించింది. గుండె ఉధృతంగా కొట్టుకోసాగింది. అప్రయత్నంగా ఫాగ్ చెయ్యి పట్టుకుని వారించబోయింది. ఫాగ్ మృదువుగా పట్టు విడిపించికొని ఆమె ప్రయత్నాన్ని వారించాడు. పాస్పార్తు పిడికిళ్ళు బిగించి ముక్కుపుటా లెగరేస్తు ఏ క్షణాన ఈ కర్నల్‌మీదికి దూకుతాడో అన్నట్టున్నాడు. కర్నల్ కూడా అదే ధోరణిలో ఫాగ్‌ను చూస్తున్నాడు. డిటెక్టివ్ ఫిక్స్ లేచి కర్నల్ దగ్గరకు వచ్చాడు.

"నా సంగతి మరచిపోయినట్టున్నారు. నన్ను అవమానించడమేకాక, కొట్టారు కూడాను" అన్నాడు.

ఫాగ్ అతన్ని వారించాడు.

"మిస్టర్ ఫిక్స్ మన్నించండి. మీ రిందులో కలగజేసుకోవద్దు. ఇది పూర్తిగా నా గొడవ. నేను ఇస్పేటు ఆడడం తప్పు అని మళ్ళీ కొత్తగా ఇపుడు అవమానించాడు నన్ను. అంచేత అదే నేను తేల్చుకోవాలి" అన్నాడు.

"నిరభ్యంతరంగా. ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే దాంతో" అన్నాడు. అమెరికన్ కర్నల్, తిక్కగా.

అయుదా ఫిక్స్‌లు ఫాగ్‌ని ఆపడానికి ప్రయత్నించారుగాని లాభం లేకపోయింది. పాస్పార్తు కర్నల్ మీదికి దూకబోయాడుగాని యజమాని వద్దని కనుసైగతో ఆజ్ఞాపించాడు. పెట్టె అవతలికి బయల్దేరాడు ఫాగ్. కర్నల్ ప్రాక్టర్ అతని వెనక వెళ్ళాడు. ప్లాట్‌ఫారంమీదికి వెళ్ళి ఆగారిద్దరు

"అయ్యా ఒక్క సంగతి. నేను తొందరగా యూరప్ వెళ్ళాలి. మధ్యలో ఇపుడు ఏ కాస్త ఆలస్యం అయినా అవతల నాకు చాలా నష్టం వస్తుంది" అన్నాడు ఫాగ్.

"బాగుంది. రానిండి. వస్తే నాకేమిటి మధ్య"

"అయ్యా శాన్‌ఫ్రాన్సిస్కోలో మనం కలుసుకున్నప్పుడు మీకు మనవి చేశాను—యూరప్‌వెళ్ళి అక్కడ పని చూసుకున్నాక తిరిగి ఈదేశంవచ్చి మిమ్మల్ని కలుసుకుంటానని" అన్నాడు ఫాగ్

కుర్యాదగా.

"నిజం?"

"ఆరు నెలలలో మనం కలుసుకుందాం మీకే వేదీ వీలో మీరే చెప్పండి"

"ఏం ఆరు నెలలేం—ఆరేళ్ళనరాదూ?"

"ఆరు నెలలు అంటున్నానుగదా. అన్నమాట ప్రకారం వేళ తప్పక కలుసుకుంటాను"

"తప్పించుకోడానికి ఎత్తులు. . అదేంకుదరదు. అయితే గియితే ఇపుడు ఈ పళంగా కావాలి. కాకపోతే అక్కర్లేదు" అన్నాడు ప్రాక్టర్ ఉద్రేకగాం.

"అయితేసరే. అలాగే కానీండి. మీరు వెళ్లేది ఎక్కడికి—న్యూయార్కా?"

"కాదు"

"షికాగోవా?"

"కాదు"

"ఒమాహాకా?"

"అదంతా నీ కెందుకు? నా యిష్టం వచ్చిన చోట దిగుతాను. ప్లమ్ క్రీక్ స్టేషన్ తెలుసా?"

"తెలీదు"

"వచ్చేదదే. ఇంకో గంటలో వస్తుంది. అక్కడ బండి పది నిమిషాలు ఆగుతుంది. మన రివాల్వర్లతో పది గుళ్ళు పేల్చుకుందికి పది నిముషాలు చాలు" అన్నాడు కర్నల్ ప్రాక్టర్.

"అలాగే కానీండి. ప్లమ్ క్రీక్ స్టేషన్‌లో దిగుతాను."

"అక్కడే దిగడిపోతావు కూడాను" అన్నాడు. కర్నల్ ప్రాక్టర్ పొగరుగా.

"ఏమో. ఎవరు చూడొచ్చారు" అంటూ ఫిలియాస్‌ఫాగ్ నెమ్మదిగా తిరిగి పెట్టెలోకి వెళ్ళిపోయాడు.

అయుదా కంగారు పడిపోతోంది. ఆందోళనతో ఆమె ప్రాణం విలవిల తన్నుకుంటోంది. మరేమీ జరగలేదనీ, ఇలాటి రకాలగురించి భయపడ నవసరం లేదనీ పరిపరి విధాల ధైర్యం చెప్పాడు ఫాగ్. తరవాత ప్లమ్‌క్రీక్‌లో ద్వంద్వ యుద్ధం జరుగుతుందని చెప్పాడు. తనకి అందులో "సెకండ్"గా (తను గాయపడితే పోరాటం కొనసాగించేందుకు సైదోడు) ఉండవలసిందని ఫిక్స్‌ను కోరాడు.

ఫిక్స్ కాదనలేకపోయాడు. తరవాత ఫాగ్ స్థిమితంగా కూర్చుని ఇస్పేటు ముక్కవేసి ఆట కొనసాగించాడు.

పదకొండు గంటలకి ఇంజను కూత వినబడింది—స్టేషను వస్తోందనడానికి సూచనగా. ఫిలియాస్ ఫాగ్ ఆట ఆపి లేచి ఫిక్స్‌ను వెంటబెట్టుకుని ప్లాటుఫారంమీదకు వెళ్ళాడు. ఆ వెనక పాస్పార్టు, ఒక జత రివ్వాల్వరు పట్టుకుని బయల్దేరాడు. అయుదా నీరసంగా, నిర్జీవంగా కుర్చీలో వెనక్కివాలిపోయింది.

అవతల పెట్టె తలుపు తెరుచుకుని అటునుంచి కర్నల్ ప్రాక్టర్ వచ్చాడు. అతనిసైదోడుగా ఆ జాతి మనిషి ఒక యాంకీ దిగాడు. రైలాగింది. నలుగురూ దిగబోతూఉండగా కండక్టరు పరుగున వచ్చాడు.

"దిగకండి. రైలు దిగకండి" అన్నాడు.

"ఏం? ఎంచేత" అన్నాడు కర్నల్.

"ఇప్పటికే బండి ఇరవై నిముషాలు ఆలస్యంగా నడుస్తోంది అంచేత ఇక్కడ ఆపటంలేదు?"

"మరి నేనూ ఈయనా ద్వంద్వ యుద్ధం వేసుకోవాలనుకున్నామే? ఎలాగ?"

"ఏం చేస్తాం. బండి బయల్దేరబోతోంది. అదిగో గంట కూడా కొడుతున్నారు."

మాటలోనే రైలు కదిలింది

కండక్టరు చాలా నొచ్చుకున్నాడు. "మరోలా అనుకోకండి. నాకూ బాధగానేవుంది. ఏమాత్రం వీలున్నా బండి ఆపించేవాడినే అయినా ఇంతకి బండి ఆగనందువల్ల వచ్చిన నష్టమేముంది గనక. స్టేషనులో యుద్ధం చెయ్యాలని ఎక్కడుంది. ఇక్కడే రైల్లోనే పోట్లాడుకోవచ్చు నిక్షేపంలా. ఇక్కడ మటుకు అభ్యంతరం ఏముంటుంది. గనక" అన్నాడు.

"ఏమో. ఈయనగారికుండవచ్చుగా. ఆయనకి రైలు మీదైతే కుదరదేమో" అన్నాడు కర్నల్ హేళనగా ఫాగ్‌కేసి వో రకంటచూసి.

"నాకేమీ అభ్యంతరంలేదు" అన్నాడు ఫిలియాస్‌ఫాగ్.

"ఆహా. అసలు సిసలు అమెరికాలో ఉన్నామన్న మాటే. కండక్టరూ ఒకటోరకం పెద్దమనిషి దొరికాడు" అనుకున్నాడు పాస్పార్టు.

పటాలంఅంతా పెట్టెలలోంచి దారి చేసుకుని రైలు చివర భాగానికి—ఆఖరు పెట్టెలోకి వెళ్ళింది. అందులో పది పన్నెండుమందికన్న జనంలేరు. పెద్ద మనుషులిద్దరు కాస్త యుద్ధం చేసుకోబోతున్నారు కాబట్టి తమరంతా ఒక్కనిమిషం మీ చోటులోంచిలేచి వో పక్కకి దయచేయండి అని కండక్టరు ప్రయాణికులను కోరాడు.

ఎంతమాట 'అంతకన్నానా! అన్నట్టు ఆపది మంది పెద్ద మనుషులూ లేచి ఇవతల ప్లాట్‌ఫారం మీదకివచ్చి సర్దుకున్నారు.

ఆ పెట్టె 50 అడుగుల పొడుగు ఉంది. ఇలా రివాల్వరు యుద్ధాలు చేసుకొనేవారికి మంచివాటంగా వసతిగా అమర్చినట్టు ఇందుకోసమే కట్టినట్టు ఉంది.

కర్నల్ ప్రాక్టర్, ఫిలియాస్‌ఫాగ్ రెండేసి ఆరు గుళ్ళ రివాల్వర్లు పట్టుకుని పెట్టె మధ్యకు వెళ్ళి నిలబడ్డారు. మిగతా వారంతా ప్లాట్‌ఫారం మీదకివచ్చి తలుపులు మూసేశారు.

ఇంజను కూత వినబడగానే రివాల్వరు కాల్చుకోవాలని సంకేతం పెట్టుకున్నారు. రెండు నిముషాల తర్వాత మిగతావారు లోపలికివెళ్ళి నశేషాలను సేకరించి బయటకు తీసుకుపోతారు. పథకంఅంతా చాలా టూకీగా తేల్చ్గా ఉంది. మరీ అంత టూకీగా ఉన్నందువల్లనే కావచ్చు ఫిక్స్ పాస్పార్టుల గుండెలు మరింత ఉధృతంగా కొట్టుకోసాగాయి. అవతల తుపాకులు పేలేలోపల, వీళ్ళ గుండెలు బద్దలయి పోయేలా వున్నాయి.

ఇద్దరూ ఇంజను కూతకోసం చెవులు రిక్కించుకు నిలబడి వున్నారు. అంతలో పెద్ద పెద్ద కేకలు వినబడ్డాయి. తుపాకులు పేలిన ధ్వనులు వినబడ్డాయి. ప్రతిధ్వనులు వినబడ్డాయి. కాని అవన్నీ ఫాగ్, ప్రాక్టర్లున్న పెట్టెలోంచి వస్తున్నట్లేలేదు. తుపాకి మోతలో కేకలు క్షణ క్షణానికి ఎక్కువ కాసాగాయి. ముందు పెట్టెలన్నిటినుంచీ—రైలు పొడుగునా అవి అవిర్భవిస్తున్నాయి. క్రమంగా హాహాకారాలూ, ఆర్తనాదాలూ ఆరంభమయ్యాయి.

కర్నల్ ప్రాక్టర్, ఫిలియాస్‌ఫాగ్‌లు కూడా ఆ సందడివిని రివాల్వర్లు అలాగే పట్టుకుని ఇవతలికి పరుగెత్తి వచ్చారు చూడగానే సందడి సంగతి తెలిసి పోయింది.

సియో ఇండియన్‌ల దండు ఒకటి రైలును ముట్టడించింది.

నడుస్తున్న రైలును ముట్టడించడం వాళ్ళకి కొత్తేమీకాదు. లోగడ చాలాసార్లు వాళ్లు రైళ్ళను

జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌన్లు పందెం వేసి సేవకుడు పాస్పార్టుతో బయలుదేరుతాడు ఫిలియాస్ ఫాగ్. బాంకు దొంగ ఫాగ్ దొరికాడని, అరెస్టుకు బొంబాయికి వారంటు పంపమనీ లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్ వెంట సూయజునుంచి బొంబాయికి చేరతాడు డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరలేదు. బొంబాయినుంచి కలకత్తాకు రైలుబండిలో ప్రయాణం అవుతాడు ఫాగ్. దారిలో అయూదాను రక్షించి ఆమెతో కలకత్తా చేరుకొంటాడు. అక్కడ వారిని నిలపడానికి ఫిక్స్ చేసిన యత్నం విఫలమైంది. ఫాగ్ ప్రభృతులు 'రంగూన్' ఓడలో పయనం ప్రారంభించారు. ఆ ఓడలోనే ఉన్నాడు ఫిక్స్. ఫాగ్‌ను అరెస్టుచేయడానికి భోగట్టా సేకరించాలని పాస్పార్టూను చేరదీశాడు. కాని అంతు చిక్కలేదు. లండన్ విడిచిన 36 రోజులకు హాంకాంగ్ చేరుకొని, అయూదాతో యోకహామా ప్రయాణమవుతాడు. కాని ఆఓడ తప్పిపోయింది. దానిని షాంగ్‌హైలో అందుకునేందుకు ఫాగ్ ఒక పడవను కుదుర్చుకొని బయలుదేరాడు. పాస్పార్టూ 'కర్ణాటిక్'లో అంతకుమును పేఎక్కి యోకహామా వెడతాడు. ఫాగ్, అయూదా సురక్షితంగా యోకహామా చేరుతారు. అక్కడ వారికి పాస్పార్టూ కనిపిస్తాడు. ముగ్గురు శాన్ ఫ్రాన్సిస్కోకు బయలుదేరుతారు. ముగ్గురు శాన్‌ఫ్రాన్సిస్కోకు వెడతారు. అక్కడనుంచి వారు న్యూయార్కు పోతూ, ఆగ్డెన్ నగరాన్ని సందర్శించి ప్రయాణం ప్రారంభిస్తారు.

ఎంత లాలిత్వము, ఎంత మృదుత్వము, ఎంత తాజాయైన సువాసన!

కాష్మీర్ బొకె టాల్కమ్ పౌడరు వాడితే మీకు అటువంటి హాయినిస్తుంది!



పాపాయిని హాయిగా సౌఖ్యముగా ఉండేలా చూడండి! కాష్మీర్ బొకె పౌడరు యితర ప్రత్యేకమైన బేబీ పౌడర్లంత మెత్తగానూ ఉంటుంది దానిని రాస్తే మీ పాపాయి పువ్వులా తాజాగా ముద్దొస్తూంటుంది ఈ పౌడరు మీకూ మీ పాపాయికి కూడ పనికివస్తుంది!



కాష్మీర్ బొకె టాల్కు యొక్క చల్లని పుష్పదళమువంటి స్పర్శను మీరు పూం గుత్తం మర్శ ఉన్న చక్కని అనుభవము పొందుతారు! దానిని ఒళ్లంతా రాసుకోండి వసంత ఋతు పూలపరిమళము వంటి సువాసనలో శోభిల్లుతూ ఉంటారు, స్నానముచేసిన ప్రతి సారి దానిని రాసుకోండి.



మీరు వాడే ఫేసు పౌడరును మెరిసేలా చేసుకోండి కాష్మీర్ బొకె టాల్కును కొంచెము పౌడరులో చల్లండి కాష్మీర్ బొకెలో ఉన్న ఎక్కువ మృదువైన మనోహరమైన తళతళ మీ పౌడరును మెరిసేలా చేస్తుంది!



కాష్మీర్ బొకె

టాల్కమ్ పౌడరు

పురుషులు ప్రేమించే పరిమళం గలిది

అపు చేశారు ఆగాళ ఎక్కాలన్న వట్టింపులేదు. వర్కస్‌లో హాస్యగాడు ఆడుతూ పాడుతూనే, పరిగెడుతున్న గుర్రంమీదకి ఎగిరి కూర్చున్నంత ఒడుపుగా సులువుగా ఈ దండువాళ్ళు దాదాపు వందమంది రైలు పెట్టెలమీదికి అవలీలగా దూకి ఎక్కిపోయారు వాళ్ళదగ్గర తుపాకులున్నాయి అవి పేలాయి రైలులో ప్రయాణీకుల దగ్గరా తుపాకులున్నాయి అవీ పేలాయి వీళ్ళ అరిచారు వాళ్ళూ అరిచారు ఉత్సాహంతో భయంతో, బాధతో దండులో కొందరు ముందర ఇంజను మీదికి దండెత్తారు రైలు, ఆపే పద్ధతి తేల్చుకోకనో ఏమో ముందర ఇంజనీరునీ ఫైర్‌మన్‌నీ తుపాకి మడమ తిరగేసు కొట్టారు వాళ్ళిద్దరూ దిమ్మతిరిగి పడిపోయి రైలునడపడం మానేశారు కాని రైలు మాత్రం నడవడం మానలేదు దండు నాయకుడు, రైలు ఆపాలన్న వూహకొద్దీ ఒక గొట్టం పట్టుకు లాగాడు అది ఆవిరి గొట్టాన్నిమూసే బదులు మరింతగా తెరచినందువల్ల రైలు నెమ్మదిగా నడిచే బదులు మరింత జోరుగా పరుగెత్తసాగింది

దండు జనంఅంతా పెట్టెలమీద కోతుల్లాగా తలుపుల దగ్గిర దిగి పగలకొట్టి లోపల జొరబడ్డారు కాస్త చోటంటే తుపాకి కాల్చడం చాలకపోతే తిరగేసు కొట్టడం బాహాబాహి ముష్టాముష్టి యుద్ధం సాగింది కేకలూ హాహాకారాలూ ఆర్తనాదాలూ మిన్నంటాయి పెట్టెలోని పెట్టెబేడ, సామగ్రులూ కిటికీలలోంచి ఇవతలకి ఎగిరి పడుతున్నాయి

ప్రయాణికులంతా ధైర్య సాహసాలతో ఎదిరించి పోరాడారు కొందరు తలుపులన్నీ బిగించి పెట్టెలతో, బల్లలతో దన్నుపెట్టేరు వాటిని దండు జనం బయటనుంచి ముట్టడించారు చూడటానికి అంతా పరుగెడుతున్న కోటలలా ఉన్నాయి ఆ పెట్టెలు పరుగు వేగం గంటకి వంద మైళ్ళు

దాడి ఆరంభమైనప్పటినుండి అయుదా కూడా ధైర్య సాహసాలతో నిలబడి ఆత్మరక్షణకోసం పోరాడుతోంది రివాల్వరు పట్టుకుని తను కూర్చున్న

80 రోజులలో భూ ప్రదక్షిణం

చోటుకు దండు మనిషి వచ్చినపుడల్లా గురిచూసి పేల్చి ఆత్మరక్షణ చేసుకుంటూ వచ్చింది

మొత్తంమీద దాదాపు ఇరవై మంది సియో ఇండియన్‌లు గుళ్ళ దెబ్బలుతిని రైలు పట్టాల మీదకిపడిపోయారు అంతకుముందే చనిపోనివారున్నా వారు రైలు చక్రాలకిందపడి నలిగి చచ్చిపోయారు

రైలులోపల చాలమంది ప్రయాణికులు కాల్పులకు గురిఅయి, కర్ర దెబ్బలుతిని తీవ్రమైన గాయాలతో స్పృహతప్పి పడిపోయారు

ఈ యుద్ధం ఎలాగో అలాగ ఆగడం అవసరం ఇప్పటికే పది నిముషాలనుంచి సాగుతోంది ఇంకా ఆలస్యమైనకొద్దీ దండు జనానిదే పైచేయి అవుతుంది ఫోర్ట్ కియర్నీ స్టేషను ఇంక రెండు మైళ్ల దూరంలోఉంది అక్కడే అమెరికన్ సైనిక శిబిరం ఉంది ఇప్పుడు ఈ రైలు కనక ఆ స్టేషను శిబిరం దాటి ముందుకుపోతే తరవాతి స్టేషను వరకూ ప్రయాణికులకు ఆపద్బాంధవులు, దగ్గర చుట్టాలు ఎవరూ దొరకరు ఇంక రైలు సయోలపరం అయిపోతుంది

ఫాగ్ పక్కనేఉండి పోరాడుతున్న రైలు కండక్టరు హటాత్తుగా గుండు దెబ్బ తిన్నాడు "రైలు ఇంకో అయిదు నిముషాలలో ఆపకపోతే మనకింక సంఘమరణం తప్పదు" అని కేకవేసి కూలిపోయాడు అతడు

"ఆ, రైలు ఆగుతుంది తప్పకుండా ఆగుతుంది" అంటూ ఫాగ్ ముందుకు పరుగెత్తబోయాడు

పాస్పొర్తు అడ్డుపడి ఆపాడు "అయ్యా ఇది నా వంతు నాకు వదిలెయ్యండి ఈపని" అంటూ అతను ఇంజనువేపు పరుగెత్తాడు ఫాగ్ అతన్ని ఆపడానికి కూడా వ్యవధి ఇవ్వలేదు సియోల కంట బడకుండా ఒడుపుగా బయటకువెళ్ళి ఒక పెట్టె

అడుగుకు దూరిపోయాడు పాస్పొర్తూ నెత్తిమీదుగా ఎడాపెడా తుపాకి గుళ్ళు దూసుకుపోతున్నాయి పాస్పొర్తూ అతి మెలకువతో, సర్కస్‌లో హాస్యగాడుగా నేర్చుకున్న ఒడుపులతో ఉపాయాలతో అన్నీ తప్పించుకుంటూ పరిగెడుతున్న రైలు అడుగునుండీ పక్కలు పట్టుకునీ చరచర ముందుకు వెళ్ళిపోయాడు ఎక్కడా పట్టుతప్పి పడకుండా సియోల కంటబడకుండా దూకుతూ పాకుతూ రైలు మొట్టమొదటి పెట్టె చిట్ట చివరకి చేరుకున్నాడు అక్కడ ఆ పెట్టెను పట్టుకు వేలాడుతూ దానికీ ఇంజనుకీ మధ్య ఉన్న లంకెలు వదులు చేశాడు ఇంజను రైలును లాగుతున్నప్పుడు మామూలుగా ఉండే పట్టు మహా గట్టిగా ఉంటుంది లంకె మధ్య ఉండే అడ్డు మేకులు లాగడం ఓపట్టాన సాధ్య పడదు అసలు అది అసాధ్యం అయినా ఒక్క కుదుపుతో ఆ మేకు ఎగిరిపడి వూడి వచ్చింది అక్కడితో లంకె తెగిపోయింది బరువు తగ్గడంతో ఇంజను మరింత వేగంగా పోసాగింది కాని దాని వెనక రైలు క్రమంగా వేగం తగ్గి వెనక్కి దిగబడిపోతూ వచ్చింది

అంతవరకూ పరిగెడుతున్న వేగానికి ఆ వూపువల్ల మరికొంతదూరంవెళ్ళినా నెమ్మదిగా వేగం మందగించడంవల్ల దీనికితోడు పెట్టెల లోపలినుండి బ్రేకులు లాగడం జరిగినందువల్ల కొద్ది నిముషాలలో కియర్నీ సేషనుకు వందగజాల దూరాన రైలుఆగింది.

తుపాకుల కాల్పులు గొడవ విని స్టేషను వేపునుండి సైనికులు పరుగున వచ్చారు సియో ఇండియన్‌లు సైనికులకోసం ఎదురు తెన్నులు చూస్తూ కూర్చో లేదు వారితో పని ఉన్నట్టులేదు అందువల్ల రైలు పూర్తిగా ఆగేసరికే వారు మరీ వెనక్కితగ్గి మాయమైపోయారు

ప్రయాణికులంతా ఉన్నారో లేదో అని లెక్క చూసుకునేవరకు చాలమంది వెనక దిగడిపోయినట్టు తేలింది ఈ రైలును ఆపి ఇందరినీ కాపాడిన పాస్పొర్తు కూడా ఎక్కడా కనబడలేదు

(ఇంకా ఉంది)



చిత్రకారుడు కమలా రామమోహనరావు, (కాకినాడ)

బుద్ధి ఒకరిసొత్తా?



ఇది తెనాలి రామ'కృష్ణుడు' రామ'లింగని'గా ఉన్నప్పటి కథ అనగా ఇంకా అతను రాయలి ఆస్థానములో ప్రవేశమొందలేదన్నమాట.

భుక్తికి ఏమీ లేని కారణంగా తెనాలిరాముడు చాలా చిక్కుల్లో ఉండేవాడు, ఆ రోజుల్లో. నిరుద్యోగమే అతని ఉద్యోగమైనప్పుడు ఇబ్బందులు కలుగక ఏమౌతుంది మరి. భార్యాపిల్లలు పస్తులుంటున్నారు. వారి కష్టాలు తను చూడలేడు తనకు కూడూ, గుడ్డా లేకపోయినా సరే. కాని... వారికిమాత్రం కావాలి. అది అతగాడి అభిమతం. ధనార్జనవాంఛ అతనిలో ప్రబలంగా పనిచేస్తోంది. రోజూ తిరుగుతూనే ఉన్నాడు. రిక్తహస్తాలతో తిరుగుముఖం పడుతూనే ఉన్నాడు. ఏ పనీ దొరక్క భర్త పడ్తున్న పాట్లు చూచి గుడ్లనీరు కుక్కుకుంటోంది అతని భార్య.

రామలింగడు, మామూలుగా ఒకనాడు.. తనగుడ్డల్ని ఒకసంచిలో కుక్కుకొని శుభ్రంగా ఉతికిన వలువల ధరించి బయలుదేరాడుదయమే. పోతూపోతూ ఓ గ్రామం చేరాడు. అతని అదృష్టం కాబోలు, ఆ ఊళ్లో ప్రప్రథమముగా అతనికి కల్సిన వారు నలుగురు యువకులు. వారు ఏదో రీతిగా మోసపరచి క్రొత్తవారినుండి వారి సరుకునంతా కాజేసి మర్యాదగా సాగనంపుతారు. ఎదురు తిరిగితే చావమోదుతారు. అదీ.. వారి నిత్యకర్తవ్యం.

ఆ నాడు, వారు భానూదయము కన్నముందే ఒక పెళ్ళివారిని దోచుకొని నగలు నట్రాలతో అడివి నుండి విడిదికి బయలుదేరారు.

వారిని పలుకరించాడు రామలింగడు-"చంద్రపురమిదేనా" అని. అతని వైఖరినిగాంచి డబ్బున్నవాడేననుకున్నారు ఆ నలుగురు. అతని సంచిపై దృష్టినిలిపి 'దాన్ని గ్రహిద్దామా' అనియు, 'అలాగే'అనియు ప్రశ్నోత్తరముల జరుపుకున్నారు చూపులతోనే ఆ చోరులు.

"అవునయ్యా! ఇదే చంద్రపురము. ఎవరింటికెళ్ళాలి నీవు" మర్యాదగా పలికిన ఒకతని పలుకులపై ఎందుకో అనుమానం కల్గింది రామలింగానికి. తనకు తెలీకుండానే అబద్ధమాడాడు—"ఎవరింటికీ రాలేదు ఈ గ్రామం వర్తకానికనువైన చోటని విని వచ్చాను"

ఆ మాటల్తో ఆ దుష్టుల మొహాలు మరీ ప్రకాశవంతమయ్యాయి. "మేమూ వర్తకులమే.. నీవు మాతో పోటీకివస్తే మేమెట్లా మెలిగేది" అబద్ధాల్లో ఆరితేరిన ఆ చతుష్ట

శ్రీ పేరంబూదూరు నారాయణరావు

యమునుండి మరొకగురామలింగన్ని మించిన ఓ కోత కోశాడు. "ఎవరి అంతస్థుల్లో వాళ్లుంటే మనమధ్య పేచీలేరావు" రామలింగని జవాబు. "అదంతా కాదయ్యా! క్రొత్త వర్తకులతో మేమోరకమైన పోటీ పెడతాము...ఆ పోటీలో నీవు నెగ్గితే మాతోబాటు ఇక్కడే ఉండవచ్చు" అన్నాడు వారిలోంచి ఓ వ్యక్తి తమ మామూలు పథాలలో ఓ దాన్ని అనుసరిస్తూ.

"మేము నలుగురం నాల్గు కథలు చెప్తాము. అవి నిజమని నీవంటే సరే. అబద్ధమైనవని అన్నావా... నీ సరుకులన్నీ మాకు ముడుపుకట్టి ఇక్కణ్ణుంచి దాటేయాలి" మొదటి వ్యక్తితో శ్రుతి కలిపాడు ఇంకో

"సరే. దానికేం అలాగే. కాని... నేను ఓడిపోని పక్షంలో నేనూ ఓ కథ చెపుతాను. దానికీ అదే షరతు" రామలింగడు తిన్నగా ఓ ఎత్తు వేశాడు.

నలుగురూ దానికి ఒప్పుకున్నారు. రామలింగడు-"మరి మనకు మధ్యవర్తి కావాలిగా! మన తతంగమంతా ఈ గ్రామాధికారి వద్దే నలుపుదాము" అన్నాడు వారిపై అపనమ్మకంతో. దానికీ సంధి కుదిరాక ఆ ఐదుగురూ ఆ గ్రామాధికారి సన్నిధి చేరారు తమ తమ సరుకులతో సహా.

మొదటి యువకుడు కథ మొదలెట్టాడు: "నా వయస్సప్పుడు ఓ మాసమేననుకుంటా. షికారుకని అలా అడవిలోకి పోయా. ఈ చెట్టూ ఆ చెట్టూ, ఇవీ అవీ, అన్నీ చూసుకుంటూ ధీమాగా నడుస్తున్నాను. హటాత్తుగా నా వైపే పరుగెత్తుకొస్తున్న ఓ ఊరపందిపై నాదృష్టి నిలిచింది. అది పూర్తిగా నా దగ్గరికి వచ్చాక దాన్ని ఓ చేతితో ఆపేశాను ఇకముందుకి రానీకుండా. కాని అది అడవిపంది. నాకు భయమేసింది అది 'చంపుతా'నంది నోరు తెరుచుకొని. 'తప్పైంది. లెంపలేసుకుంటా. నన్నొదులు' అన్నాను భయంతో. కాని...అది నన్ను వదలదల్చుకోలేదంది. నాకు కోపమొచ్చింది. రెండవ చేత్తోగుంజి ఓ లెంపకాయ వేశా. వెంటనే అది ముక్కముక్కలై చనిపోయింది. నేనింటికొచ్చేశాను"కథముగించి"ఏమంటా"వని అడిగాడు ఆ వ్యక్తి రామలింగని. "నీవు బాల్యంనుంచే బలశాలివని నీ శరీరాన్ని చూస్తేనే తెల్సుకోవచ్చయ్యా"అన్నాడు రామలింగడు.

రెండవవాడు తన కథ ఇలా

పుట్టలేదు. ఒకనాడు మా అమ్మకు కుందేలు మాంసం తినాలని కోరిక పుట్టింది. మా నాన్న అన్నతో చెప్తేవారు 'ఇప్పుడు కా'దన్నారు. మా అమ్మ మూతి ముడుచుకుంది ఏడుపు మొహంతో. మా అమ్మ గర్భంలోఉన్న నాకు చాలా జాలి కల్గింది ఆమె స్థితిపై. వెంటనే అడవికి బయలుదేరి పది కుందేళ్ళు పట్టుకొచ్చి ఇంట్లోపడేశాను ఓ నిమిషంలో. అంతా ఆశ్చర్యపోయారు, వాటిరాకనుగూర్చి తెలియక. నేను పుట్టాక నిజం తెల్సుకొని నన్ను చాలా మెచ్చుకున్నారు. "కథ ముగిసిందన్నట్లు అతను రామలింగన్ని చూడగా "నిజంగా నిన్ను మెచ్చుకోవాల్సిందే" అని అన్నాడు రామలింగడు.

మూడవ వ్యక్తి కథ మొదలైంది "నాకోనాడు చంద్రమండలము చూడాలనిపించి పైకెగిరిపోయాను. చంద్రుడు నాకుఘనంగా స్వాగతవచనాలతోచక్కనివిందేర్పాటుచేసాడు. నన్నక్కడే ఉండమని చాలా బ్రతిమాలాడు. అందుకని అక్కడే చంద్రునితో కులాసాగా చాల రోజులు గడిపాను కాని...కొన్ని రోజులకు నాకక్కడ చాలా విసుగనిపించింది. భూమిపైకి రావాలని పైనుంచి బయలుదేరాను. తీరా క్రిందికి చూద్దునుగదా, నిలువెల్లా కంపించి పోయాను. భూమి చంద్రమండలాలమధ్యదూరం చూచి దుముక భయమేసింది. దిగాలుగా నిలబడిపోయాను. అప్పుడే నా మెదడులో ఓ ఉపాయం తట్టింది. గబగబా మా ఇంటికిపోయి మా నాన్నతో అడిగి ఒక నిచ్చెన తీసికొని చంద్రమండలానికి ఆనించాను. తర్వాత నెమ్మదిగా ఒక్కోమెట్టుదిగి మా ఇంటికి చేరుకున్నాను. ఒకవేళ ఆ ఈ రోజూ నేను చంద్రమండలం లోనే ఉండేవాడిని." కథ కాగానే "నా కథగూర్చి నీ అభిప్రాయ మేమిటని అడిగాడు ఆ మూడవవాడు. "అవును సుమా! నయమైంది నీకా ఆలోచన తట్టినందుకు. లేకపోతే నీ ఈ కథ వినేందుకు అవకాశం నాకు లభించేదే కాదు" అని జవాబిచ్చాడు రామలింగడు.

"ఆలమందలవిగో"

ఒకసారి మా లేడీస్ అసోసియేషన్ వాళ్ళు శ్రీకృష్ణరాయబారం డ్రామా వెయ్యాలనుకున్నారు. దానికి తగ్గట్టుగానే అందరి సహకారమూ లభించింది. ఆ రోజు రానేవచ్చింది. మా డ్రామాకి స్త్రీలేకాకుండా కొంతమంది పురుషులుకూడా వచ్చారు.

రేణుక అర్జునుడివేషంలో స్టేజిమీదికొచ్చింది. కమనీయమైన కంఠంతో "అదుగో ద్వారక...!" అంటూ మొదటి పాదం పాడుతూ అభినయం చేస్తున్నది.

వెనుక పురుషులున్న వరుసలోనుంచి కుక్కకూతలూ పిల్లి కూతలూ ఉద్భుతమయ్యాయి. ఎవరో "అంబా" అని అరచారు.

బహుశా రేణుకకు వళ్ళు మండి ఉంటుంది "ఆలమందలవిగో!..." అంటూ పురుషులున్నవైపు చూపింది. ఇకవారు కిక్ మంటే ఒట్టు!

ఎం. రాగమయి (విశాఖపట్టణం)

తతిమ్మా ముగ్గురు చవటలనీ వారు చెప్పిన కథలు రామలింగనితో "అబద్ధము" అన్న శబ్దాన్ని పలకించలేకపోయాయి. ఇక చూచుకోండి నాతడాఖా అన్నట్లు మొహం పెట్టి ఉత్సాహంగా తన కథ సాగించాడు నాల్గవదొంగ—"నాకు చేపలంటే బలే ఇష్టం ఉండింది నా పూర్వ జన్మలో. ఆ జన్మలో ఆ కోరిక తీరక ఈ జన్మలోనూ చేపలంటే చాలా ఇష్టపడతాను. మా ఊరి ఏటిలో నానుంచి చేపలుపత్తా లేకుండా అయ్యాయని అంటారు అందరూ. ఒకనాడు ఒక్క చేపా దొరక్కపోయేసరికి పొరుగూరికి పోయాను. చెరువులో గాలంవేసి చుట్టపీలుస్తూ తాపీగా కూర్చున్నాను. ఒక్క ఘడియలో వేల చేపల్ని చిక్కించుకోగల నాకు ఆశ్చర్యమేసింది. ఎంతసేపైనా ఒక్క చేపా చిక్కలేదు. అక్కడే బట్టలుతుకుతున్న చాకలిని అడిగాను కారణమేమిటని. 'అయ్యా! చాలా రోజుల్నించి ఇందులో ఒక్కచేపా లేదు. మరి ఎవరూ వేటాడలేదు. అదేం మాయో ఏమో" అని చాకలి జవాబిచ్చాడు. నాకు చేపలపై బలే కోపమొచ్చింది. చొక్కావిప్పిగట్టున పెట్టి నీళ్ళలోకి దూకాను. పోతూ ఉండగా ఓ మహల్ అగుపడింది. తర్వాత అటువంటివెన్నో అగుపడ్డాయి. అంతలోనే నోట్లోని చుట్ట చిన్నదై పెదిమల చురుక్కుమనిపించింది. చుట్టను పారేసి పెదిమల నిమురుకొని ఇంకా ముందుకు పోయాను. ఆశ్చర్యం...అక్కడ ఓ చేప బహుశా ఏనుగంత పెద్దది; చిన్న చేపలనన్నిటినీ మింగుతూ కూర్చుంది. నాకు కోపం ఉవ్వెత్తుగా వచ్చింది ఆ అన్యాయాన్ని సహించలేక. ఒక్కఅంగలో ఆ చేపనుచేగి

చంపి ముక్కలు చేసాను. దాన్ని తినాలనిపించింది. ఆకలి బాగా ఉన్నప్పటికీ భరించి, అక్కడే నిప్పు ముట్టించి, ఆ చేపను కాల్చుకుని ఆకలి తీరేదాకా తిన్నాను. కాసేపు అక్కడే విశ్రాంతి తీసికొని నీళ్ళలోంచి గట్టుకు చేరాను. త్రోవలో ఎన్నో చేపలు కలిశాయి. గట్టుపై ప్రజలు చాలామంది చాకలివాడు నా గురించి చెప్పగా విని గుమిగూడాగ. అందరూ నన్నూ, నా కృషిని గొప్పగా పొగిడారు."

4వ వాడా కథ ముగించగానే వెంటనే అందుకున్నాడు రామలింగడు-"అవును మరి నీ ఆ కృషి వల్లనేగదా వారికి మళ్ళీ చేపలు తినే అదృష్టం వచ్చింది"

ఆ జవాబుతో ఆ నలుగురు చోరమిత్రులు నీరుగారిపోయారు. విధిలేక రామలింగని కథ వినాల్సి వచ్చింది.

"నేను వ్యాపారంచేసి స్వంత గ్రామానికి చేరుకున్నాను. నేను సంపాదించిన నాలుగు విలువైన మంచి ముత్యాల్ని నా భార్య చేతిలో పెట్టాను మెచ్చుకోమన్నట్లు. దానికి బదులుగా ఆమె ఆ ముత్యాల్ని నేలకేసి కొట్టింది. కారణం? నేను చాలా రోజుల తర్వాత ఇంటికి రావడమే. దిగాలుగా నేలవైపు చూద్దునుగదా, ఆ ముత్యాలనుంచి నలుగురు యువకులు బయల్పడ్డారు. నా భార్య ఆశ్చర్యపడింది.

ఆ నలుగురూ నా బానిసలయ్యారు. వారితో ప్రతి పనీ చేయించేవాడిని, తగినట్లుగా భోజనము, వగైరాలన్నీ పెట్టేవాణ్ని. కాని...ఒకనాడు మాటామంతీ ఏమీ లేకుండా పారిపోయారువారు. వారుమీరే. మీరే ఆ నల్గురు బానిసలు." రామలింగడు కథ సమాప్తి చేసి దీర్ఘంగా నిట్టూర్చాడు.

రామలింగని కథ వినగానే యువకుల మొహాలపై విచారము తాండవించింది. వారు ఆ కథతో చిక్కుల్లోపడ్డారు. కథ అబద్ధమని సూచిస్తే షరతు ప్రకారం తమ సరుకంతా రామలింగానికి అప్పజెప్పాలి. కథ నిజమైనదేనని అంటే దాని ప్రకారం బానిసలు గావాలి. ఆలోచనలతో ఆ దొంగలు నోరు మెదపకుండా కూర్చున్నారు.

ఇరకాటానపడిన వారిని చూచి గ్రామాధికారి-"ఏమిటి మీజవాబు" అని గర్జించాడు. దొంగలు సిగ్గుతో పరాజయమనుభవిస్తూ తలలువంచుకున్నారు.

"వీరు మీ బానిసలు. మీ షరతు పూర్తిచేసుకోండి" అని గ్రామాధికారి రామలింగనితో చెప్పగా రామలింగడు ఇలా అన్నాడు-"వీరు నా బానిసలు. నిజమే బానిసకు తన స్వంతమంటూ ఏమీ ఉండదు. బానిసగడించినదంతా యజమానికే చెందుతుంది. కాబట్టి వారివద్దనున్న ఈ సరుకంతా నా కిప్పించండి. అప్పుడు వీరిని స్వతంత్రులను చేసేస్తాను."

అపుడు 'బ్రతికుంటే బలుసాకైనా పొందవచ్చు' పోతే పోయిందదంతా అనుకొని ఆ నలుగురు చోర మహాశయులు రామలింగానికి తమ వద్దనున్న సొత్తునంతా అప్పగించేశారు. రామలింగడు ఆ ధనాన్నంతా ఒక ఎద్దుబండిలో వేసుకొని ఏడుపు మొహాలతో చూస్తున్న ఆ నలుగురు స్వతంత్రులకూ, చిరునవ్వు మోముతోనున్న గ్రామాధికారికి నమస్కరించి తన గ్రామం చేరుకున్నాడు. ఆ డబ్బుతో రామలింగడు కొన్ని సంవత్సరములు హాయిగా 'రంగ, రంగా' అనుకుంటూ సుఖంగా బ్రతికాడు భార్యాపిల్లలతో. ★

చిట్టి తల్లి

ఎ. పి. చంద్ర

మంచిదనిపించుకొను
మాచిట్టి తల్లి
నిరతమ్మ ఎటువంటి
మా రాము లేక!!

ఆటలాడగవచ్చు
తోటిబాలురను
తన్నితగవుల దెచ్చు
అన్నవలె గాక!!

మాత తన సొత్తుగా
మదినెంచి ఎపుడు
తల్లినంటుక తిరుగు
చెల్లివలె గాక!!

కనుల కగుపడు ప్రతిది
తనదే నటంచు
రాగమందుకొను చిన
బాబువలె గాక!!

తరచుగ అందరివలె
తన్నుల నెఱుగక
యోగివలె నొంటరిగ
యోచించుచుండు!!

వెదజల్లు చిరునవ్వు
ఎదురైన వారికి
మచ్చుకైనా లేక
మదిమంకుతనము!!

మంచిదని ప్రఖ్యాతి
గాంచినది సుమ్మ!
అందాలు చిందునా
చందనపు బొమ్మ!!

వెగటనిపించింది. సుధాకర్ తో సరిగా మాట్లాడలేక పోయేదానిని ఒక్కోసారి సుధాకర్ ఆ మౌనాన్ని భరించలేక పొయ్యేవాడు ప్రేమగా "మంజూ! ఏమిటలాఉంటావు ఎప్పుడూ. నేనంటే నీ కిష్టంలేదా. చెప్పు మంజూ. నిన్ను కావాలని చేసుకున్నాను దానికి ప్రతిఫలమామంజూ అంటూ బుజ్జగిస్తూ అడిగేవారు

కాని నేనేమి చెప్పగలను అతనిహృదయంపై వాలి ఎక్కిఎక్కి ఏడ్చేదానిని అంతకన్నా ఇంకేవి సమాధానం చెప్పలేకపోయేదానిని. అతనెంతో కంగారుపడిపోతుండేవాడు ఏమిటి మంజూ ఏమయింది" అనేవారు కంగారుగా నేనేమి చెబుతాను జరిగిన సంఘటన చెబితే నా జీవితం ఏమవుతుంది సుధాకర్ నన్ను స్వీకరిస్తాడా అంత విశాలహృదయుడా. ముందు సంఘం బ్రతుకనిస్తుందా "మీరు రోజూ ఆలస్యంగా వస్తున్నారు. నాకు భయంగా ఉంటుంది" అని తప్పించుకొనేదానిని

"పిచ్చి లతా! ఎంత అమాయకురాలివి" అని ముద్దాడేవారు

నా పెళ్లి అయిన ఎనిమిది నెలలకు రఘు పుట్టాడు అప్పుడు మా యింట్లో ఒక కల్లోలం రేగింది ఇది సంభవమా అని కొన్ని కొన్ని సమయాలలో జరగవచ్చని డాక్టర్లు చెప్పారు అంతటితో మావారి అనుమానము తీరిపోయింది

ప్రసాద్ ప్రతిబింబమయిన రఘుని చూచి కాలం గడపసాగాను కాని, ప్రసాద్‌ను ఎలా మర్చిపోగలను సుధాకర్‌ను సాధ్యమయినంతవరకు తప్పుకు తిరిగేదానిని ఎప్పుడూ రఘు పోషణలో నిమగ్నమై యుండేదానిని అదంతా సుధాకర్ మాతృప్రేమ అని సరిపెట్టుకొనేవాడు పాపం! ఈ విషయం తెలిస్తే ఏమి చేస్తాడు అని అనుకొన్నప్పుడల్లా భయం వేసేది ప్రసాద్‌ను ఎంత మర్చిపోదామన్నా నా కది వీలుగాని పని అని చివరికి తేలిపోయింది

అలాగే రెండు సంవత్సరాలు ఎంతో కష్టంగా గడిచిపోయింది సుధాకర్‌కి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పని. వారికి విజయవాడ బదిలీ అయింది

అప్పుడప్పుడూ ఆలోచించేదానిని. ప్రసాద్ ఇప్పుడేమి చేస్తుంటాడు ఈ సరికి ఫారిన్ నుండి తిరిగి వచ్చిఉంటాడు నన్ను గూర్చి ఎంత అపోహ పడతాడు నన్ను క్షమిస్తాడా. అతని కెంత అన్యాయం చేశాను ఇలా అనుకొన్నప్పుడల్లా తెలీకుండా అశ్రువులు జలజలా రాలేవి నా కెప్పుడయినా పరిస్థితుల ప్రాబల్యంవల్ల తటస్థపడితే అతనికేం సమాధానము చెప్పకోవాలి అప్పుడు నా జీవితం ఎలా మారుతుంది. సుధాకర్ క్షమిస్తాడా

ప్రసాద్ నాకు జీవితంలో కనుపించకుండా ఉంటేనే మంచిదిగా కనుపిస్తున్నది. కాని మన క్షోభ ఎవ రాపగలరు? ఒక్కసారయినా ప్రసాద్‌ను కలుసుకొని పరిస్థితులు వివరించి అతనిని క్షమాపణ వేడుకొంటేనే గాని నా మనస్సు శాంతించేటట్లు లేదు. కాని ప్రసాద్ ఎలా కన్పిస్తాడు

ఒకనాడు మావారు తన స్నేహితునిని ఇంటికి

జడ్జీగారి తీర్పు

(29 వ పేజీ తరవాయి)

తీసుకు వచ్చారు కాఫీ తీసుకు రమన్నారు నన్ను నేను తీసుకువెళ్లి ఇచ్చాను అతనిని ఎక్కడో చూచిన గుర్తుగా ఉంది ఎంతోసేపు ఆలోచించాను విశాఖపట్నంలో మా ఇంటి ప్రక్కనున్న ఫిజిక్సు లెక్చరర్ తమ్ముడు ఒక్కసారిగా నేను చలించిపోయాను నా కథంతా కొద్ది కొద్దిగా అతనికి తెలుసు వాడీకథ సుధాకర్‌తో చెబితే వాడి వాలకము చూస్తే నన్ను గుర్తించినట్లుగానే ఉన్నాడు

ఆ రాత్రి నిద్రే పట్టలేదు నాకు వాడు సుధాకర్‌తో జరిగిన విషయం చెప్పినట్లు, సుధాకర్ నన్ను వదిలేసినట్లూ, నేను ఏకాకిగా, దిక్కులేని దానినిగా ఉన్నట్లు కలలు రాసాగాయి ఆ రాత్రి ఎలా గడిచిందో ఇప్పటికీ గుర్తులేదు తెల్లవారిన తరువాత జరిగిన విషయమంతా సుధాకర్‌తో చెప్పి క్షమాపణ కోరుకొందామా అనిపించింది ఒక వేళ సుధాకర్‌తో అతనీ విషయం చెప్పకపోతే. అనవసరంగా నేను బయట పెట్టటము అవుతుంది సుధాకర్ అంత విశాలహృదయుడు కాకపోతే నా జీవితం ఏమవుతుంది భవిష్యత్తు తలచుకొంటే అంతా శూన్యంగా కనబడింది ఏమి చెయ్యాలో తోచటంలేదు భగవంతుడు నాకీ విషమ పరిస్థితులను ఎందుకు కల్పించాడో అర్థం గావటంలేదు మనస్సు నిరాశ చేసుకుని అవనున్నది కాకమానదు అని గుండె అరచేత బట్టుకుని ఏ రోజు ఏమి జరుగుతుందోనని అందోళనగా నాలుగు రోజులు గడిపాను ఐదవ రోజున,

> తండ్రీ కొడుకులు దారిలో పోతూన్నారు. త్రోవలో ఒక క్రొత్తచెప్పు కనిపించగాకుమారుడు దానిని తీసికొన్నాడు. "నాయనా! పరాయివారి వస్తువు తీసికోకూడదు. తప్పు. దాన్ని అక్కడే వదిలేయ్" అన్నాడు తండ్రి.
>
> మరికొంత దూరం వెళ్ళగా రెండో చెప్పు కనిపించింది. దాన్ని తండ్రికాలికితొడిగి సరిపోయిందని తెలిసికొని "ఒరేయ్! పరిగెత్తుకొని వెళ్ళి ఇందాక వదిలేసిన చెప్పు త్వరగా తీసికొనిరా!" అన్నాడు కుమారునితో.

"సుధాకర్" అంటూ చొరవగా లోని కెవరో వచ్చారు

"లేరు" అని చెప్పి ఎవరో అని చూచాను. ఇంకెవరు! నా పాలిట బ్రహ్మరాక్షసుడు. వాడు ఫిజిక్స్ లెక్చరర్ తమ్ముడు

"ఎక్కడి కెళ్లారు ?"

"తెలీదు"

"సరే! వాడొచ్చేవరకూ కూర్చుంటాను" అని కుర్చీలో కూర్చున్నాడు

"మిస్టర్! అంత సభ్యత తెలీదూ వారు లేనప్పుడు వచ్చి ఇంటిదగ్గర కూర్చోటానికి"

"అహహ! సభ్యత! కులటలకు సభ్యత కూడ కావాల్సి వచ్చింది మంజులతా! నేను నిజము చెబుతున్నాను విను నేను సుధాకర్ కొరకు రాలేదు నీ కొరకే వచ్చాను నే నింకా నిన్ను మర్చిపోలేదు ఇప్పుడు నీ జీవితం నా చేతిలో ఉంది. కావాలంటే నిన్ను నిమిషంలో నామరూపాలు లేకుండా చెయ్యగలను నీమీద మమత నా కింకా వదల్లేదు. నీ జీవితం బాగుపడాలంటే నే చెప్పినట్లు విను"

'ఛీ నీచుడా! పో ముందవతలకు ఇంత దురుద్దేశంతో వచ్చావనుకోలేదు బయటకు నడు ముందు!" అని కోపంతో అన్నాను

అతను నా మాటలు లెక్కచెయ్యకుండా నన్ను బలవంతం చెయ్యసాగాడు

నాకేమి చెయ్యాలో తోచలేదు అబలను ఒక్కసారి కుర్చీ ఎత్తి వాడి ముఖాన కొట్టి లోపలికి పరువెత్తి తలుపేశాను.

"మంజూ! ఇదివరకులా నిన్ను వదలదలచుకోలేదు. నాలుగు రోజులు గడువిస్తున్నాను ఈ నాలుగు రోజుల్లో నీ మనస్సు మార్చుకో. లేదా, నీ జీవితం ఖాళీ" అని వెళ్లిపోయాడు.

నన్నీ లోకంలో ఎందుకు పుట్టించావురా దేవుడా' అని ఎంతోసేపు ఏడ్చాను నా కేమీ పాలుపోవటంలేదు నా జీవితం నిలుపుకోవటానికి సంసారం చక్కబరచుకోవటానికి, ఇంత అవినీతి పనికి ఒప్పుకోవాలా. ఇంత నీచమయిన బ్రతుకు లేకపోతేమి. ఇంత నీచపు బ్రతుకు బ్రతికి ఎవరిని ఉద్ధరించటానికి ? వెంటనే ఆత్మహత్య గావించుకొందా మనుకున్నాను. కాని మూడేళ్ల రఘుని చూడగానే దుఃఖం పెల్లుబికింది. వాడి నేమి చేసి వెళ్లాలి పెద్దలు చేసిన తప్పుకు పిల్లలు బాధ్యులా. నేను మరణిస్తే సుధాకర్ రఘుని సరిగా చూస్తాడా ఏది ఎలా జరిగినా సరే నే నంత నీచత్వానికి పాల్పడ దలచుకోలేదు

ఒకనాడు సుధాకర్ ఎంతో నీరసంగా ఇంటికి వచ్చారు. పిలిచినా మాట్లాడలేదు. మనస్సంతా ఏదో కలతగా ఉందన్నారు నన్ను విసిగించ వద్దన్నారు. ఆ రాత్రి భోజనం చెయ్యలేదు. అలాగే నిద్రపొయ్యారు

తెల్లవారింది నేను మావారి గదిలోనికి వెళ్లాను. నే నొక్కసారి కెవ్వున కేక వేశాను ప్రక్కమీద మావారు లేరు వారి శవం మాత్రమే. దిండుపై రెండు కాగితాలు ఎగురుతున్నాయి. ఆతృతగా విప్పి చదివాను.

మంజూ,

నేను నిన్నెంతగా ప్రేమించానో చెప్ప సలవి గాదు కాని చంద్రునిలో మచ్చ మాదిరిగా నీ జీవితంలో ఇంత కుళ్ళు ఉందని నాకు తెలీదు. నిన్ననే నా స్నేహితుడు నీ గత జీవిత చరిత్రనంతా వినిపించాడు. రఘు నా బిడ్డ కాదు. ఆ విషయం నే నిది వరకే అనుమానించాను. కాని డాక్టర్ల మాటతో నమ్మాను. నే నెంతో పరువు ప్రతిష్టలతో బ్రతుకుతున్నవాడిని సుధాకర్ భార్య 'కులట' అంటే వింటూ నేను తిరుగలేను ఆ నిందతో నేను బ్రతుకలేను. అందుకే ఈ లోకమునుండి పోతున్నాను. ఇంక ఎక్కువ వ్రాయదల్చుకోలేదు.

సుధాకర్.

* * *

రెండో కాగితము పోలీసువారికి వ్రాసింది.

ఆనాటితో నా నూరేళ్ల జీవితము నిండిపోయింది. నా పరిస్థితి నాకే భయం వేసింది. ఏమి చెయ్యటానికీ కాలు కదలటంలేదు. సుధాకర్ అమాయకుడు. ఒకరు చేసిన పాపానికి ఇంకొకరు బలి

మా తల్లిదండ్రుల యింటికి వెళ్లటానికి నాకు ముఖం చెల్లలేదు మా అత్త మామలకు సుధాకర్ ఒక్కడే కొడుకు. వారికి తీరని బాధను కలిగించి వెళ్లిపోయారు. నేను కాకినాడలో అత్త, మామల దగ్గర మోడువారిన జీవితంతో రఘుని ప్రాణపదంగా చూచుకుంటూ కాలం గడుపుతున్నాను.

కాలగర్భంలో పదిహేడు సంవత్సరాలు జరిగిపోయాయి అంటే రఘు ఇరవై ఏళ్ళ వాడయ్యాడు. కాకినాడలో బి. యస్‌సి. చదువుతున్నాడు. ఒకనాడు 'రఘు ఉన్నాడండి' అని ఒక అమ్మాయి వచ్చింది.

"ఎవరమ్మా నీవు"

"రఘు క్లాసుమేట్‌నండి పేరు నిర్మల' అంది లేడని చెప్పగానే వెళ్ళిపోయింది.

ఆ సాయంత్రం రఘు నినిర్మలనుగూర్చి అడిగాను. రఘు మాట తడబడ్డాడు. "నీకెలా తెలుసు" అని అడిగాడు.

నేను ఆమె మనింటికి వచ్చిందని చెప్పాను. రఘు ఇక దాచి లాభంలేదనుకున్నాడు. మెల్లగా 'అమ్మా! ఆ అమ్మాయి నా క్లాస్‌మేటు... నిర్మల... చాల మంచిది..... చాల బావుంది నీవు కూడ చూశావుకదూ . మేము మేము ప్రేమించుకున్నాము మెల్లగా చెప్పాడు. ప్రేమనంగానే నా కథ కళ్ళకు కట్టినట్టయింది . . నిర్మల కూడ స్త్రీయే. . . నా కళ్ళ వెంబడి అశ్రువులు రాలాయి.

"ఏం! అమ్మా! ఏమిటి" ఆతృతగా అడిగాడు

అతన్ని కూర్చోబెట్టి నా కథంతా పూసగుచ్చినట్లు చెప్పాను. "ఎవడా తుచ్ఛుడు నీచుడు ... అమ్మా వాడెక్కడ ఉంటున్నాడు వెధవ ... వాడి పేరేమిటమ్మా... ఇప్పుడే వాడి పీక నులిమేస్తాను" కోపంతో అంటున్నాడు రఘు.

రఘుని శాంతింపజేయటానికి నా తల ప్రాణము తోకకు వచ్చింది.

రెండు రోజుల తరువాత రఘు బెజవాడలో తన స్నేహితులు ఉన్నారని వెళ్ళాడు. ఒక వారము రోజులకు వచ్చాడు... మాసిన గుడ్డలతో పీక్కుపోయిన ముఖంతో ..ఎంతో దిగులుగా విచారంతో. "అమ్మా యాభై రూపాయలుంటే ఇవ్వు. గుంటూరు వెళ్ళిరావాలి" అని రఘు ఒక యాభై రూపాయలు తీసుకుని వెళ్ళిపోయారు

ఆ తరువాత మూడు రోజులకు పేపరులో వచ్చింది. "రఘు అనే కుర్రాడు ధర్మరావు అనే వ్యక్తిని హత్య గావించాడు. పట్టుబడ్డాడు" అని.

ఇక జీవితంలో మిగిలిన ఆశ కూడ నశించిపోయింది. ప్రేమించిన ప్రియుడలాగయ్యాడు. కట్టుకున్న భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కన్న కొడుకు హంతకుడుగా తయారయ్యాడు 'పగ' తీర్చు కొనేందుకుగాను.

గుంటూరులో కొన్ని రోజులు ఈ కేసు నడిచింది . .తరువాత హైకోర్టుకు పంపించారు. ఆ కేసులో ముద్దాయే రఘు.. మీ కుమారుడు .. ధర్మారావే ఫిజిక్సు లెక్చరర్ తమ్ముడు ...." అని మంజులత తన కథ ముగించింది.

నేనలాగే ప్రమాన్పడిపోయాను ఎంత విషాద గాథ దీనినంతటినీ ఈమె ఎలా భరించగలిగింది? ఎంత సహనము.....

జడ్జీగారు కళ్ళు అశ్రువులతో నిండిపోయాయి. మెల్లగా రుమాలుతో తుడుచుకుంటున్నారు. గద్గద స్వరంతో "మంజులతా.... నన్ను క్షమించు నా వలన్నే నీకీ దశ పట్టింది .... ఆ నాడొక్క తప్పు చెయ్యబట్టేగదా ఈనాడీ దుర్గతి ..ఇంతకాలము నిన్నెంతగానో నిందించేవాడిని నా జీవితం నాశనం చేశావని . కాని నిజంగా నీజీవితమే నేను నాశనం చేశాను" అన్నారు "ఇప్పుడు విచారించి లాభం ఏముంది. ఇందులో తప్పు ఇద్దరిదీను...ఇద్దరికీ భాగం వుంది. ఇద్దరం భాగస్వాములం....అదంతా ఓ పీడకల" అని గంభీరంగా పలికింది.

* * *

ఆ రోజునుండి జడ్జీగారి మనోవ్యాధి ఎక్కువయినట్లుంది ఎప్పుడూ "రామం మంజులతకు నేనెంతో అన్యాయం చేశాను ఆమె జీవితం నామూలంగా ..బుగ్గిపాలయింది .. దీనికి నాకేమీ శిక్ష లేదా మంజులతకు నేను న్యాయం చేకూర్చలేనా .. ఈ కేసు ఎలాగయినా తప్పుతుందా" అని వాగుతుండేవారు

ఆ రోజే కేసు విచారణ. ముద్దాయి సాక్షులు అంతా విచారించబడ్డారు. సాక్ష్యం ప్రకారం ముద్దాయి హంతకుడే .అందరూ మరణశిక్ష పడుతుందనుకుంటున్నారు

అందరూ జడ్జీగారి తీర్పుకొరకు వేచి ఉన్నారు "ముద్దాయి నిరపరాధి. పరిస్థితుల ప్రాబల్యంవలన ఈ హత్య గావించవలసి వచ్చింది." అని జడ్జీగారు నిర్ణయించారు

కోర్టులో కోతాహలము బయలుదేరింది.

ఆ మరుసటిరోజు నాకు కోర్టులో తెలిసిన విషయమేమంటే జడ్జీగారు రిజైన్ చేశారని.

ఆతురతతో జడ్జీగారింటికి వెళ్ళాను. నరసన్న ఒక కాగితం నాచేతికిచ్చాడు. జడ్జీగారు బయటకు వెళ్ళారంటూ.

రామం,

ప్రస్తుతానికి నాకు ఆప్తుడవు నీవే నా ఇల్లు నీపేర వ్రాశాను ఆస్తినంతా మంజులత—రఘుల పేర వ్రాశాను నేను కోరేది అది వారికి క్షేమంగా అందజేయమని అంతటితో నా పాపం పరిహారమవుతుంది. నేనూ ఋణ విముక్తుడనవుతాను ... నాకోసం ప్రయత్నం అనవసరం, అదంతా వృధా. నేనేమి చెయ్యదలచుకొన్నానో నాకే తెలీదు...ఇప్పటికి నేను విముక్తుడనయ్యాను

ప్రసాద్.

★

వాత్సల్యాపథం

(35వ పేజీ తరువాయి)

వేరే వుండచ్చు" అని లేచి విసురుగా చెయ్యి కడుక్కుని గదిలోకి వెళ్ళి బట్టలు వేసుకోనారంభించాడు సోమశేఖరంగారు తెల్లబోయారు తను ఇంతవరకూ మంచిగా చెప్పుకొస్తుంటే, ఇటువంటి పెడసరపు సమాధానం వస్తుందని వూహించలా. ఆ క్షణంలో కూతుర్ని తీసుకు వెళ్ళిపోదామనిపించింది కానీ అనుభవజ్ఞుడు కాబట్టి రామం కుర్ర తనంచేత అలా అన్నాడని, తను వోపికపట్టి ఇంకా ప్రయత్నించాలనీ అనుకున్నాడు.

"ఒరేయ్ రామం పెద్దవాణ్ణి. నీ మంచికోసమే చెబుతున్నాను మిమ్మల్ని కనీ, పెంచి మీకోసం కష్టాలనుభవించి మీరు సుఖపడితే చూసి సంతోషించే వాళ్ళమేగాని పరాయివాళ్ళంకాదు నువ్వు నడుస్తున్న దోవ మంచిదికాదు. " అని సోమశేఖరంగారు చెప్తూంటే వినిపించుకోకుండా రామం వెళ్ళిపోయాడు, బయటకు.

"ఎందుకు నాన్నా నా గురించి మీరు కూడా బాధ పడ్తారు? ఆ పిల్లల్నిద్దర్నీ తీసుకొని వెళ్ళిపోండి నా మొహాన్ని ఏం రాసుంటే అదే జరుగుతుంది" అంది జానకి.

సోమశేఖరంగారు కూతురివైపు చూశారు ఆయన హృదయం దహించుకుపోయినట్లయింది తను కని పెంచి ప్రేమతో లాలించిన బిడ్డ, పరాయిదై పోయి తనవల్ల తీర్చబడరాని కష్టంలోవుంది. ఆడపిల్లను కన్నందుకు ఇది శిక్ష కాబోలుననిపించింది ఒక్క నిట్టూర్పు విడిచి లేచారు.

రాత్రి మూడు గంటల దాకా తండ్రీ కూతురూ రామంకోసం ఎదురుచూసి చిన్న కునుకు తీసారు. రామం మర్నాడు ప్రొద్దున్న వచ్చాడు. కాలకృత్యాలు తీర్చుకొని బట్టలు వేసుకుంటూంటే జానకి కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది. త్రాగేసి వెళ్ళిపోయాడు.

సోమశేఖరంగారు రామానికి సామంగా చెప్పి లాభంలేదని నిశ్చయించుకున్నారు. ఇంకొక నాలుగు రోజులుమాసి కూతుర్ని మనవల్ని తీసుకువెళ్ళిపోదామనుకున్నాడు రామం వీళ్లేనంతవరకూ తనను తప్పించుకు తిరుగుతున్నాడు

ఆ వూళ్లో కొంతమంది తెలిసిన వాళ్ళద్వారా రామం నడవడిక గురించి పూర్తి వివరాలు సేకరించారు, సోమశేఖరంగారు, కొందరు ఈ విష

యాలన్నీ రామం పై అధికార్లకు తెలియజెయ్యమనీ, వాళ్ళచేత రామానికి బుద్ధి చెప్పించి చూడమన్నారు అలా చేస్తే అభిమానంకొద్దీ వుద్యోగాన్నే వదిలిపెడ్తాడేమోనని సందేహించేరు సోమశేఖరంగారు.

తన మాట వినకపోవడం తప్పుదారిని నడవడం జీవితానుభవం లేకపోవడం ఈ మూడూ వున్న రామాన్ని ఎలా లొంగదియ్యాలో సోమశేఖరంగారికి బోధపడలేదు. ఇంకా తనేమైనా అంటే రామం ఈమాత్రం కూడా గౌరవం చూపించకపోవచ్చు.

రెండు రోజుల తరువాత ఒకనాటి మధ్యాహ్నం భోంచేసి సోమశేఖరంగారు పడక కుర్చీలో విశ్రమించారు జానకి భర్త రాడనుకొని భోంచేసి వంటింటి గడపపై తల పెట్టి నేలమీద నిద్రిస్తోంది. పెరట్లో రఘూ, శ్యామలా ప్రక్కయింటి వాళ్ళ పిల్లలు నలుగురైదుగురితో కలిసి ఆడుకుంటున్నారు

రఘు చాలా చురుకైనవాడు. దుడుకువాడు కూడాను. వాడికి సినిమా పాటలన్నీ వచ్చును ఖరగ్‌పూర్‌లో వుండడంవల్ల హిందీ బాగా పట్టుబడింది. పిల్లలందర్నీ పోగుజేసి, తను హిందీ సినిమా యాక్టర్లు జానీవాకర్, రాజుకపూర్‌లలాగా నటనలు చేస్తూ పాటలు పాడేవాడు వాడు ఎవరైనా పెద్దవాళ్లేపనైనా చేస్తే వాళ్ళ వెనక్కాల ఆపనిచేసి వాళ్ళను వెక్కిరిస్తాడు. కొత్తగా వాడు ఎక్కడ చూసాడో ఒక చేత్తో సిగరెట్టు పట్టుకుని గుప్పు గుప్పుమని పీలుస్తూ, చంకలో బుడ్డి పెట్టుకొని జుట్టు మొహంమీదకిపడిపోతూంటే తూలుతూ నడుస్తూ తాగుబోతువాడిలాగా పిల్లలందరూ "షరాబీ షరాబీ" అంటుంటే వూగిపోతూ "మై మై షరాబీనహీ తూ తూ—షరాబీహై" అంటూ 'ఏక్షన్' చెయ్యడం ఆరంభించాడు. చేతిలోని సిగరెట్టుకు బదులు పొడుగాటి పుల్ల పట్టుకొనేవాడు. చంకలో ఖాళీ సీసా పెట్టేవాడు.

రామం అవాళ మధ్యాహ్నం డ్యూటీనుంచి బండిదిగి వచ్చాడు మంచి ఎండలో స్టేషన్‌నుంచి వచ్చాడు. కడుపులో బాగా ఆకలేస్తోంది జేబులో డబ్బేమీలేదు అంతకి నాల్గు రోజుల క్రితమే పేకాటలో చాలా పోయింది. ముందు గదిలో పడక కుర్చీలో వెనక్కి చేరబడి నిద్రిస్తున్న సోమశేఖరంగారు కన్పించారు లోపల వంటగది దగ్గర జానకి గాఢమైన నిద్రలో వుండడం చూశాడు పెరట్లోకి వెళ్ళాడు. అక్కడ అతనికి కన్పించిన దృశ్యం రఘు అవాళ ఆనాడెక్కడనుంచో సిగరెట్టు పీక సంపాదించి వెలిగించి దాన్ని పీలుస్తూ—పొగతో వూపిరాడక దగ్గుతూ తాగుబోతువాడిలా తూల్తూ నడుస్తున్నాడు. చుట్టూ జేరిన పిల్లలంలా నవ్వుతున్నారు. శ్యామల కూడా అక్కడే వుంది

రామానికి ఈ దృశ్యం చూడగానే విపరీతమైన కోపం వచ్చింది. గబగబావెళ్ళి రఘును బాదడం మొదలెట్టాడు. పిల్లలంతా పారిపోయారు రఘూ రామం కొట్టే దెబ్బలు భరించలేక "అమ్మో" "అమ్మో" అని కేక లేస్తున్నాడు సోమశేఖరంగారి కేకలు విని పెరట్లోకి పరిగెత్తారు అంతకు ముందే జానకి పరిగెత్తి వెళ్ళి రఘూని, శ్యామలని కౌగలించుకొని "కొట్టకండి" అని బ్రతిమిలాడు

వాత్సల్యోపధం

తోంది రామం జానకిని తోసేసి రఘూని కొట్టబోతుంటే సోమశేఖరంగా రతని చెయ్యి పట్టుకున్నారు

"ఏమిట్రా ఇది పిల్లవాడిని చంపేశ్తావా? ఏంచేశాడు వాడు?"

"ఏంచేశాడా? వేలెడున్నాడో లేడో వెధవ సిగరెట్టు తాగుతున్నాడు. తాగుబోతులా వేషాలు వేస్తున్నాడు. వీణ్ని ఏం చేసినా పాపం లేదు"

"చంటి పిల్లాడికేం తెలుసురా? ఎవరో ఆపని చెయ్యడంచూసి తనూ, తెలియక అదే పని చేశాడు ముందు లోపలికిరా. జనకీ, పిల్లల్ని లోపలికి తీసుకురా" అని రామాన్ని లోపలికి తీసుకువెళ్ళారు

రామం కాళ్ళూ చేతులు కడుక్కొని, జానకి వడ్డించగా భోంచేశాడు. భోంచేసి మాట్లాడకుండా బయటికి వెళ్ళిపోయాడు ఆ సాయంకాలమల్లా వూరంతా

> ఒక పెదమనిషి, విందు తర్వాత, ఆ విందు ఎంత బావుందో చాలాసేపు మాటాడుతూ "మరింకొక్క గ్లాసు మంచి నీళ్ళు త్రాగితే నేను మాటాడే స్థితిలో కూడా వుండే వాణ్ణికాను" అంటున్నాడు... త్వరగా! త్వరగా ఆ పెద్దమనిషికో చెంబుతో మంచినీళ్ళివ్వండి" అన్నదో గొంతు.
>
> శ్రీమతి ఆర్. కె. ప్రేమవతి
> (యాటూళ్ళూరు)

తిరుగుతూనే వున్నాడు ఏపనీ చెయ్య బుద్ధి పుట్టలేదు ఆఖరికి పేకాటకి కూడా వెళ్ళాలనిపించలేదు మనస్సులో అనేక ఆలోచనలు పరిగెత్తసాగాయి

ఒక్కొక్క సంఘటన మనిషిని బాగా కదల్చి వేస్తుంది. రామం ఇన్నాళ్ళూ తన భార్యా బిడ్డల గురించి ఎప్పుడూ ఆలోచించనేలేదు. ఎంతసేపూ తన గురించే ఆలోచించుకునేవాడు. ఈనాడు అతని మనస్సంతా మొట్ట మొదటిసారి రఘు ఆక్రమించాడు రఘు గురించి తను ఎప్పుడూ వుదాసీనంగానే వున్నాడు. బహుశా తనకు తెలియకుండానే తన మనస్సులో రఘూమీద ప్రేమా, ఆందోళనా దాగి వున్నాయేమో! ప్రతీ తండ్రికీ తన బిడ్డ గురించి ఆశలూ, ఆదర్శాలూ వుంటాయి కాబోలు! తనకన్నా మంచివాళ్ళూ, విజ్ఞానవంతులూ, ఆదర్శజీవులూ కావాలి తన బిడ్డలు అని ప్రతి తండ్రీ వాంఛిస్తాడేమో! బిడ్డల్ని ప్రేమించడంలోనూ, వాళ్ళ మంచి కోరడంలోనూ మానవుడికి ఏదో ఆనందంవుంది. రఘు తను కన్నకొడుకు వాడొక దగుల్బాజీ, ముష్టి వెధవ, బికారీ, రౌడీ అయితే బాధపడే దెవరు? తను! బహుశా అందుకు కారకుడు కూడా తానే అవుతాడు తాను ఏనాడూ వాళ్ళ సంగతి పట్టించుకోలేదు వాళ్ళు తనను వదిలి వెళ్ళిపోతే చాలుననిపించింది. వాళ్ళ యెడల తన కొక బాధ్యతుందనీ, అది నెరవేర్చకపోతే వాళ్ళూ తనూ కూడా నాశనం అయిపోతామనీ తోచలేదు.

రామానికి మామయ్య మాటలు జ్ఞాపకమొచ్చాయ్ "ఒరేయ్ బాధ్యత అనేది అప్పు లాంటిది. ఇవాళ దాన్ని తీర్చకపోతే రేపు వడ్డీతోసహా ఇంకా భారమవుతుంది కొన్నాళ్ళకి పూర్తిగా పెరిగిపోయి తీర్చడం నీకలవికాకుండా అయిపోయి నిన్ను పాతాళానికి తొక్కేస్తుంది" అన్నాడు మామయ్య. తను పిల్లల గురించి శ్రద్ధ తీసుకోకపోతే తనకి మల్లే ఇంకెవరు శ్రద్ధ తీసుకుంటారు? నిజమే! జానకిఅంటే తన కిష్టంలేదు. అది తన కర్మ. తన దురదృష్టంకోసం పిల్లల్ని నిరపరాధుల్ని దండించడం అనవసరం.

తనెప్పుడో ఒకసారి చదివిన వ్యాసం జ్ఞాపకమొచ్చింది రామానికి అందులో నేరస్థులైన పిల్లలు సాధారణంగా విచ్ఛిన్న కుటుంబాలలోంచే వస్తారనీ, 'జీనియస్' లనదగిన పిల్లలు మంచి కుటుంబ వాతావరణంలోంచి వస్తారనీ వుంది. రామానికి రఘూ బాగుపడాలనీ, వాడి అభివృద్ధికోసం శ్యామల సుఖంకోసం తనెన్ని కష్టాలైనా భరించాలనీ అనిపించింది త్యాగంలోవున్న ఆనందం వూహ ద్వారా రామానికి తోచింది.

తిరిగి తిరిగి రాత్రి పది గంటలకు ఇంటికి చేరుకున్నాడు రామం ఇంట్లో అంతా మేలుకొనేవున్నారు. రఘూ పక్కమీదస్పృహ లేకుండా పడుకున్నాడు. జానకీ, సోమశేఖరంగారూ పక్క దగ్గర కూర్చున్నారు రఘు మూలుగుతున్నాడు.

రామం ఖంగారుగా జానకిని "ఏం జరిగింది?" అని అడిగాడు.

రఘుకి సాయంకాలంనుంచి విపరీతమైన జ్వరం వచ్చిందనీ, అప్పటినుంచి అలాగే మూలుగుతూ పడుకున్నాడని జానకి చెప్పింది.

రామం రఘుని "రఘూ" అని పలకరించాడు. వాడు కళ్ళు విప్పి తండ్రి వైపు చూసి భయంగా మొహం పెట్టాడు "నేనేరా. ఫరవాలేదు ఇదిగో నీకోసం మంచి మిఠాయి తెచ్చాను చూడు" అని జేబులోంచి ఒక పొట్లంతీసి రఘుకిచ్చాడు. రఘూ పొట్లం తీసుకొని తల్లివేపు చూశాడు. రామం ప్రవర్తన జానకి కూడా అర్థం కాలేదు రామం గొంతుకలోఇలాటి మార్దవం ఆమె ఏనాడూ చూసి వుండలేదు. కొడుకుని మిఠాయి తినమంది.

రఘూ భయపడడంచూసి రామం వాణ్ణి తన చేతుల్లోకి తీసుకొని "భయంలేదురా నాన్నా. ఇంక నిన్నెప్పుడూ కొట్టనులే" అన్నాడు వణుకుతున్న కంఠంతో జానకి వైపు చూసి. "జానకి ఇలా రా. రఘూ మంచివాడుకదూ! ఇంకెప్పుడూ అలాటి పని చెయ్యడుకదూ! రేపు వాడికి మంచి బట్టలు కుట్టిద్దాం చక్కని జోళ్ళు కొంటాను. వాడు ఎంతో బుద్ధిగా చదువుకుంటాడుకదు జానకీ . .." అంటూంటే ముందు గదిలోంచి భయటవరండాలోకివచ్చిన సోమశేఖరంగారుఆకాశంలోని నక్షత్రాలకేసి చూస్తూ "రామచంద్రప్రభో ఇప్పటికి నామీద దయ గలిగిందా!"అనుకున్నారు. ★



వనితా వాణి

ఆడవారూ—అంగళ్లూ

శకుంతి శారదాంబగారు వ్రాసిన "ఆడవారూ—అంగళ్లూ" అన్న వ్యాసం ఆశ్చర్యమును కలిగించేదిగా ఉన్నది. పురుషులకు కావలసిన వస్తువులను స్త్రీలు కొని తేకూడదనీ అది మహాపరాధమనీ రచయిత్రి అభిప్రాయంగా కనిపిస్తోంది. పురుషుడు స్త్రీకి, స్త్రీ పురుషునకు సహాయపడుటయే కదా లోకధర్మము. ఎప్పుడో ఒకప్పుడు మగువ తన మగనికి కావలసినవి, మగవాడు తనమగువకి కావలసినవి తీసికొనివస్తే తప్పేమీలేదు. స్త్రీ అంగడికివెళ్ళి పురుషునకు సంబంధించిన వస్తువులను తీసుకొని రావటం హద్దుమీరినట్లు కాదు.

అయ్యదేవర జయలక్ష్మి
(హైదరాబాదు)

* * *

ఆఫీసుకాదు

వి. బాల గారి వ్యాసము "ఆ(ఫీ)సుకాదు" చదివాను. వారితో సంపూర్తిగా ఏకీభవిస్తున్నాను. భార్యా భర్తల హక్కులు వేరుచేసి, వాటికోసం పోరాడుతూ, దాంపత్యజీవితాన్ని దుఃఖమయం చేసుకునే కంటే, వారి హక్కుల్ని కలుపుకుని, ఆదర్శాలూ, ఆశయాలను ఏకం చేసుకొని, ఒకరుగా మెలగాలి. ఎట్టి సమయంలోనూకూడా నా భర్త నన్ను సుఖపెట్టటంలేదనిగానీ, మలకపచేస్తున్నారనిగా, ఇరుగుపొరుగులతో చెప్పుకోవటం కేవలం నలుగురి నోళ్ళలో పడటానికేగానీ, వారి దాంపత్యానికి సరియైన పరిష్కారమార్గం కానేరదు.

అరవింద (కడప).

* * *

వి. బాలగారు వ్రాసిన "ఆఫీసుకాదు" అను వ్యాసం మొగవారి మెప్పుపొందాలని వ్రాసినట్లుగా ఉంది

"నీకు, నాకు సంబంధంలేదు. నాఇంటినుంచిపో అంటే స్త్రీ ఏం చెయ్యగలదంటారు?" అని బాలగారి ప్రశ్న. ఈ వాక్యాలు చదవటానికే చికాకు అనిపించింది. వారి ప్రశ్నకు జవాబుగా అల్లా అన్నవాడు భర్తేనా? అని నా ఎదురుప్రశ్న.

వి. ఇందిరా సీతాపతిరావు (తాళ్ళూరు.)

* * *

వి. బాలగారు వ్రాసిన ఆఫీసుకాదు చాల బాగుంది. భార్యప్రవర్తన భర్త ఆనందానికి మూలం అన్న విషయం ప్రతి స్త్రీ గ్రహించాల్సిన అవసరం ఎంతైనా వుంది. భర్త యింటికి వచ్చేటప్పటికి తీరని కోరికలకోసం వ్యథ చెందుతూ అతన్ని బాధపెడుతూండడం, పూర్తి నిర్వేదంతో అతన్ని శ్రమపెడుతూండడం ఏ స్త్రీకి భావ్యముగాదు.

'కాంతి శ్రీమతి' (కాకరపర్రు)

* * *

వి. బాలగారు వ్రాసిన "ఆఫీసుకాదు" వ్యాసము చాల బాగుంది. ఈ రోజులలో కొందరి ఆడవాళ్ళలో అమాయకత్వము, అజ్ఞానము, మూర్ఖత్వము ఉన్నసన్న సత్యాన్ని తెలియపరిచారు. స్త్రీ పురుషులిద్దరు సమానమైన బాధ్యత వహించినపుడే సంసారము స్వర్గముగా వుంటుంది.

శ్రీమతి భమిడిపాటి నాగరత్నమాణిక్యం (విజయనగరం)

* * *

చెప్పుడుమాటలు

టి. సరోజగారు వ్రాసిన "చెప్పుడుమాటలు" అన్న వ్యాసంలోలాగే పీటలమీద పెళ్ళిళ్ళు చెప్పుడు మాటలవలన ఆగిపోతూవున్నవి. మా బంధువులలో ఈమధ్య పిల్లవాడికి పిల్ల, పిల్లకు పిల్లవాడు నచ్చారు. తాంబూలాలు తీసుకున్నారు. ప్రధానంకూడా జరిగిపోయినది. ఇప్పుడు పిల్లతాలూకువాళ్ళు ఎవరో చెప్పిన మాటలు విని అమ్మాయికి మరొక సంబంధం వెతుకుతున్నారు.

శ్రీమతి భ్రమరాంబా రామచంద్రరావు
(విజయవాడ 1.)

* * *

"టి. సరోజగారి "చెప్పుడుమాటలు" అనేవ్యాసము చదివాము. మాటలు చేరవేసేవారిని దుయ్యబట్టడము సబబుగానేవుంది. వారిమాట లాలకించి తప్పని సంసారాల్లో చిచ్చుపెట్టుకొనేవారి వేమునాలో నా కర్థముకావడములేదు. స్వంతబుద్ధి నుపయోగించి వారి మాటల్లో యదార్థమెంతవరకు వున్నదో గ్రహించవలసిన బాధ్యత మనపై ఉన్నది. పాము కరవడము, తేలు కుట్టడము సహజమే. అదే విధముగా సంఘములో కొంతమందికి అక్కడి మాటలు యిక్కడ, యిక్కడి మాటలు అక్కడచెప్పి, స్వలాభము చూసికొనుట సహజలక్షణము. ఆ లక్షణాన్ని వారిని వదలుకోమనడంకన్నా అటువంటివారిని సంఘములో పిడపురుగుల్లాగా అస్ప్రశ్యుల్లాగా భావించి దగ్గరకు రానివ్వకుండాచేస్తే వారివల్ల మనకేమాత్రం హాని కలుగనేరదు.

బి. వి. ఇందిరారమణరావు (యు. కె. సెంటు.)

* * *

టి. సరోజగారు వ్రాసిన "చెప్పుడు మాటలు" వ్యాసము చాల బాగుంది. సాధారణంగా సంసారాల్లో జరిగే సంఘటనలు వ్రాశారు. వారు వివాహాలలో జరిగే సంఘటనలను మాత్రమే వ్రాశారు. నిత్యజీవితంలో కూడా ఇలా చెప్పుడుమాటలు విని సంసారాలు పాడుచేసుకునేవాళ్ళు చాలమంది వున్నారు. ఈ చెప్పుడుమాటలవల్ల వచ్చే కష్టనష్టాలు ఆలోచించక సంసారాల్లో కలతలు తెచ్చుకొని, మనస్సులు పాడుచేసుకొని బాధపడుతున్నవారిని, చాలమందిని చూశాను. అలాంటివారు ఈ వ్యాసము చదివి అయినా సంసారాల్లో సుఖశాంతులు నెలకొల్పుకొనివుంటారని ఆశిస్తున్నాను. ఈ వ్యాసము వ్రాసిన సరోజగారికి నా అభివందనములు.

శ్రీమతి వసంతాప్రకాష్ (ఒంగోలు.)

* * *

మీవాళ్ళేంపెట్టారు

"మీవాళ్ళేంపెట్టారు" వ్యాసము చదివాను. ఎన్నో వ్యాసాలు, కథలు, నవలలు, సినిమాలు వెలువడినా అత్తలుమాత్రము మారలేదు. అసలు అత్తవరకెందుకూ కట్టుకున్నభర్తకు అత్తవారు ఎంతపెట్టినా తృప్తివుండదు. మీవాళ్ళేం పెట్టారేమిటి? అని భార్యను ఎత్తిపొడుస్తారు. చక్కని వ్యాసము వ్రాసినందుకు వసంతగారికి నా అభివందనలు.

గుడ్ల నారాయణి (మద్రాసు—2)


* * *

వసంతగారు వ్రాసిన మీవాళ్ళు ఏంపెట్టారు అను వ్యాసం చాలా బాగున్నది. అలాంటి సంఘటనలు ముఖ్యంగా పల్లెటూళ్ళలో ఎక్కువగా జరుగుతుంటవి. ఇంటికి వచ్చిన కొత్తకోడలిని నలుగురి దగ్గిర చిన్నపుచ్చటము చాలా మంది అత్తగార్లకు అలవాటు. ఆ కోడలు ఎంత బాధపడుతుందో ఆలోచించరు.

పెంటపాటి లీలాదేవి (అమలాపురం)



మద్రాసు సినీలాబరటరీవారి "కత్తిపట్టిన రైతు"లో రాజసులోచన



గీతా పిక్చర్సువారి "ఋష్యశృంగ"లో విభాండకుడు (గుమ్మడి), ఋష్యశృంగుడు (హరనాథ్)

చిత్ర సమీక్ష :

చిత్రమూ కావ్యమేనా ? అన్నారు ఒక రచయిత. అందరి సహకారంతో నిర్మించే ప్రతి చిత్రమూ ఒక కావ్యమేనని గీతా పిక్చర్సువారు "ఋష్యశృంగ" లో నిరూపించారు వీనుల విందైన సంగీతంతో, కనువిందువైన ఛాయాగ్రహణంతో, అడుగడుగునా ఆనందం కల్పించే దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా పై సంస్థ, అమాయక ముని బాలకుని ఆస్వాద్యమారసభరిత గాథ "ఋష్యశృంగ" ను కమనీయ (చలన) చిత్ర కావ్యంగా రూపొందించారు ఈ దృశ్యకావ్యాన్ని ఇటీవల విజయాస్టూడియోస్‌లో పాత్రికేయుల సమక్షంలో ప్రదర్శించారు

సంక్షిప్తంగా యీ చిత్రకథ యిది దేవలోకంలో దేవపతి సమక్షంలో నృత్యం చేస్తున్న చంద్ర (కుచలకుమారి) భూలోకంలో ముగ్ధమోహనంగా తిరుగాడే హరిణాలపట్ల ఆసక్తితో ఆదమరచి శ్రుతిగతులకు విరుద్ధంగా నృత్యం చేయగా కోపావేశపరవశుడైన ఇంద్రుడు భూమిమీద లేడిగా జన్మించవలసింది శపిస్తాడు నిత్యనైష్ఠిక బ్రహ్మచారి విభాండక మహర్షివల్ల సంతానం పొందితే చంద్ర శాపవిముక్తురాలౌతుందని పరిహారం చెప్తాడు దేవేంద్రుని ఆజ్ఞ ప్రకారం చంద్ర భూలోకంలో విభాండకఆశ్రమంలో హరిణంగా తిరుగుతూ పుత్రోదయం కాగానే కుమారుని విభాండక మహర్షి కప్పగించి దేవలోకానికి వెళ్ళిపోతుంది

విభాండకమహర్షి ప్రజాపవాదుకు విసిగి పసిబిడ్డతో, శిష్యుడు మండూక శర్మతో (రేలంగి) కూడా నిర్జన ప్రదేశానికి వెళ్లి నివాసం ఏర్పరచుకుంటాడు


తలపైన కొమ్ము ఉన్న కారణంచేత ఋష్యశృంగ నామాంకితుడైన ఆ శిశువు పెరిగి పెద్దవాడవుతాడు అష్టాక్షరీ మంత్రంతో కుమారునకు అనితరసాధ్య పదవిని ఇప్పించాలని ఆకాంక్షించిన విభాండక (గుమ్మడి) మహర్షి ప్రయత్నాలకు, ఋష్యశృంగుని దీక్షకు, దేవేంద్రుడు (రఘురామయ్య) తన పదవి పోవచ్చునే భయంతో అడ్డు తగుల్తాడు విభాండకుని వద్దకు వచ్చి ఋష్యశృంగుని తపోదీక్షను విరమింప చేయాలని కోరి విఫలుడవుతాడు. ఎలాగైనా ఋష్యశృంగుని తపస్సు మాన్పించాలనే పట్టుదలతో దేవేంద్రుడు అంగదేశాన్ని పాలించే రోమపాద మహారాజు (నాగయ్య) చే అవమానితుడై ఆ దేశంలో కరువు కాటకాలు రావాలని శపిస్తాడు

కరువు కాటకాలతో అల్లాడుతున్న అంగదేశానికి, అరికాలక్షీమచక్రం ఉన్న ఋష్యశృంగుణ్ణి తీసుకువస్తే వర్షాలు కురిసి, దేశం సస్యశ్యామల మవుతుందని వశిష్ఠుడు ఆదేశిస్తాడు

విభాండకపుత్రుణ్ణి అంగదేశంలో అడుగు పెట్టించేందుకు పురుష ప్రయత్నాలు విఫలం కాగా రాజనర్తకి మాయ (రాజసులోచన) తన సోదరి గంగతో (గిరిజ) బయల్దేరి విభాండకాశ్రమం దాపులో పీఠం వేస్తుంది

మాయ తనను వైకుంఠ వాసిగా భావించి గౌరవప్రపత్తులతో పూజిస్తూ అంతా ఏక బ్రహ్మంగా భావించే ఋష్యశృంగుణ్ణి, తన హావభావ విలాసాలతో మురిపించి మైమరపిస్తుంది. అతివ కరస్పర్శచే అనిర్వచనీయఆనందం పొందిన ఆ అర్భకుడు స్త్రీలనసహ్యించే తన తండ్రికి దూర మవుతాడు

విభాండకమహర్షి ఆశ్రమంలో లేని లదన,



"ఋష్యశృంగ"లో రోమపాదమహారాజు (నాగయ్య), ఆయన కుమార్తె శాంత (ఆశాలత)

చూసి, ఋష్యశృంగుణ్ణి మాయ తమ దేశానికి తీసుకుపోతుంది. పంటలు లేక అలమటించి పోతున్న ప్రజల ఆక్రందనలు అర్థం చేసుకొని వర్షాలు కురిపిస్తాడు. దానితో ప్రజల బాధలు తీరిపోయి సకల సౌభాగ్యాలతో విలసిల్లుతుంది రోమపాదమహారాజు తమ పెంపుడు కుమార్తె శాంతను (ఆశాలత) ఋష్యశృంగుడి కిచ్చి వివాహం చేస్తాడు

కుమారుడు కనపడక ఆవేశకావేశాలతో అలమటించిపోతున్న విభాండక మహర్షికి మహావిష్ణువు (కాంతారావు) ప్రత్యక్షమై తన రామావతారానికి ఋష్యశృంగుడి వివాహం అవసరమని దశరథ మహారాజు చేసే పుత్రికామేష్టి యజ్ఞానికి తగిన ఋత్విజుడు ఋష్యశృంగుడేనని, దేవకార్యర్థం కారణజన్ముడైన ఋష్యశృంగుని ఆశీర్వదించవలసిందని ఆదేశిస్తాడు. నిజాన్ని తెలిసిన విభాండక మహర్షి అంగదేశం వెళ్లి నవదంపతుల ఆశీర్వదిస్తాడు. మంగళ వాక్యాలతో చిత్రకథ శుభాంతమవుతుంది.

ఈ చిత్రంలో పాల్గొన్న నటీనటుల్లో అగ్రతాంబూలం ఋష్యశృంగ పాత్రధారి హరనాధ్‌కు దక్కుతుంది. కన్నెరూప మెరుగని అమాయకుడుగా ఆయన అపూర్వమైన నటనను ప్రదర్శించారు. "వైకుంఠ వాసినులు ఇలా వెన్నెల తపస్సు చేస్తారు నాన్నా!" అంటూ, "మాయ మకాం మార్చగానే తన చిరపరిచిత స్థలాలు వర్ణిస్తూ ఇక్కడ వైకుంఠవాసితో వెన్నెల తపస్సు చేశా నాన్నా!" అంటూ చూపిన నటనా వైదగ్ధ్యం హరనాథ్‌ను ప్రేక్షకజన మనోహరనాథ్‌గా చేస్తుంది.

గుమ్మడి తన పాత్రకు తగిన న్యాయం చేకూర్చారు. మండూకశర్మగా రేలంగి, మేధావులుగా గణపతిభట్లు, వంగర, సీతారాం యదోచితంగా హాస్యాన్ని అందించారు.

నటీమణులలో రాజసులోచన, గిరిజ చక్కగా నటించారు 'క్లోజప్' తీయకుండా ఉంటే ఆశాలత బాగా రాణించవచ్చు

అక్కడక్కడ ఒకటి రెండు అశ్లీలాలు దొర్లినా (జూనియర్) సముద్రాల రచన పరసంగా, సవ్యంగ్యంగా సాగిపోయింది. పాటలు కూడా చాలా బాగున్నాయి పాటలకు బాటలు చూపిస్తూ శ్రీ టి. వి రాజు నిర్వహించిన సంగీతం చాలా ప్రశంసనీయంగా ఉంది. ఏవో ఒకటి రెండు పాటలు పాత బాణీల పోత లనిపించినా సర్వజనాహ్లాదాన్ని కలిగిస్తాయి ఉన్నపాట లన్నిటిలోను దాదాపున 5, 6 దాకా ప్రజామోదం పొందవచ్చు "అందాలు చిందే రూపం" అన్న పాట సంగీతంలోను, సాహిత్యంలోను సమ్మేళనం పొందింది. "లీలాకేళికి వేళ యిదే", "కళయే దైవం" అన్న పాటలు శ్రవణసుఖదాలుగా ఉన్నాయి. ఒకటే ఒకటే ఒకటే అన్న పాటలో వ్యంగ్యాన్ని, అభినయంలో వ్యక్తం చేయకుండా ఉంటే చాలా బాగుండేది.

ఛాయాగ్రహణం చాలా ప్రశంసనీయంగా చిత్రం స్థాయికి తగ్గకుండా నిర్వహించటం జరిగింది.

అన్నిటికన్న తలమానికంగా ఉన్నది శ్రీ ముక్కామల దర్శకత్వం. కళాకారులను ఎన్నుకోటం దగ్గర్నుంచి ఆయన ప్రతిభ వ్యక్తమవుతోంది. చెప్పదల్చుకున్న భావాన్ని మాటల ద్వారా గాక చేతల ద్వారా చెప్పించటంలో (పింబాలిజంలో ఒక పద్ధతి) ఆయన కృతకృత్యు డయ్యారు. ఆనంద మీనాడే అని రాకుమార్తె శాంత పాడిన పాటల్లో ఆది మూర్తిత్రయంతో ఐక్యత భావించి రూపించగల్గిన ముక్కామల ప్రతిభ ఎంతైనా ప్రశంసించ దగ్గది. ఈ చిత్రాన్ని చూచినవా రందరికి శ్రీ ముక్కామల దర్శకుడుగానే ఉంటే బాగా రాణిస్తాడనే భావం కల్గుతుంది

ఇంత ఉత్తమచిత్రంలో కూడా కొన్ని లోపాలు స్పష్టంగా కన్పిస్తాయి రోమపాద మహారాజు సభ, దేవసభ, చిత్ర స్థాయికి తగ్గట్టు లేవు. వాటిని ఇంకా కొంత ఉదాత్తంగా నిర్మించి ఉండాల్సింది. కథనం విషయంలో కొన్నిచోట్ల అనవర మనిపించే చర్చలు (మంత్రితో మాయ చర్చ) వివాదాలు చేయుట లాంటివి తీసివేస్తే చిత్రం ఇంకా బాగుండేది. అయినా మిత మెక్కడికి ? శీతాంశు డంతటివాణ్ణే పట్టుకుని 'కళంకి' అన్నారు మనవారు

ఆద్యంతాలూ ఎక్కడా అసభ్యత గోచరించకుండా అపురూపదృశ్య కావ్యంగా, ఉత్తమ కళాఖండంగా నిర్వహించిన దర్శకుడు శ్రీ ముక్కామల నిర్మాత శ్రీ పి. ఎస్. శేషాచలం ఎంతైనా ప్రశంసనీయులు.

కళాభిరుచి ఉన్నవారు, కాలక్షేపాభిలాషులు తప్పక చూడదగ్గ ఉత్తమ చిత్రం గీతా పిక్చర్సు వారి "ఋష్యశృంగ"

'నాగరాజ్' ★



మద్రాసు సినీప్రేక్షకసంఘం నిర్వహించిన బాలట్‌లో ఉత్తమ నటీమణిగా (తెలుగు చిత్రాలలో) ఎన్నికైన శ్రీమతి సావిత్రి.

"మాబాబు" ఉత్తమ
తెలుగు చిత్రంగా ఎన్నిక

ప్రగతివారు నిర్మించిన 'మాబాబు' 1960 సంవత్సరపు (ఉత్తమ తెలుగు) చలనచిత్రంగా ఎన్నికైంది మద్రాసులో సినీ ప్రేక్షక (ఫాన్స్) సంఘంవారు ఏర్పాటుచేసిన బాలట్‌లో ఈ చిత్రం ప్రథమస్థానం పొందింది

ప్రగతివారి 'మాబాబు' మాత్రమే గాక, "రణధీర కంఠీరవ (కన్నడ), "పడిక్కాద మేదై" (తమిళ), వుమ్మ' (మలయాళం) అన్న చిత్రాలు కూడ ఆయాభాషల్లో, 1960 లో తయారైన ఉత్తమ చిత్రాలుగా ఎన్నికయ్యాయి.

ఉత్తమ నటుడుగా · ఎ నాగేశ్వరరావు (తెలుగు. మహాకవి కాళిదాసు), రాజకుమార్ (కన్నడ : భక్త కనకదాస), శివాజీ గణేశన్ (తమిళ పడిక్కాదమేదై) తిక్కురసి (మలయాళం ఉమ్మ)

ఉత్తమ నటీమణులుగా . శ్రీమతులు సావిత్రీ గణేశ్ (తెలుగు : చివరకు మిగిలేది ?), కృష్ణ కుమారి (కన్నడ భక్త కనకదాస), సౌకార్ జానకి (తమిళం . పావై విళక్కు), బి. ఎస్. సరోజ (మలయాళ . ఉమ్మా), ఎన్నికయ్యారు

సహాయ పాత్రధారుల్లో ఉత్తములుగా శ్రీయుతులు గుమ్మడి వెంకటేశ్వరరావు (తెలుగు : ఋణానుబంధం), ఉదయకుమార్ కన్నడ · భక్త కనకదాస), ఎస్ వి రంగారావు (తమిళ : పడిక్కాద మేదై), టి. ఎస్ ముత్తయ్య (మలయాళ : స్త్రీ హృదయం) ఎన్నికయ్యారు

సహాయ పాత్రధారిణులలో ఉత్తమ స్థానం శ్రీమతులు సూర్యకాంతం (తెలుగు : "శాంతి నివాసం"), ఎం. ఎస్ రాజం (తమిళ: పావై విళక్కు), చండిని (మలయాళం : స్త్రీ హృదయం) లకు లభించింది. కన్నడ చిత్రాల్లో ఈ స్థానం ఎవరికీ లభించలేదు

ఉత్తమ హాస్యనటులుగా శ్రీయుతులు రేలంగి వెంకటరామయ్య (తెలుగు "సమాజం), నరసింహరాజు (కన్నడ . రణధీర కంఠీరవ), కె. ఎ. తంగవేలు (తమిళ . తంగరత్నం), బహదూర్ (మలయాళం : "ఉమ్మా") ఎన్నికయ్యారు

దర్శకత్వంలో శ్రీయుతులు బి రామినీడు (చివరకు మిగిలేది), భీమ్‌సింగ్ (తమిళ · పడిక్కాద మేదై), సంగీత దర్శకత్వంలో : శ్రీయుతులు పెండ్యాల (మహాకవి కాళిదాసు), కె. వి మహదేవన్ (తమిళ: పడిక్కాద మేదై) లు, రచయితలుగా శ్రీయుతులు : పినిశెట్టి (నిత్య కళ్యాణం పచ్చతోరణం), ఆర్. కె. కణ్ణన్ (తమిళ : పార్టై తెరియుదుపార్), లకు; ఛాయా దర్శకత్వంలో : శ్రీ విన్సెంట్ (తమిళ . మీండస్వర్గం) కు ఉత్తమ స్థానం లభించింది.

బాల నటుల్లో ఉత్తమ స్థానం మాస్టర్ గోపాల్ (తమిళ : "విజయపురి వీరన్") కు లభించింది.

తెలుగు చిత్రం 'చివరకు మిగిలేది' కి ప్రత్యేక బహుమతి ఇవ్వవలసిందిగా న్యాయనిర్ణేతలు సిఫారసు చేశారు



"ఋష్యశృంగ"లో రాజనర్తకి మాయ (రాజసులోచన)

గతనెల 24 వ తేదీన మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటలులో (మైలాపూర్) శ్రీమతి సౌందరం కైలాసం అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పి. కుప్పుస్వామి (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) అధ్యక్షతన ఏర్పడిన న్యాయ నిర్ణేతలసంఘం నిర్ణయాలను అందించారు. ప్రేక్షక సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. కన్నయ్య ఎన్నికైనవారి జాబితా ప్రకటించారు.

లోక సభకు శ్రీ జగ్గయ్య పోటీ

ప్రఖ్యాత చలనచిత్రనటుడు శ్రీ కె. జగ్గయ్య రాజకీయాల్లో పాల్గొనబోతున్నారు. స్వస్థలం తెనాలి నియోజకవర్గంనుండి లోకసభకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడుతున్నారు.

"మార్కోపోలో" నిర్మాత భారత పర్యటన

సుప్రసిద్ధ చారిత్రక పరిశోధక యాత్రికుడు మార్కోపోలో చరిత్రను చిత్రంగా తీయాలనుకున్న నిర్మాత శ్రీ రావుల్ జె లెవీ షూటింగుకు అనువైన ప్రదేశాలు వెతుక్కునేందుకు భారతదేశంలో ప్రస్తుతం పర్యటిస్తున్నారు ఫ్రెంచి నటకుడు అలియన్ డెలాన్, గినాలొల్లొబ్రిగిడా, మెల్ ఫెర్రర్ పాల్గొనబోతున్న ఈ చిత్రాన్ని వెనిస్, ఇరాన్, భారత, నేపాల్, థాయిలాండ్ లలో నిర్మిస్తారు.

హరివంశము

సాందీపనిపర్వం - 17

తనకు కూర్చిన మిత్రము, భగవంతుడు అయిన శ్రీ కృష్ణదేవుడు వారణాసికి, అవిముక్తమునకు, ఆనందకాననమునకు విద్యాభ్యాసము నిమిత్తము వచ్చుచున్నా డనగా పరమశివునకు, శ్రీమత్ విశ్వేశ్వరమహాదేవునకు సంతోషమ్మైనది. అప్పుడు ఆయన శ్రీకృష్ణదేవునకు వలయు స్వాగత సత్కారములు జరుగుటకు తగు ప్రయత్నములన్నియు చేసినాడు. డుంఠికి కబురు పెట్టినాడు. కాలభైరవదేవుని పిలిపించినాడు దండపాణిని రాబనిచినాడు వారణాసియందు కాపురము పెట్టుకొన్న సర్వదేవతలను కొలువునకు రమ్మనినాడు శ్రీ విశాలాక్షీదేవితో, అన్నపూర్ణతో మాటాడినాడు. ఆయనకు శ్రీ మహావిష్ణువు తనకు పూర్వము చేసిన మే ళ్లన్నియు అప్పుడు మనస్సులో ఆడినవి విష్ణువు కడు చమత్కారి కానియెడల తన్ను మోహినీవేషమున ఎట్లు మరులు కొలిపెను ? అప్పుడు దేవత లందరు తన్ను ఇది యేమి శివుడు అన్నారు. జగదేకసుందరి, పార్వతీదేవి ఉండగా ఈయనకు ఇది యేమి పిచ్చి అన్నారు. భగవంతుడు మన్మథుని దహించెను కాని, జయించలేక పోయెను అన్నారు వాడు, ఆ మన్మథుడు, చిగురుటాకుల దొర; వానిని తాను తార్తీయీకమ్మైన నేత్రముతో దహించివైచినాడు అది జయించుట కాలేదు. విష్ణువు ఆడవేషము వైచుకొని తన్ను కికురించినాడు. పరమశివునకు నవ్వు వచ్చినది తల్లి, అన్నపూర్ణ "స్వామీ ! ప్రభువులు తమలో తామే నవ్వుకొనుచున్నారు ! నేను మాత్రము ఆ ఆలోచనమును వినరాదా!" అన్నది. "ఓసి ! పార్వతి ! విష్ణువు మోహినియై నన్ను కికురించుటను తలంచుచున్నానే మరల ఆయన కృష్ణుడై వారణాసి విజయంచేయుచున్నాడు. ఇచ్చట తిరిగి ఏమి వగలుపోవునో అని ఆలోచించు చున్నాను." అన్నాడు పరమశివుడు

తల్లి అన్నది. స్వామి ! ఇటుల కికురింపబడుట తమకు క్రొత్తయా ! మీకు జ్ఞాపకము ఉన్నదా ! మనకు వివాహమ్మైన తొలినాళ్లు. దేవతలు ప్రభువును పరీక్షకు పెట్టినారు రంభయా, పూర్వపియా, అది, నా రూపమును ధరించి నేను లేని వేళ రాగా ప్రభువులు చలించినారు అంతలో నేను వచ్చినాను మీకు ఎవరు ఎవరో తోచలేదు అప్పుడు నేను . . .

పరమశివుడు : అవును. అవును! పార్వతీ ! అప్పుడు నీవు లాస్యమును ఆరంభించినావు. ఆ వచ్చిన దేవతలకులట. చిత్తరపోయినది. దానికి కాలు ఆడలేదు. హస్తము ముద్రకురాలేదు. గ్రీవము అభిరామ భంగములుగా తిరుగలేదు అది స్థాణువు అయిపోయినది. పార్వతీ ! నీవు నన్ను రక్షించినావు

అమ్మవారు విచిత్ర శృంగారహేలా రమణీయముగా నవ్వినది భగవంతుడు తిరిగి విష్ణువునుగూర్చి ప్రసంగించినాడు 'పార్వతీ ! రేపు విష్ణువు వారణాసికి వచ్చును మనము ఆయనకు ఘనస్వాగతమును ఏర్పాటు చేయవలయును. అందుకు ఆనందవిపినమందలి సర్వ ప్రమథులను, గణాధిపతులను, పారిషదులను నియోగించుచున్నాను. నీవు ఏమందువు !"

అమ్మవారు ఏమియు అనలేదు స్వామి! విష్ణువును సత్కరించుటకన్న కావలయునది యేమి ! ఆయనవలన కదా, దివోదాసువలన పడిన కాశి తిరిగి మనకు దక్కినది" అన్నది.

భగవంతునకు ఆ వృత్తాంతమంతయు మనస్సులో ఆడినది అది బ్రహ్మకల్పము. "స్వాయంభువ మనువుకాలము ధరిత్రిలో అరువది యేడులు అనావృష్టి ఏర్పడింది ధరిత్రి వందురినది కడు ఉపద్రవమును పొందినది నిరుపేదలయిన మనుష్యులు అంబోధి తీరమును, అద్రి కాననప్రదేశములను ఆశ్రయించినారు అంగళ్లు తిరిగెడి మనిషి లేక మిటాడిపోయినవి గుడులు, పాడులు చిక్కిపోయినవి ఊళ్లు చెడినవి. వాపికోదకములు లేక వృక్షవాటములు వెరలు పోయినవి ఎక్కడ చూచినా వ్యాఘ్రములు మొదలైన క్రవ్యాద హింస్ర మృగములు చెలరేగినవి తాను సృష్టించిన ఇంత సృష్టియు, కరువుపాల్పడి, మోమును, కాళ్లను వాచి, ఏడ్వగా ద్రుహిణుడు దిటవు తప్పి భ్రమసి నివ్వెరపడిపోయినాడు ధరిత్రిలో రాజు లేడు. అది అన్ని రాష్ట్రములకు బాధ అయిపోయినది జగద్యోని చింతాక్రాంతు డయిపోయినాడు ప్రజాక్షయము వలన యజ్ఞాది క్రియలు ఉచ్చాటనము అయినవని, సవనాది క్రియానాశము వలన అధ్వరభుజులుగూడను హవిర్భాగ్యాద్యభావము వలన బుభుక్షాక్షోభమును వహించినారని ఆయనకు తిలపడినాడు సర్వంసహాచక్రము సర్వము ఇంద్రుడు వర్షములు కురియవివి బెండుపడిపోవడము చూచి విచారమును పొందినాడు. ఇప్పుడు ఈ నిఖిలక్షోణిని రక్షించెడివాడు ఎవ్వడు ? క్షోణీచక్ర రక్షణైకదీక్షా దురంధరుడు ఎక్కడ ఉన్నాడు ? శతానందుడు అందుకు అన్నియెడలను అన్వేషించినాడు మను వంశములో, రిపుంజయుడు అట్టివాడుగా ఆయనకు కన్పించినాడు. వాని దగ్గర ఔదార్యము ఉన్నది. శౌర్యము ఉన్నది. ధైర్యాదిగుణములు ఉన్నవి. అన్నివిధములను వాడు గరిష్ఠుడు, వరిష్ఠుడుపోలె కన్పించినాడు. బ్రహ్మ వానితో ఇట్లాఅనినాడు ఓయి ! రిపుంజయ ! ఓయి ! మనువంశమకుటమండన ! లవణాబ్ధి గరుసుగా నీవు ఈ నేలను ఏలవలయును నయ్యా ! మత్ప్రసాదమున అతీంద్రమ్మైన సామర్థ్యం నీకు కలకాలము కల్గుతుంది బర్హిర్ముఖస్నేహ పరివృత్తితో నీవు దివోదాసాఖ్య విఖ్యాతిని దాలుస్తావు వాసుకితనయ ఉన్నదే, విలాసినీరత్నము, అనంగమోహిని, అది నీకు భార్య అవుతుంది నీవు నా మాటను విని నిఖిల భూభువన రక్షాదీక్షకు పూనుకో"

రిపుంజయుడు అంజలి ఘటించినాడు "పరమేష్ఠి ! మహాప్రసాదము" అన్నాడు పదంపడి గంభీరభాషణముల పద్మభవునకు తిరిగి ఇట్లా అన్నాడు "పితామహా ! నన్ను నీవు కరుణచేసి, నీరధివేష్టితమ్మైన సకల ధరిత్రికి పట్టము కట్టుతాను అంటున్నావు అది సరే ! అయితే ఇక్కడ నాది ఒక బాస ఉన్నది ఆత్మను దానిని ఎగ్గుగా పట్టక వినగలను అంటే చెబుతాను."

పితామహుడు సరియే నన్నాడు

రిపుంజయుడు చెప్పినాడు . ,'తాత ! భోగులు క్రిందను, సువర్వులు పైనను ఉండటం పరిపాటి. వారిలో ఏ ఒక్కరు భూమిమీద కనుపించినా, నేను ఈ రాజ్యమును చేయను "

విధాత సరియే నన్నాడు అని వారణాసికి వచ్చి తన్ను కలుసుకున్నాడు "విశ్వనాథ ! రిపుంజయుని బాస ఇట్లా ఉన్నది నీవు ఏమని ఆనతి ఇస్తావు" అనినాడు

తనకు అప్పుడు ఏమీ తోచలేదు విధాత యేమో కార్యమును ఒక విధముగా సాధించుకొని వచ్చినాడు దానిని తాను ఏల కాదనవలయును ! "ద్రుహిణ ! నీ యిష్టమును అనుసరించియే జరగనీ" అనినాడు

రిపుంజయునకు, దివోదాసునకు, కాశికా నగ

హారిత శివశర్మ

హరివంశము

రంలో పట్టాభిషేకం జరిగింది ద్రుహిణుడు సత్యలోకమునకు వెళ్లిపోయినాడు దివోదాసుడు ఘంటాటంకారములతో, దుంధుభి ధ్వనులతో విశ్వక్షోణియం దంతటను చాటబంచినాడు. "దేవతాకోటులు మేదినిలో ఉంటే తప్పై పోతుంది. కుటుంబములతోసహా మీరు నాకమునకు పొండి. పాములకు, భూతములకు ఈ భూమిలో తావులేదు. పాములు పాతాళమునకు పోవచ్చును. భూతములు ఎచ్చటికైనా పోవచ్చును కాని భూమిమీద మాత్రం ఉండకూడదు" అంటూ దివోదాసుడు కాశిలో, శ్రీశైలంలో, కుంభకోణంలో, శోణార్కంలో, పుండరీకంలో, మహాకాళంలో, కాళహస్తిలో, కాంచిలో, శ్రీరంగంలో, రామేశ్వరంలో, తదితర దివ్యస్థానములలో ఘంటాడిండిమధ్వనులతో చాటినారు దేవతలకు భూమిలో తావు లేకపోయింది వెల్లగొడుగుల వెల్లుతో, టెక్కెయములు పెక్కువతో, ఆలవట్టములడాలుతో, సీవిరుల రేవతో, తాళవృంతముల డంబుతో, తాంబూలకరండముల పొంకముతో, కర్పూరీకళాచికాపీరగండో పధానమణిముకుర శయ్యాకటాహముల కల్మితో, మహైశ్వర్యాన్ని ప్రకటించుకొనుచూ త్ర్యంబక పీతాంబర హేరంబ భైరవదుర్గా వీరభద్ర ప్రధానులయిన నిర్జరులు, నిలింపమార్గమునుపట్టి, సవాహనులు, సాయుధులు, సపరివారులు, సశక్తులు, సాలంకారులు, కాశీపట్టణమునకు విజయంచేసినారు విశ్వేశ్వరుడు తమ్మేవిధమున ఆదేశిస్తాడో! మరి తనకు గూడ దివోదాసునాజ్ఞ మీర రానిది అయిపోయినది. తాను వారికి ఏమి చెప్పవలయును! మున్ను తన్నుగూర్చి మందరాచలం ఘోరతపం చేసిఉన్నది. తనమూపుపై, నందిమూపుపై వలె అధివసించవలసిందిగా కోరిఉన్నది తాను ఆ గిరీంద్రముమీద అధివసించి దివోదాసుని ప్రతిజ్ఞను చెల్లించవలయునని నిశ్చయించుకొన్నాడు. నానా దిగ్దేశ దేవతా సమూహాన్ని తిలకించి ఇట్లా అన్నాడు. ఓయి! సురలు! కమలోద్భవుడు జగద్ధితాన్ని కోరి వసుధాతలాన్ని యావత్తు దివోదాసునకు ఇచ్చినాడు. మరి తన రాజ్యంలో మనము దేవతలము, వుంటే రాజ్యం చేయనన్నాడు ఆ దివోదాసు. దేవతలు, అసురులు, సిద్ధులు, సాధ్యులు, గరుడులు, పన్నగులు ఎవ్వరూ ఈవాని రాజ్యంలో ఉండరాదట. ఫణులు పాతాళమున, నిర్జరులు నాకమున ఉండ తగినవారని దివోదాసుని మతము. నేను మందరాద్రికి పోతున్నాను. మీరు గూడ నాకమునకో, మందరాద్రికో బయలుదేరండి." కాశిలో ఒక్క దేవత ఆగలేదు. అందరు తనతో మందరాద్రికి వచ్చినారు. సారస్వతేశ్వరుడు రత్నజాతీశ్వరుడు, సప్తనాగరేశ్వరుడు, శైలేశ్వరుడు, త్రిపురేశ్వరుడు, ప్రహ్లాదేశ్వరుడు, భృంగీశ్వరుడు మొదలైన పరమేశ్వరులు, దివ్యజ్యోతిర్లింగమూర్తులు, శతసహస్రలక్షకోట్యర్బుదన్యర్బుదసంఖ్యాకులు, తన్ను అనుగమించినారు. విశాలాక్షి, ఢుంఢి, దండపాణి, తన్ను అనుసరించినారు. ఇట్లా తాము లవణపాథోధి వేలావేష్టితమైన

అల్లోనేరేడుదీవిని అధికరించి, ఇక్షురసాబ్ధి పరీతాంచలమైన ప్లక్షాంఘ్రి పద్వీపపరిధిని గడచి, హాలాకసోదన్వదభిమంత్రితమైన శాల్మదీప భూస్థలము దాటి, ఘృతపయోరాశి సంక్షప్తావథికమైన చంచత్కుశద్వీపజగతి జేరి, ఆ ద్వీపమునకు, రత్నాఢ్యమైన మకుటమునుపోలె ఒప్పారుతున్న, మందరమున కలకలధౌత మాణిక్యకందరమున, తాను, అంబితో కాపురం ఉండినాడు

దివోదాసుడు కాశీనగరం మొదలి రాజధానిగా రాజ్యంచేయడం ఆరంభం చేసినాడు. పెద్ద వేల్పులు పోగా చిరు వేల్పులు అతనికి సేవకులై జన్మదేశాలు వదలలేక కుంటి కుదుపులు పడుతూ అతని దగ్గర కొలువునకు చేరినారు. దేవతలకు దివోదాసుడు శత్రువు అనుకొని, దానవులు అతని మరుగు చొచ్చినారు దైత్యులు సేవకులై అతనిని కొల్చినారు. సిద్ధులు, విద్యాధరులు, రక్షస్సులు, తార్క్ష్యులు, కిన్నరులు, తుషితులు, భూతపిశాచ కుశ్మాండగణములు, డాకినీ ప్రేతరంకులు, శాకినులు, కాశిమీద మక్కువతో దివోదాసుని కర్కరీ పాదుకావీటికాకరండ పేటికలు తాల్చిభృత్యులై కొల్చినారు. రిపుంజయుని పరిపాలనం ధర్మయుతంగా సాగింది. శక్తిత్రయ చతురుపాయ షాడ్గుణ్యములు, కాలము, ఎరిగి దివోదాసుడు పెద్ద కాలం రాజ్యాన్ని నడిపినాడు అతని ఏలుబడిలో చాతుర్వర్ణ్యములు, చతురాశ్రమములు, తమ తమ ధర్మాలు తప్పక వర్తించినాయి పెద్ద వేల్పులకు ధరావియోగము హద్దులేని విచారాన్ని కల్గించింది వారు వియోగవేదనా దోదూయమానసులైనారు మరుద్గురుణ్ణి పురస్కరించుకొని మంతనం ఉన్నారు దివోదాసునకు రాజ్య పదభ్రంశం కావుటకు మార్గం ఏమిటి ? బృహస్పతి ఇంద్రాది దేవతలను చూచి ఇట్లా అన్నాడు "ప్రాణాపానవ్యానోదాన సమానవహ్నుల. తృప్తి తలకొన చేయగా నోపడునది అన్నము, ప్రాణము అన్నమునకు పర్యాయము మరి అగ్ని లేక అన్నము లేదు. ఆ అగ్ని మనలోనివాడు కదాక మారుతము ఎవ్వరివాడు ? వాడు మనము చెప్పినట్లు చేయడో! వరణు డెవ్వడు ? దేవతలలోనివాడు కాదా ? ఈ ముగ్గురు లేక ఓగిరం ఏవిధంగా యోజితం అవుతుంది గనుక ! ఈ వరుణానిలాగ్నులు తమ తమ శక్తులను ఉపసంహరించే పక్షమున పిఠరపాకము ఎట్లా సాగుతుంది ? పిఠరపాకము సాగక ఓగిరము పరిపక్వము కాదుగదా ! పక్వాన్నము లేక విశ్వేదేవ బలిహరిణాది క్రియాకలాపములు కుంఠితములవుతాయి హవ్యకవ్యక్రియాశూన్యులయిన బ్రాహ్మణులు రాజులయందు విరక్తులవుతారు. బ్రాహ్మణులు విరక్తులయినప్పుడు తక్కిన వర్ణముల ప్రజలు వైరాగ్యమును వహిస్తారు. మరి రాజు అనేవాడు ఎట్లా రాజు అవుతున్నాడు ? ప్రజారంజనంచేతకదా ! ఆ రాజు, రాజు అవడము ! ప్రజా విరక్తి ఏర్పడితే కోశము, దుర్గము, ఇతర బలము పరిక్షీణాలు అయిపోతాయి. సప్తాంగ పరిక్షయంవలన త్రివర్గనాశం ప్రాప్తమవుతుంది త్రివర్గనాశనంవలన ఉభయలోక మార్గము ఖిలీభవిస్తుంది మొదట వైశ్వానరుడు నిజమూర్తి శక్తిని కాశిలో సంహరించునది. అగ్ని లేవా ఓగిరం అనువుపడక రాజు, ప్రజలు బ్రతకలేనివారవుతారు. అప్పుడు ఆ రాజు పని ఏమిటో చూద్దాము."

బృహస్పతి వచనం ఇంద్రునికి నచ్చింది. సకల బృందారకులకు నచ్చింది వారు అగ్నిని భూమికి పంపించినారు ఆ అగ్ని మొదట కాశికా పట్టణం ముట్టు మణగగా అక్కడ సకల గృహాలలోను తన మూర్తిని సంగ్రహించి వైచినాడు కాశిలో అగ్నిదేవ నిష్పచ్చరము అడగిపోయినాడు. సర్వ స్త్రీలు పాకక్రియా పరతలు తక్కినారు. యాయజూక భవన ప్రాగ్వంశ మధ్యములలో స్వధాస్వాహావషట్కారములు అడంగిపోయినాయి అరణిని మథించినా అగ్ని కల్పించడం లేదు. భూమి పతికి దివోదాసునకు అది ఆశ్చర్యమై పోయినది. బ్రాహ్మణులు వచ్చి రాజుతో చెప్పుకున్నారు. "మహారాజ! ఇది మీ ప్రతాపముయొక్క మహిమవలె ఉన్నది. అగ్ని భయపడి కాశిని వదిలిపెట్టి పోయినాడు. కాశికాపట్టణం ఐదుక్రోసుల మధ్యమున తనకు పదిలములేదని కాబోలు పారిపోయినాడు"

పగలు రెండవజాము గంట వేయబడినది మహానసాధ్యక్షుడు స్వయముగా వచ్చి "అంబుజ బాంధవాన్వయ నృపాగ్రణి ! నేడు ఓగిరము సూర్యపాకమున అయితం చేయబడినది భోజనశాలలో పద్మదళాక్షులు పళ్యము ఇడినారు. ఆరగింపగా సమయమైనది" అని విన్నవించినాడు

దివోదాసుడు అనుకున్నాడు "ఇది వేల్పులొనరిస్తున్న దుర్వృత్తి అదికాక ఇది ఏమి అవుతుంది ?" భోజనశాలకు పోయి అర్కకిరణ తాపపక్వము లయిన పదార్థములను ఎలమితో ఆరగించినాడు భోజనానంతరము ఆస్థాన మధ్యమున కొలువున్నాడు నాపవాదులు చేసిన అపకారమునకు ప్రతీకారము ఆలోచించినాడు పౌర జానపదులు వచ్చి అగ్నితిరోధానమును గూర్చి చెప్పుకొనగా, వారిని ఆదరించి—మీకు భయము వద్దు, నేను ఇందుకు ప్రతిక్రియ ఆలోచించినాను—అని వారిని పంపివేసినాడు

దివోదాసుని యోగసంపద అపూర్వమైనది ఆ బలంచేత తానే వైశ్వానరరూపమును దాల్చి హవ్యకవ్య ఆహుతులను దివోదాసుడే గైకొనినాడు. దేవతలు పర్జన్యుణ్ణి ఉపసంహరించారు. దివోదాసుడు తన యోగబలముచేత పర్జన్యమూర్తియై వర్షములు కురిసినాడు వేల్పులు గాలిని ఉపసంహరించినారు. దివోదాసుడు యోగబలంచేత తానే వాయువు అయి ప్రజలను బ్రతికించుకున్నాడు దేవతలు ఏ అపకారం తనకు చేస్తే, అందుకు తగు ప్రతీకారం చేసి, దివోదాసుడు తన రాజ్యాన్ని రక్షించుకున్నాడు. యోగవిద్యాబలంచేత దివోదాసుడు సర్వ దేవతామయుడై రాజ్యం చేస్తున్నాడు. దేవతలు కుతిలపడినారు. మందరమున నివాసం ఉన్న తన్ను పరమశివుణ్ణి సమీపించినారు. ★

ఓంచేసేను దివ్యాస్త్రాన్ని.

ఆ మల్లియ ముఖం క్షణం వివర్ణమై ఉత్తర క్షణంలో రాగరంజితమైంది. అంత చలాకీ చకోరి కన్నులూ సిగ్గుతో వాలిపోయేయి. విడిన పొట్లంలో నుండి మల్లెలు పక్కున నవ్వేయి". .

'ఇదిగోనండి మీ ప్రాణం మరెక్కడా పడిపోకుండా జాగ్రత్త చేసుకోండి' రాగరంజిత హస్తాలతో నా దోసిడిలో పోసింది మల్లెలను.

'జానాక్యాః'! కమలాంజలిపుటీయా' . మనసులో మెరిసింది

పిఠాపురం వచ్చింది మల్లి పక్కనఉన్నన బుట్టను మల్లె మాలతో నింపివేసేను నిర్భీతిగా.

'ఇదేవిటండీ . . '

' నా ప్రాణాన్ని నాకు జాగ్రత్తగా అప్పజెప్పినందుకు ఫలమండీ' 'ఒద్దు' అనడానికి నువ్వెవరవు' అన్నట్టు స్వయంగా బుట్టలో పెట్టేసేను

'చాలా గట్టి శిక్ష సుమండీ' అంది నవ్వుతూ

ఏమిటర్రా మీ ఆగడం మితిమీరిపోతోంది అన్నట్టు గం భా స గట్టిగా చూసింది.

మౌనం .... గప్‌చిప్‌గా కూర్చున్నాం ఇద్దరం.

సామర్లకోట . . . నా పెట్టెతో నేను దిగేను. మల్లెలబుట్టతో మల్లి దిగింది. వెనుకనే దిగింది వినతక్ర ధారిణి.

నిజరూప దర్శనం:—

మామయ్య స్టేషనుకు వచ్చేడు నవ్వుకుంటూ వచ్చి 'ఏమిరా ప్రయాణం సుఖంగా జరిగిందా ?' కుశల ప్రశ్నలు వేస్తున్నాడు అమ్మడిని గం భా స. ను ఎవరో సోమయాజులుగారు దింపుకున్నారు పూ ను ని మమ్మల్ని చూసింది ఆవిడను చూస్తూనే "మీరూ ఇందులోనే దిగేరా దొడ్డమ్మా" అన్నాడు మామయ్య ప్రక్కనే ఉన్న నన్ను ఎగాదిగా చూసి,

'ఇతగా డెవరోయ్ ?' అంది

'అరె నా మేనల్లుడు దొడ్డమ్మా ఒకే పెట్టెలో వచ్చి గుర్తుపట్టకోకుండా కూర్చున్నారా ?' విస్తుపోతూ అడిగేడు

'హోరినీ ! నువ్వట్రా రాముడూ! ఎంత రాద్ధాంతం చేసేసేవ్' మరొక్కమారు ముక్కుమీద వేలు వేసేసుకుంది

'ఓరి ఈమేరాపెళ్లికూతురు'మామయ్యచెప్పేడు

'తెలుసుమామయ్యా'ఆనందం పట్టలేకపోయేను

'నచ్చినట్రా' గం భా. స అమ్మమ్మ అడిగింది సోమయాజులుగారు వేచిఉన్నారు జవాబుకోసం

'వారఫలాలు ! ఎలాగూ చదివించేవుకదు అమ్మమ్మా ! ఏ రాశి గురించి ?'

'మిధునరాశిరా' . 'అంతేలే అది కరెక్ట్'

"అమ్మ గడుగ్గాయీ నీ కెవర్తో లోపించిం దన్నావుకదూ ఇదిగో ఇదేలే' మల్లిని చూపుతూ కకాలున నవ్వింది

'మల్లి' మందస్మితనయనచకోరి అయింది

జట్కాలు ఎక్కేం జంక్షను దగ్గర పెద్దాపురం రోడ్డు పట్టింది మల్లి బండి అగ్రహారానికి దారితీసింది మా బండి సందు తిరుగుతుండగా అటు చూసేను

మల్లెలను ఆఘ్రాణిస్తోంది మల్లి ......

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

దింప జేయుటం. ఇటీవల ఆహారమంత్రి ప్రభుత్వ రంగానికి చక్కెర పరిశ్రమ ఎంత ఊతం ఇస్తోందో, ఆర్థికమంత్రికి తెల్పారు. ఈ పరిశ్రమ కాంగ్రెసుకు ఎంత ఊతం ఇస్తున్నదన్న విషయం ఆయన అంత స్పష్టంగా చెప్పలేదు. శ్రీ పాటిల్ శ్రీ నెహ్రూ చెప్పే సామ్యవాద సమాజాన్ని ఉద్ధరించా లనుకునేవారు గనుక కంట్రోలు తొలగింపు ఫలితంగా ఏర్పడ్డ చక్కెర పరిశ్రమ దుస్థితిని చూడలేకపోయారు. ఐదేళ్ల క్రిందట శ్రీ నెహ్రూ సామ్యవాదం, చక్కెర దొరకకుండాచేసి కొనుగోలుదారుడికి చాలా ఇబ్బంది కలిగించేందుకు కూడా చక్కెర పరిశ్రమను అనుమతించింది. ఈ కథ కమామిషంతా టారిఫ్ సంఘ నివేదికలో దొరుకుతుంది. భారత దేశానికి ఇంకో తరహా ఆహారమంత్రి కూడా ఉండేవారు. ఆయనే స్వర్గీయ రఫీ అహమ్మద్ కిద్వాయ్. ఆయన సాహసించి విదేశాల్నుంచి పంచదార దిగుమతులు అనుమతించి దేశంలో చక్కెర ధరలను అదుపుచేశారు.

శ్రీ కిద్వాయ్ సామ్యవాదప్రసక్తి తెచ్చేవారే కాదు. కాని సిసలైన సామ్యవాదిగా ప్రవర్తించారు. ప్రణాళికా సంఘం విరోధించినా ఆహార ధాన్యాలపై కంట్రోలును ఆయన కాబట్టే ధైర్యంగా తీసివేశారు

చక్కెర పరిశ్రమకు సంబంధించినంతవరకు 'సామ్యవాదం ధర్మమా' అని వ్యవహారం సాఫీగానే సాగిపోయింది. చెరకుఉత్పత్తిదారుకు అధిక ధరలు, మిల్లు యజమానులకు వారి పెట్టుబడి మీద సరసమైన లాభం, వేతన నిర్ణయ సంఘం సిఫార్సులను అమలు చేయుటం ద్వారా కార్మికులకు తగు వేతనాలు లభింపజేశారు. వేరొకవంక శ్రీ నెహ్రూ ప్రభుత్వం అమెరికాకు చక్కెర అమ్మజూపి క్యూబాకు, ఆ దేశానికి మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంవల్ల కలిగే ప్రయోజనాన్ని పూర్తిగ వినియోగించుకొంటోంది. చక్కెర ఎగుమతులవల్ల కలిగే నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందని—అంటే పన్ను చెల్లింపుదారుడు చెల్లిస్తాడని—శ్రీ ఎస్. కె. పాటిల్ చెబుతున్నారు. ఎగుమతులవల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భరించినట్లయితే వేతన నిర్ణయసంఘం సిఫార్సులను చక్కెర పరిశ్రమ పూర్తిగా అమలు చేస్తుందని శ్రీ నందా అంటున్నారు. అంటే వేతన నిర్ణయ సంఘం సిఫార్సులను అమలు చేయవలసి వచ్చినందువల్లనే గాని, లేకపోతే చక్కెర ఎగుమతులవల్ల కలిగే నష్టాన్ని భరించటానికి పరిశ్రమ సిద్ధంగా ఉన్నదన్నమాట మరోవిధంగా చెప్పవలసి వస్తే ఈ వేతన నిర్ణయ సంఘం సిఫార్సులను అమలు చేయటానికి అయ్యే ఖర్చును పన్ను చెల్లింపుదారులు చెల్లిస్తున్నారన్నమాట చక్కెర ఎగుమతులే కనక లేకపోతే పరిశ్రమ జీతాల పెంపకాన్ని ఏవిధంగా భరించ గలిగేదో తెలియలేదు.

న్యూఢిల్లీ లేఖ

ఇక్కడ కొన్ని వ్యాఖ్య అవసర మవుతున్నాయి. ఎగుమతులకు అనుమతిస్తే "చక్కెర ధరలు పెంచం" అని 1959—60 లో చక్కెర పరిశ్రమ అంగీకరించింది. దేశభక్తి ప్రబోధితమైన ఈ హామీని పరిశ్రమ ఇవ్వకమునుపే చక్కెర ధరలు పెంచివేశారు. మామూలు జనానికి చక్కెర భోగ వస్తువుగా మారింది. ఇప్పుడు దేశభక్తి ఎంతగా విజృంభించిందంటే ఈ భోగ వస్తువు కూడా కల్తీకి గురైంది. చక్కెరలో ఇసుక, మట్టి కలుపుతున్నారు. చక్కెర ధరలు సామ్యవాదానికి విరుద్ధంగా, విపరీతంగా పెరిగిపోయినా ఎగుమతులను ప్రోత్సహించేందుకు ధన సహాయం చేసినా చిట్టచివరకు ఈ భారాన్ని మోసేవారు వినియోగదార్లే. ఇంకా తరచి చెప్పాలంటే వాడుకలోకి వస్తున్న ప్రతి పెంచాచక్కెరవల్ల కాంగ్రెస్ ఎన్నికల నిధికి ఎంతో కొంత ముడుతోందనవలసి ఉంటుంది.

చక్కెర ధరలు పెరగటంతో వినియోగదార్ల ప్రతిఘటన ప్రారంభమైంది. 1959 తో పోల్చి చూచినట్లయితే 1960 లో చక్కెర వాడకం తక్కువగా వుందని చక్కెర మిల్లుల సంఘం అంచనాలు తెల్పుతున్నాయి. చక్కెర పరిశ్రమ ఎప్పుడూ కూడా వినియోగదారుని సంగతి పట్టించుకోలేదు. ఆమాటకొస్తే అతణ్ణి అతి దారుణంగా చూచింది. దేశాన్ని చక్కెర విషయంలో స్వయం సమృద్ధి చేసేందుకే వినియోగదారుడు ఈ పరిశ్రమను పటిష్ఠం చేశాడు కాని, విదేశీ మారకం ఆర్జనకోసం కాదు. ఈ వినియోగదారుణ్ణి గత పది సంవత్సరాలుగా పరిశ్రమ కొల్లగొడుతోంది.

రైతులు ఆహారధాన్యాలు పండించటం మాని చెరుకు వ్యవసాయానికి ఎగబడటానికి ప్రధాన కారణం చెరుకుకు అధికధరలు రావటమే. తిండిగింజల విషయంలో స్వయం పోషకత్వాన్ని సాధించటానికీ, ధరలుపెంచి ఆదుకునేందుకు నిరాకరిస్తున్న ప్రభుత్వం చెరుకు ధరలు పెంచి సహాయపడ్తోంది. దీనివల్ల ఒక వంక ఉత్తరప్రదేశ్‌లో చక్కెర కొరత, వేరొకవంక తిండిగింజల వ్యవసాయంకిందవున్న భూవిస్తీర్ణంతగ్గిపోవటం జరిగాయి మహాత్కృష్టమైన మన ప్రణాళికా రచనకు ఇదే నిదర్శనం. ఈ ప్రణాళికవల్లే దేశానికి బహుముఖంగా ప్రయోజనాలు సిద్ధించబోతున్నాయి! ★

మనమూ-మనదేహస్థితి

(15-వ పేజీ తరువాయి)

సమానంగా స్పందిస్తవి. వీణ తీగ ఒకటి మీటితే రెండవది శ్రుతి కలిసేటట్లు స్పందిస్తుంది. అల్లాగే శబ్దరజ్జువులుకూడా. కాని ఒక్కొక్కప్పుడు ఒక శబ్దరజ్జువులువల్లనో, కేన్సరు మొదలయిన వ్యాధులవల్లనో దానిమీద నూతన మాంస వృద్ధి అయినందువల్లనో రెండవ దానితో సమానంగా స్పందించక కంఠ స్వరంలోజీరలు ఏర్పడతవి. ఇద్దరు గాయకుల కంఠ స్వరములు సమానంగా వున్నప్పుడే కలిసి పాడడం సాధ్యం అవుతుంది.

కొన్ని శబ్దములు వినడానికి బాగా వుండి ఆహ్లాదం కలిగిస్తవి. మరికొన్ని చికాకు కలిగిస్తవి. వీణ వాయిస్తుంటే సంగీత ద్వేషులుతప్ప తక్కినవారు వినాలని కోరతారు. డబ్బా వాయిస్తుంటే చికాకుపడి తిడతారు. ఆ శబ్దం ఆపడానికి ప్రయత్నిస్తారు కూడా. అల్లాగే కొందరి కంఠస్వరం కటువుగా వుంటుంది. ఇందుకు కారణం ఏమిటి?"

స్పందించే వస్తువు స్పందనా సమయం, స్పందనవేగం, ఆవర్తన క్రమబద్ధములై ఒకే విధముగా వున్నప్పుడు చెవులకు యింపుగా వుంటుంది అల్లాకాక వేగంలో, సమయంలో, విరామంలో భేదాలున్నప్పుడు ఆ శబ్దం కటువుగా వుంటుంది. వీణ తీగె మోగించినప్పుడు దాని స్పందనం క్రమబద్ధమై వుంటుంది. సీనారేకు కదిలిస్తే అల్లా వుండదు. స్పందనము క్రమమయినప్పుడు ఏర్పడే శ్రావ్యమయిన ధ్వనిని నాదమనీ అల్లాకాని దానిని శబ్దమనీ అంటారు. సంగీతంలో వినపడే శబ్దం 'నాదం'. సృష్టి అంతా శబ్దంనుంచే ఉత్పత్తి అయిందని వేదాంతుల భావన కాని శబ్దం ఒక వస్తువు మరొక వస్తువుతో సంఘర్షణ ఏర్పరచుకున్నప్పుడు మాత్రమే ఉత్పత్తి అయి మనం శ్రవణేంద్రియం ద్వారా వినడానికి వీలవుతుంది.

శ్రుతి స్పందితవస్తువులలో బిగువునుబట్టి ఏర్పడుతుంది. స్థాయి దాని స్పందన వేగమును బట్టి యేర్పడుతుంది బిగ్గరగా వినపడడం నెమ్మదిగా వినకపడడం స్పందన ఆవర్తనమునుబట్టి వుంటుంది. ఈ లక్షణములేగాక, ఒక నాదానికి కొన్ని విశిష్ట లక్షణములు ఆరోపించి, దానిని శ్రావ్యతరం చేసే లక్షణములు కొన్ని వున్నవి. వాటిని స్వర లక్షణములు అంటారు. (Quality) ఒక కొయ్యలో వంకరమందంలో భేదం ఇటువంటి లోపములేని—కదురును నాటిదానిని వ్రేలితో మీటితే అది చేసే నాదం మూలనాదం (Fundamental) కాని వీణ, ఫిడేలు, కొన్ని కంఠస్వరములుచేసేనాదం కేవలం మూల నాదములు (Fundamentals) కావు. మూలనాదం ఒకే స్పందనవేగం కలిగి వుంటుంది. కాని ఒక్కొక్కప్పుడు ఈ వేగానికి అనుగుణమైన అధిక స్పందనవేగములుగల మరికొన్ని అనుస్వరములు కూడా కలిసివుంటవి. (Overtones) వీటి స్పందన వేగం మూలస్వరంలో స్పందనవేగంకంటే కొన్నిరెట్లు అధికమై వుంటుంది. వీటిని ఇంగ్లీషులోఓవర్‌టోన్సు(Overtones)అంటారు. అంటే మూల కంఠస్వరానికి పైనవుండే స్వరములు అని అర్థము ఇటువంటి స్వరములను సంగీత స్వరములు (Musical Tones) అంటారు. సాధారణంగా నాదం ఉత్పత్తిచేసే స్పందనవేగం సెకండుకు 256 మాట్లు వుంటుంది. సెకండుకు 512 లేక 768 మాట్లు స్పందించే స్వభావం స్పందిత వస్తువులో ఒక భాగానికిఉంటే అది మూలస్వరంలో లీనమయ్యే అనుస్వరమును ఉత్పత్తి చేస్తుంది మూల స్వర వేగానికి కొన్ని రెట్లుగా వుండేవేగం మూల స్వరవేగంతో అన్వయించబడుతుంది ఆ అన్వయాన్ని ఇంగ్లీషులో హార్మనీ (Harmony)అంటారు. మనం శ్రుతి అంటాం. అనుస్వరం స్పందనవేగం యిల్లా వుండనప్పుడు అపశ్రుతి యేర్పడుతుంది.

అన్ని మానవ కంఠ స్వరములలోనూ మూల స్వరము మాత్రమే ఉండదు. ఎన్నో కొన్ని అనుస్వరములు ఉండితీరతవి. శబ్ద రజ్జువులు ఒకే నిడుపు మందమూ కల తీగెవంటివికావు. అవి మందంలో వెడల్పులో పొడుగులో వ్యక్తి వ్యక్తికీ భేదించే నిర్మితులు. అందువల్ల ఒకరి కంఠస్వరంలోవుండే అనుస్వరములు, మరొకరి కంఠస్వరంవుండే అనుస్వరములలాగే సాధారణంగా వుండవు అందుచేతనే మనం యీ కంఠస్వరం వీరిది అని గుర్తుపట్టడానికి వీలు కలుగుతున్నది. ఆ అనుస్వరములు మూలస్వరముల వేగంతో అన్వయింపగలవైతే ఆ కంఠస్వరం సంగీతజనకమై వుంటుంది.

కొన్ని స్వరములు, ఒక క్రమంలో ఉచ్చరించబడినప్పుడు విశిష్టమైన శ్రవణానుభూతి కలిగించే నాదం ఉత్పత్తి అవుతుంది దీనినే మనం రాగం అంటాము. అయితే యీ శబ్దముల స్పందనవేగం ముందు దానికి రెట్టింపుగా వుండాలనిలేదు. మూల స్వర స్పందనవేగానికి రెట్టింపు స్పందన వేగమును ఆ మూలస్వరం ఆక్టేవు అంటారు మూల స్వరానికీ, దానిఆక్టేవు (Octave) కు మధ్య ఆరు ఇతర స్పందనవేగములు కలవి నాదములు వుంటవి. సరిగమపదనిసలో మొదటి 'స' స్పందనవేగానిక చివర 'స' స్పందనవేగం రెట్టింపుగా వుంటుంది 'ఆక్టో' (Octo) అంటే ఎనిమిది పై స్వరక్రమంలో ఎనిమిదిస్థాయిలున్నవి. వీటినే పాశ్చాత్య సంగీతంలో సి డి. ఇ ఏ జి. ఎ బి. సి సొంజ్ఞలతో వివరిస్తారు.

పై శబ్ద వైజ్ఞానిక హంశములను దృష్టిలో వుంచుకొని మానవ కంఠస్వర లక్షణములను తెలుసుకుందాము. మానవుల కంఠ స్వరముల స్పందనవేగం సెకండుకు 80 నుంచి 1024 వరకు ఉంటుంది మామూలుగా మూలస్వరం నుంచి రెండు ఆక్టేవులుదాటి ఎవరూ కంఠ స్వరం స్పందనమును అధికం చేయలేరు అంటే మామూలుకంటె నాలుగురెట్లు ఎవరూ శ్రుతినీ స్థాయినీ బిగ్గర తనమునీ పెంచలేరు అన్నమాట. శబ్దరజ్జువులు చిన్నవైనకొద్దీ వాటి స్పందన వేగం అధికమవుతుంది. స్త్రీల శబ్దరజ్జువు 15 నుంచి 18 మిల్లి మీటర్ల పొడుగు కలిగి వుంటవి. పురుషులలో 20 నుంచి 24 మిల్లి మీటర్ల వరకూ వాటి పొడుగు వుండవచ్చును స్త్రీల గొంతుకలో కీచుమనే గుణం యిందువల్లనే ఏర్పడుతుంది.

(ఇంకా ఉంది)

కేశ శృంగారమునకు

తగిన హేర్ ఆయిల్



టాటావారి హేర్ ఆయిల్స్


మన దేశ వనితలు చిన్నప్పటినుండియే కేశ శృంగార నిమిత్తం శిరోజాలకు నూనె రాసుకొని తల దువ్వుకొనుటలో బాగా తరిఫీదై యుంటారు. హేర్ ఆయిల్‌ను శిరోజాల కుదుళ్లంటా రుద్దుట వల్లనే శిరోజాలు సుందరంగా వుంటాయి అందుచేతనే పుష్టియందుగల సహజ నూనెలను హెచ్చించే హేర్ ఆయిల్‌ను శ్రద్ధగా ఎన్నుకోవాలి.

టాటావారి హేర్ ఆయిల్స్‌లో ఆరోగ్యవంతమైన శిరోజాలను వొత్తుగా పెంచే శుద్ధమైన, సులభంగా ఇనికిపోయే పోషక సారములు వున్నవి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళం గలవి, మూడు సైజులలో లభించు చున్నవి.



గళ్లనుడికట్టు-55



అడ్డం

2. అయిదు తర్వాత.
3 విష్ణువుపేరు అటునుంచి వ్రాయండి.
6 ఈ తీగపైన బండి వెళ్ళినట్లంటారు!
7 పాదుషామాతలో తిరగబడిన వేడుక!
8 కడపదగ్గిర దొరికే రాయిని సూచించేది.
9 సాగరములో ముద్ద.
11 పాండురాజుభార్య
12 దైనందిన చర్యలలో ఎద్దు
14 దుర్యోధనుని మామ
15 చెప్తే వినేది, వ్రాస్తే చదివేది!
17 కడవ
18 15 అడ్డం కూడా ఇదే.
20 తెల్లనివి.
21 శబ్దం.
22 'మణుల' అనే అర్థం వచ్చేమాట.
23 గర్వమా? అనుమానం వనికి వస్తుంది.
24 ఒక రకమయిన ఆయుధం.
26 ఆరణి నదిలోనే ముత్యపు గుండ్రతనం, అంచూ కూడా ఉన్నాయి
27 తిరగబడిన నల్లటి పక్షి
29. కలగాపులగమయిపోయిన మనస్సు
30 ఫానుగాలి నడుమలోనే లాభం!
32 నక్క పులినిచూసి పెట్టుకున్నది.
33 వదంతి ఏమని? ఏనుగు వస్తున్నదని.
35 రకములో తిరగబడిన తీరము.
36 దత్తాత్రేయుడు
37 రక్షణ ఇరువురితో కలిసి రక్షించేకోరిక.
38 ఏనుగు.
39 అటునుంచి కాలమానం; చాలా పెద్దది!

నిలువు

1. ఆవవన్న కూరగాయ.
2 ఆరుగల ధాన్యవిశేషం.
4 శేషుడుఉండే కొండపేరా?
5. వడిపోవటం.
8. వరమీయకపోతునా? స్త్రీకోసం వెదకండి.
10. శరములనడుమ మొలత్రాడు ఉంది
11. ఆవనిమాని కరముతో నాలుగు పాలలు కొం వండి.
13. కలవరపాటేనా?
16. చిందర వందరలయిపోయిన గృహం.
17. అద్దె.
19. వైతరణి నదిలో కనిపించే సూర్యుడు.
20. వల్లకి.
23. మానవన్న మన్నన!
25. పెంపుడు.
26. సంతోషాన్ని సూచించే తైలం,
28. కాలికన్నా పార్వతేకదా!
31. క్రైస్తవ మతాధికారి.
32 అలవాటు ఇదేగా!
34. బిచ్చమెత్తు.
35. కలగాపులగమయిపోయిన మబ్బు. రక్షణముని మారిస్తే సరి.

కిరాణా కొట్లో కొత్తగా పనిలో చేరిన కుర్రాణ్ణి షావుకారు అడిగాడు: "నీ పేరు?"

కుర్రాడు: "నా పేరు పోతన్న అంటారండి."

"ఇంటిపేరు?"


"బమ్మెరవారండి."

షావుకారు (కొంత ఆలోచించి): "ఎక్కడో విన్న పేరులా ఉందే"

కుర్రాడు (గర్వంగా): "చిత్తం? వినే ఉంటారు. రెండేళ్ళనుంచీ ఈవీధిలోనే ఉంటున్నానండీ?"

వి. శివరామయ్య (బాపట్ల)

54-వ గళ్లనుడికట్టుకు జవాబు



ఒకడు : ఏమండీ సెట్టిగారు వేళ కాని వేళలో ఎక్కడికో బయలు దేరినట్లున్నారే!

సెట్టి : అవునండీ....పోస్టు కార్డు కొనడానికి ప్రక్కఊరు వెళుతున్నాను.

మొదటివ్యక్తి : ఎందుకూ! మనఊళ్ళో పోస్టాఫీసు ఉందిగా?

సెట్టి : మన ఊరి పోస్టు మాస్టర్ నా కొట్లో ఏ సరుకూ కొనరండీ. అందుచేత ఆయన దగ్గర నేనెందుకు కొనాలి.

ఎస్. సత్యనారాయణమూర్తి
(విజయవాడ)

*　　*　　*

తండ్రి : ఓరి వెధవా!

హాస్యకథలు

చెల్లాయి చెవిని ఎందుకు కొరికావురా?

కొడుకు : అబద్ధం నాన్నా! నేను కొరకలేదు. అదే కొరుక్కుంది.

బి. మన్‌మోహన్ (సికింద్రాబాద్)

*　　*　　*

పోలీసు : ఏమిరా నీవు నాలుగుసార్లు చీరెలు దొంగతనం ఎందుకు చేశావు?

దొంగ : అయ్యా! మూడుసార్లు తెచ్చిన చీరెలు మా ఆవిడకు నచ్చలేదు. అందువల్ల నాలుగోసారి తప్పలేదు.

బి. రాజారెడ్డి (మంచిర్యాల)

*　　*　　*

ఒక కుంటి ప్లీడరుగారు ఒక కేసులో క్రాసుపరీక్ష చేస్తున్నారు.

ప్లీ : "ఆ రోజున నువ్వు ఎక్కడున్నావు?


వా : "కాకినాడలో"


ప్లీ : "అక్కడకెందుకెళ్లావు?"

వా : "బాగుందండోయ్! వరస. ఎక్కడికీ వెళ్లకుండా కూచోడానికి నేను కుంటివాణ్ని కాదుగా"

ఆర్. యు సత్యనారాయణమూర్తి
(జామ్‌నగర్)


Stanes
PURE INDIAN
COFFEE
THE UNITED COFFEE SUPPLY CO, LTD
T. STANES & CO., LTD.
COIMBATORE
STANES
FRENCH


Stanes


త్వరలో!
శ్రీ రామకృష్ణ ప్రొడక్షన్స్ వారి....
N.T. రామారావు. జగ్గయ్య. గుమ్మడి. రేలంగి. రాజనాల
K.V.S. శర్మ. దేవిక. గిరిజ. ఛాయాదేవి.
దర్శకత్వం: వి. మధుసూదనరావు
కెమెరా: సి. నాగేశ్వరరావు
సంగీతం: టి.వి. రాజు
రచన: సముద్రాల (జూ.)
ఆంధ్ర వాణీ ఫిలిమ్స్ రిలీజ్.